ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 2 అభివృద్ధి మాసపత్రిక డిసెంబరు 2014 ₹10

## విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు అంతర్జాతీయ వాణిజ్యం



**భారత సంస్థలు విదేశాల్లో పెట్టుబడులు ఎందుకు పెడుతున్నాయి?**

వి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం, నికోలస్ ఫోర్సాన్

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు : విధాన మార్పులు**

సోజిన్ షిన్

**రాష్ట్రాల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు - ప్రాంతీయ అసమతౌల్యంపై అధ్యయనం**

ఎస్.ఆర్. కేశవ

ప్రత్యేక వ్యాసం

**కాలం చెల్లిన చట్టాలు - ప్రవాస భారతీయులకు ఓ చిక్కు ప్రశ్న**

అనీల్ మల్హోత్ర

# డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 2

డిసెంబరు 2014

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝూ
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. థోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. భారత సంస్థలు విదేశాల్లో పెట్టుబడులు ఎందుకు పెడుతున్నాయి? — 5
వి.ఎన్.బాలసుబ్రహ్మణ్యం, నికోలస్ ఫోర్సాన్

2. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు : విధాన మార్పులు — 9
సోజిన్ షిన్

3. రాష్ట్రాల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రాంతీయ అసమతౌల్యంపై అధ్యయనం — 11
ఎస్.ఆర్.కేశవ

4. తెలంగాణ రాష్ట్ర మొదటి వార్షిక బడ్జెట్ — 15
యోజన సంపాదకవర్గం

5. వ్యవసాయ పరిశోధనా వికేంద్రీకరణకు నిధుల పెంపు — 17
రాజేశ్వరి ఎస్ రైనా, విశ్వనాథరెడ్డి, కే. కింగ్స్లే ఇమ్మాన్యుల్ రాజ్, రమేశ్ కుమార్

6. దర్పణం – యోజన సంపాదకవర్గం — 23

7. విజ్ఞాన విపంచి — 25
ప్రాతూరి పోతయ్యశర్మ

8. విచ్ఛేదక ఆవిష్కరణ – సమీప సంభావ్యత — 28
దేవ్ నాథన్

9. విదేశీ రిటైల్ పెట్టుబడులు అభివృద్ధికి ఆటంకమా? — 30
లీనా అజిత్ కౌశల్

10. కాలం చెల్లిన చట్టాలు – ప్రవాస భారతీయులకు ఓ చిక్కు ప్రశ్న – అనీల్ మల్హోత్ర — 32

11. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన
యోజన సంపాదకవర్గం

12. విలువలతో కూడిన దూర విద్యావిధానం — 37
డా. డి. సమ్మయ్య

13. న్యాయసమీక్ష అధికారంపై ఒక పరిశీలన — 42
రాపెల్లి వెంకటేష్, మునికుంట్ల శ్రీనివాసు

14. భామాకలాపం – మధురభక్తి సంప్రదాయం — 43
డా. శ్రీమతి కె. రత్నశ్రీ

15. ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకు ఆధునిక సాంకేతికత — 46
నాగబోయిన నాగేశ్వరరావు

16. పరుగులుతీస్తున్న అవ్యవస్థీకృత ఆర్థిక రంగం వ్యవస్థీకృత దిశగా వ్యూహరచన — 48
అనూప్ కుమార్ సత్పతి

17. మీకు తెలుసా? – యోజన సంపాదకవర్గం — 51

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు), 10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

## యోజన


చీఫ్ ఎడిటర్ డెస్క్

# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఆర్థిక రాజకీయ నగిషీలు

గత ఆరు దశాబ్దాలుగా మనదేశం తన పరిణామ క్రమంలో ఎంతో దూరం ప్రయాణించింది. ఇటువంటి కృషే అమెరికా, యూరోప్, చైనా,ఆఫ్రికా ఖండాలలోకూడా చోటుచేసుకున్నది. కవితాత్మకంగా చెప్పాలంటే, గంగా నదిలోనే కాదు, మిసిసిపీ, యాంగ్జి, దానుబే, నైల్, అమెజోన్ నదులలోకూడా ఎంతో నీరు ప్రవహించేసింది. ప్రపంచ ఆర్థిక సత్యాలు పూర్తిగా రూపు మారిపోయాయి. ఇరవయ్యవ శతాబ్దం మధ్య నాటికి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ఉద్భవించిన జాతీయతవాదంతో కూడిన అభివృద్ధి ధోరణి సమూలంగా రూపు మార్చుకున్నది.

గత శతాబ్దంతో పోలిస్తే నేడు ప్రపంచం ఎంతో గాఢంగా పరస్పర సంబంధాలతో పెనవేసుకుపోయింది. చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్బామ్ తన పుస్తకానికి పెట్టిన పేరులాగానే సామ్రాజ్యాల యుగం విప్లవాల యుగానికీ, అక్కడినుండి 21 వ శతాబ్దం నాటికి పెట్టుబడిదారుల యుగానికి పరిణామం/పరిణీతి చెందింది. నేడు ప్రపంచమంతా, ఒక మూల నుండి మరొక మూలకు భారీ పెట్టుబడులతో నిండిపోయింది. ఈ విధంగా సరిహద్దులు చెరిగిపోయి సుదూర దేశాలమధ్య సంబంధాలు బలపడుతుండటంతో, పరస్పర ఆర్థిక సంబంధాలపై అధిక దృష్టి పెట్టాల్సి వస్తున్నది. ఇదే ప్రపంచ ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారింది.

ఇక మనదేశం విషయానికి వస్తే, ప్రారంభంలోని దిగుమతులకు ప్రత్యామ్నాయాలను వెదికే స్థాయి నుండి, విదేశీ పెట్టుబడులను విరోధించే దశ (1969–75) తో ప్రారంభించి, కొన్ని ఎంపికంచేసిన రంగాలలో మాత్రమే విదేశీ పెట్టుబడులను అనుమతించే దశ (1975–91) కు, అక్కడినుండి చివరకు, ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయిన 1991 వ సంవత్సరం నుండి పూర్తి గా విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే దశకు చేరుకున్నాము. ఈ పరిణామ క్రమం మన దేశ రాజకీయ వ్యవస్థలో కూడా స్ఫుటంగా కనిపిస్తున్నది. ఈ పరిస్థితిని అవగాహన చేసుకోవాలంటే, ఏ పరిస్థితులలో ఇలాంటి ఆర్థిక పరిణామాలకు అనుమతించామో అర్థంచేసుకోవడము ఆవశ్యకం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి దశాబ్దాలలో మనం ఎంచుకున్న ఆర్థిక వికాస విధానం చర్చనీయాంశమేమో కానీ, ప్రపంచీకరణ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొడానికి మనదేశం తనదైన స్వంత విధానంలో బలమైన ఆర్థిక వ్యవస్థా వనా సౌకర్యాలను ఏర్పాటుచేసుకున్న విషయం మనకందరకూ ఆమోదయోగ్యమైనదే. దేశంలోకి విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు సంస్థాగత మార్పులు అనివార్యం.




రక్షణ, నిర్మాణ రంగం, చిల్లర వ్యాపారం వంటి రంగాలు ఈ విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచాయి. దేశాన్ని ఒక ప్రపంచ స్థాయి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న తీవ్రకృషిలో భాగంగా ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియాలాంటి పథకాలకు ఊపిరి ఊదింది. ఇలాంటి ప్రోత్సాహక చర్యల ఫలితంగా, 1992 లో స్థూల దేశీయ ఉత్పత్తిలో కేవలం 0.1 శాతంగా ఉన్న విదేశీ పెట్టుబడులు 2011 నాటికి 1.7 శాతానికి చేరాయి. దేశీయ స్థూల మూలధన కూర్పులో విదేశీ పెట్టుబడుల పాత్ర క్రమంగా కీలకంగా మారి, దాని శాతం నేటికి 6.4 శాతానికి చేరింది. ఏది ఏమైనా, ప్రపంచీకరణ వల్ల మన ముందు నిలిచిన అవకాశాలను ఏవిధంగా మనం ఉపయోగించుకుంటామన్నది నేడు కీలకం. ఈ విధానం దేశీయ రాజకీయ, సామాజిక స్థితివల్ల నిలిచిపోకూడదనేది అందరం ఒప్పుకునే సత్యం. మరోవిధంగా చెప్పాలంటే, ఎంత ఎక్కువ విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తామో మన ఆర్థిక వ్యవస్థ అంతా విజయవంతమైనదిగా పరిగణించవచ్చు. ముఖ్యంగా ఈ విధానాన్ని ఆర్థిక పరిణామాల వల్ల తమ ఉనికిని కోల్పోయిన వారికి తగిన చేయూతనిచ్చి, సౌకర్యవంతమైన స్థాయిలో నిలపడానికే వినియోగించాలి. అలా కాకపోతే, కామధేనువు లాంటి ఈ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రెండు శతాబ్దాలక్రితం మనందరిని వణికించిన మరో ఈస్ట్ ఇండియా కంపెనీ లాగా మారగలవు. ■

# భారత సంస్థలు విదేశాల్లో పెట్టుబడులు ఎందుకు పెడుతున్నాయి?

**పరిచయం:**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(FDI) విధానాన్ని భారత, చైనాలు ఇటీవలి కాలంలో సడలించడమేకాక, అవి కూడా విదేశాల్లో పెట్టుబడులు పెట్టే దేశాల జాబితాలో చేరిపోతున్నాయి. పెట్టుబడుల పరిమాణంలో చైనా కంటే భారత్ చాలా తక్కువ స్థాయిలో ఉన్నా, భారత్ పెట్టే పెట్టుబడులు కానీ, దానికి అనుసరించే పద్ధతులు కానీ, దేశాల ఎంపిక కానీ మిగిలిన పెట్టుబడిదారులకంటే విభిన్నంగా ఉంటున్నాయి. ఇవి ఎక్కువగా ఉత్పత్తి, సేవా రంగాల్లో ఉంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉంటున్నాయి. కంపెనీలను కొనడం ద్వారా విదేశీమార్కెట్లలోకి మరీ ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌లలోకి భారత్ ప్రవేశించే పద్ధతికూడా విలక్షణంగా ఉంటున్నది. అందువల్ల భారత్ పెట్టుబడులను, ఆ పద్ధతులను అధ్యయనం చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది. కేవలం భారత సంస్థలకున్న నిర్వహణా సామర్థ్యాలే ఈ విశిష్టతకు కారణమని ఈ అధ్యయనపత్రం విశ్లేషిస్తున్నది.

**2. విదేశాల్లో భారత్ పెట్టుబడుల పరిమాణం, పద్ధతులు**

భారతదేశం విదేశాల్లో పెట్టిన పెట్టుబడులు(FDI) 1990లో 12.4 కోట్లడాలర్లయితే, 2011నాటికి అది 11,125.70కోట్ల డాలర్లకు పెరిగింది.ఇది వర్ధమాన దేశాల మొత్తంFDI స్టాక్‌లో3శాతం ఉంటుంది.

**పట్టిక-1: చైనా, భారత్‌ల FDI స్టాక్ (మిలియన్ డాలర్లలో)**


| దేశం | 1981 | 1985 | 1990 | 1995 | 2000 | 2005 | 2006 | 2007 | 2008 | 2009 | 2010 | 2011 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైనా | 39 | 900 | 4,455 | 17,768 | 27,768 | 57,206 | 73,330 | 95,799 | 147,949 | 229,600 | 297,600 | 365,981 |
| ఇండియా | 80 | 93 | 124 | 495 | 1,733 | 9,741 | 27,036 | 44,080 | 62,451 | 77,207 | 92407 | 111257 |


పెట్టుబడులకు భారత్ ఎంపిక చేసుకున్నరంగం చైనాకంటే వేరుగా ఉంది. చమురు, ముడిసరుకుల్లో చైనా పెట్టుబడులు పెడితే ఉత్పత్తి, సేవా రంగాలను భారత్ ఎంపిక చేసుకుంది.

**పట్టిక-2 : చైనా, భారత్‌ల పెట్టుబడులు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 2000/01 | | 2008/09 | | 2004 to 2007 | | 2008 to 2010 | |
| 2006/07 | | 2011/12 | | | | | |
| 1.06 | 0.64 | 4.94 | 8.53 | 16.93 | 26.0 | 25.93 | 14.30 |
| 10.98 | 43.46 | 25.96 | 45.00 | 6.06 | 9.0 | 14.18 | 7.83 |
| 13.22 | 52.00 | 26.93 | 46.54 | 42.34 | 65.0 | 141.14 | 77.87 |
| 25.26 | | 57.86 | | 65.43 | | 181.24 | |

భారత్ పెట్టుబడులను సగానికిపైగా అభివృద్ధిచెందిన ఆర్థికవ్యవస్థల్లో పెడితే చైనా 75శాతానికి పైగా అభివృద్ధిచెందుతున్న (వర్ధమాన) దేశాల్లో పెట్టింది.





**వి.ఎన్.బాలసుబ్రహ్మణ్యం,** ఆచార్యుడు, లాన్‌కాస్టర్ యూనివర్సిటీ, e-mail : v.balasubramanyam@lancaster.ac.uk
**నికోలస్ ఫోర్సాన్,** ఆచార్యుడు, ఎక్స్‌టర్ యూనివర్సిటీ, e-mail :n.forsans@exter.ac.uk

భారత్ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం కంపెనీలను కొనుగోలు చేయడం పైనే పెట్టింది. ఆగస్ట్, 2010నాటికి ఇలా కంపెనీలు కొనుగోలు చేసిన దేశాల జాబితాలో రెండవ స్థానానికి చేరుకుంది. వర్ధమాన దేశాలు అంతర్జాతీయంగా జరిపే లావాదేవీల్లో ఇది 24శాతం. 2000-2009 మధ్యకాలంలో భారత్ సంస్థలు చేపట్టిన ఈ తరహా కంపెనీ కొనుగోళ్ళు 1347 కాగా వీటికి వెచ్చించిన మొత్తం 72 బిలియన్ డాలర్లు.

**చిత్రం-3 భారత్-చైనాల కొనుగోళ్ళు**




పట్టిక-3 : 2000-2009 మధ్యకాలంలో భారత కంపెనీలు కొనుగోళ్ళు నిర్వహించిన దేశాలు, వాటి వివరాలు

| దేశం | 2000 | 2001 | 2002 | 2003 | 2004 | 2005 | 2006 | 2007 | 2008 | 2009 | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అమెరికా | 22 | 12 | 9 | 17 | 20 | 35 | 43 | 62 | 76 | 27 | 323 |
| బ్రిటన్ | 5 | 2 | 8 | 11 | 7 | 16 | 26 | 20 | 36 | 12 | 143 |
| అమెరికా ÷ బ్రిటన్ | 27 | 14 | 17 | 28 | 27 | 51 | 69 | 82 | 112 | 39 | 466 |
| కెనడా | 0 | 0 | 0 | 0 | 0 | 2 | 5 | 9 | 7 | 9 | 32 |
| ఇతరులు | 34 | 29 | 34 | 52 | 47 | 91 | 111 | 112 | 198 | 141 | 849 |
| మొత్తం | **61** | **43** | **51** | **80** | **74** | **144** | **185** | **203** | **317** | **189** | **1,347** |

వీటిలో టాటా కొనుగోలుచేసిన టెట్లీటీ, జాగ్వార్, లాండ్‌రోవర్, కోరస్‌స్టీల్, మాల్యా కొనుగోలు చేసిన స్కాటిష్ డిస్టలరీ సంస్థ -వైట్ అండ్ మాక్, ఉన్నాయి. ఇవిగాక విదేశీ సాఫ్ట్‌వేర్ రంగంలో మన కంపెనీలు చాలా పెట్టుబడులు పెట్టాయి.

**3. సంప్రదాయక వివరణలు**

వాణిజ్య సంస్థలు విదేశాల్లో పెట్టుబడులు ఎందుకు పెడతాయంటే ఏయే అంశాల్లో వాటికి గుత్తాధిపత్యం ఉందో అవి కాపాడుకోవడానికి, ఏ పరిస్థితుల్లో పెడతాయంటే మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఎగుమతులు చేపట్టడానికి సంస్థాగతంగా అనుకూలత లేనప్పుడు దేశీయంగా అనుభవిస్తున్న ప్రయోజనాలు విదేశాల్లో అందిపుచ్చుకోవడానికి సంస్థాగతంగా అవకాశం లేనప్పుడు ఇవి పెట్టుబడులు పెడతాయి. 1976లో స్టీఫెన్ హైమర్ చేసిన ఈ విశ్లేషణపై విస్తృతంగా చర్చ జరిగింది. ఎక్కడ పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకునే అవకాశం, తమ గుత్తాధిపత్య ప్రయోజనాలను కాపాడుకునే మార్గాలుఅనే మరో రెండు అంశాలను ఆ విశ్లేషణకు చేర్చారు. దీన్నే OLI నమూనా లేదా FDI పరిశీలనాత్మక సిద్ధాంతం అని డన్నింగ్ (1993) నిర్వచించాడు. ఈ నమూనా లేదా సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని తాజాగా భారత్, చైనాల పెట్టుబడులపై వచ్చిన విశ్లేషణలలో చెప్పుకోదగినవి. భారత పరిశ్రమలు విదేశాల్లో పెట్టుబడులుపెట్టడానికి ఆత్యధిక శ్రామిక ఉత్పాదక సామర్థ్యం, పరిశోధన-అభివృద్ధి కార్యక్రమాలు, యాజమాన్య నిర్వహణా నైపుణ్యాలు, ఎగుమతులు, 1991 తర్వాత చేపట్టిన సరళీకరణ చర్యలు అన్నీ కారణమని ప్రధాన్ విశ్లేషించారు.

అన్నింటిలోకీ ప్రధాన్ చెప్పే ముఖ్యకారణం-యాజమాన్య నైపుణ్యం. దేశీయంగా ఉండే యజమానుల(సొంతదారులు కావడం) స్థాయికి ప్రభావితం చేస్తుంది. నిర్వహణా సామర్థ్యాన్ని అంచనా కట్టడం కష్టం. అయితే పరిశ్రమలు లేదా ఆయారంగాల తరగతిని బట్టి సంస్థల ఆస్తులతో ప్రతి యూనిట్‌కు ఆ సంస్థల ఉనికి కాలం(ఎంతకాలంగా పనిచేస్తున్నాయనేది) పరిశోధన-అభివృద్ధి, దిగుమతి చేసుకున్న పరిజ్ఞానానికి చెల్లిస్తున్న రాయల్టీలు, అమ్మకపు వ్యయాలను లాభాలుగా ప్రత్యావర్తనం మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకున్నారు. అంచనాలాభాలనుండి దీనిని మినహాయించడం ద్వారా నిర్వహణా సామర్థ్యాన్ని లెక్కగట్టారు. ఇది సంస్థల స్వభావంతో సంబంధం లేకుండా నిర్వహణాధికారాలతో అంతర్గతంగా ఉన్న సామర్థ్యాలను లెక్కగట్టడానికి అత్యుత్తమ పద్ధతి. అయితే దీనిలో ఒక సమస్య ఉంది. అత్యధిక లాభాలు

వస్తే అత్యంత నిర్వహణా సామర్థ్యం ఉన్నట్టు లెక్కగాదు. మొత్తం పెట్టుబడి మీద వచ్చిన రాబడిగా, మార్క్సిస్టు భాషలో చెప్పాలంటే సంపాదించని లేదా శ్రమలేకుండా వచ్చిన ఆదాయం కూడా కావచ్చు.

భారత పారిశ్రామికరంగంలో ఉత్పాదకతలో వృద్ధి సరళీకరణ తర్వాత అంత ఎక్కువగా నమోదు కాలేదని మనకు అందుతున్న నివేదికలనుబట్టి తెలుస్తున్నది. సామర్థ్యాన్ని తక్కువగా వినియోగించుకోవడం ఒక కారణమని గోల్డార్, కుమార్ విశ్లేషించారు. 1980-2000 మధ్యకాలంలో భారత వ్యవస్థీకృత ఉత్పాదక రంగంలో సాంకేతికంగా వచ్చిన మార్పులతో సవివరంగా విశ్లేషించిన ముఖర్జీ, మజుందార్‌లు కూడా దాదాపు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇక్కడ ప్రస్తావించిన గణాంకాలను బట్టి చూస్తే, ఎక్కువ లాభాలు ఆర్జించే సంస్థలే విదేశాల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తున్నది. అయితే ఇది అన్ని సంస్థల విషయంలో కాదు. విదేశాల్లో పెట్టుబడులు పెట్టిన భారతసంస్థలు అంతర్జాతీయ పెట్టుబడి మార్కెట్‌నుండి నిధులు సేకరించి పెట్టుబడులు పెట్టి ఉండవచ్చు. విదేశాల్లో పెట్టుబడులు పెట్టిన భారత సంస్థలు సొంత యాజమాన్య ప్రయోజనాలను అనుభవిస్తున్నాయి. ఇది ఇతరత్రా దేశాల విషయంలో కనిపించని విశిష్టమైన లక్షణంగా చెప్పవచ్చు. నిర్వహణా సామర్థ్యం, ప్రతికూలతలను ఎదుర్కోవడానికి సిద్ధపడడం, కొత్తమార్కెట్లను వెతకాలన్న ఆసక్తి వంటి ఔత్సాహిక వ్యాపార లక్షణాలన్నీ వీటిలో కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాలు భారతీయ నిర్వాహకులకు ఎక్కడినుండి వస్తున్నాయి?

**4. విశిష్ట లక్షణాలు**

విదేశీ సంస్థలను ఎందుకు కొనుగోలు చేస్తారనే దానికి సర్వసాధారణ కారణాలు చెప్పడం అసాధ్యమే అయినా వర్ధమాన దేశాలనుంచి వెళ్ళి విదేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఒక ప్రధాన కారణం- **ఏ సంస్థలను కొనుగోలు చేస్తున్నారో ఆ సంస్థలలో అంతర్గతంగా ఉన్న సాంకేతిక సామర్థ్యాన్ని సొంతం చేసుకోవాలన్న కోరిక.** అంటే **FDI** కి ఆస్తులను సమకూర్చు కోవాలన్న లక్ష్యంతో జరిగేది. కొనుగోలు చేసిన తర్వాత దాని నిర్వహణా సామర్థ్యాన్ని పెంచగలగాలన్న నమ్మకంతోపాటూ ఆ సంస్థల ఉత్పాదక సామర్థ్యం, మార్కెట్ సామర్థ్యం, విదేశాల్లో వాటిని నిర్వహించడంలో ఎదురయ్యే సమస్యలు, అన్నిటికీ మించి తమదికాని ప్రాంతంలో కార్యకలాపాల నిర్వహణ సామర్థ్యం. ఇవన్నీ అంచనా వేయగలగాలి.

అదనంగా చెప్పుకోవాల్సిందేమిటంటే -కొనుగోలు చేసినతర్వాత దానిని పునరుజ్జీవింప చేయాలి. మార్కెట్‌ల పోటీ తట్టుకోలేక అవి ఖాయిలా పడి ఉండవచ్చు. విదేశాల్లో పెట్టుబడి పెట్టే "టాటా" లాంటి నిర్వాహకులకు ఇటువంటి నైపుణ్యాలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ ఔత్సాహిక వ్యాపార నైపుణ్యమే చాలా దేశీయ సంస్థలుపెట్టుబడి మార్కెట్లనుండి నిధుల సేకరించి విదేశీ కంపెనీలను కొనుగోళ్ళు చేయడానికి కారణమవుతున్నది.

ఔత్సాహిక వ్యాపారాన్ని రెండు తరగతులుగా వర్గీకరించవచ్చు. ఒకటి అవసరం ప్రాతిపదికగా, రెండవది అవకాశాలు లేదా విస్తరణ ప్రాతిపదికగా జరిగేది. ఉద్యోగావకాశాలు ఆకర్షణీయంగాలేనప్పుడు లేదా సన్నగిల్లినప్పుడు ఉద్యోగార్థులు సొంత సంస్థల ఏర్పాటులో భాగంగా విదేశాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు. రెండవది అప్పటికే సంస్థలను నిర్వహిస్తూ మంచి అవకాశాలు ఎదురయినప్పుడు వాటిని అందిపుచ్చుకునే ప్రయత్నాల్లో భాగంగా పెట్టుబడులు పెట్టవచ్చు. మనదేశం నుంచి విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నవారిలో రెండో రకమే ఎక్కువ.

భారత సంస్థల ఔత్సాహిక వ్యాపార లక్షణాలు, నైపుణ్యం వీటికీ ఒక చరిత్ర ఉంది. ఇక్కడి కులం, మతం..వీటి పాత్ర కూడా ఉంది. కులానికి సంబంధించి ప్రముఖంగా చెప్పుకోదగినవారు బనియాలు(వైశ్యులు), మార్వాడీలు. వీరు మొదట ప్రధానంగా వడ్డీ వ్యాపారం చేసేవారు. బ్రిటీష్ వలసపాలనలో భారత దేశం నెరపిన విదేశీ వాణిజ్యానికి వీరే నిధులు సమకూర్చేవారు.

హిందువులు, ముస్లింలతో అనుబంధాలు లేకపోయినా ఇక్కడ స్థిరపడిన పార్శీలు బ్రిటన్, భారత వ్యాపార సంస్థలమధ్య పెద్దఎత్తున అనుసంధానకర్తలుగా వ్యవహరించారు. పార్శీలకు రాజకీయ కాంక్షలు లేవు. వాణిజ్య పరమైన దృక్పథమే ఎక్కువ. అదీగాక వీరు స్థిరపడిన ప్రాంతాలు ఎక్కువగా భారూచ్, సూరత్, డామన్‌వంటి రేవు పట్టణాలుకావడంతో ఆప్పట్లో భారత్‌లో వ్యాపారం నెరపడానికి నౌకల్లో వచ్చే విదేశీ వ్యాపారులకు వీరు దళారులుగా, మధ్యవర్తులుగా వ్యవహరించేవారు. అలాగే స్వదేశీ సంస్థలకుకూడా. ఈస్టిండియా కంపెనీతో అలా వీరికి గట్టి వాణిజ్య సంబంధాలుండేవి. అవి ఎంతవరకు విస్తరించాయంటే 19వశతాబ్దంలో చైనాతో అత్యధిక లాభాలు గడించే గంజాయివ్యాపారం నెరిపేంతవరకూ వెళ్ళాయి. పత్తి, తేయాకు, పట్టు ఇతర ముడిసరుకుకు సంబంధించిన అంతర్జాతీయ మార్కెట్‌లో పార్శీలు, బనియాల వ్యాపారం సజావుగా సాగింది. వలసపాలనలో భారత సంస్థలకున్న విశిష్ట లక్షణం ఏమిటంటే దేశీయ సాంప్రదాయ మార్కెట్‌లతోనూ, ఐరోపాకుచెందిన కార్పొరేట్ మార్కెట్లతోనూ, వాటి సంస్కృతితోనూ సులభంగా కలిసిపోగలిగారు, విజయవంతంగా వ్యాపారాలను రెండుచోట్ల నిర్వహించగలిగారు.

రెండో ముఖ్య కారణం-భారతదేశంలో మాత్రమే అత్యధికంగా కనిపించే కుటుంబ వ్యాపారం లేదా గ్రూప్ వ్యాపారం. రెండోది కొన్ని

దేశాల్లో కనిపించినా, కుటుంబ వ్యాపారం దేశీయంగా బాగా వేళ్ళూనుకునిపోయింది. 2000-08 మధ్య మొత్తం 1347 విదేశీ కంపెనీ లను కొనుగోలుచేస్తే వీటిలో మూడువంతులు కుటుంబ వ్యాపార సంస్థలే చేజిక్కించుకున్నాయి. బయటి మార్కెట్లను లోపలికి అనుసంధానం చేయడంలో స్వతంత్ర సంస్థలకంటే కుటుంబ వ్యాపార సంస్థలకే ఎక్కువ అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. గ్రూప్ వ్యాపారం లేదా కుటుంబ వ్యాపారంలో విశిష్టత ఏమిటంటే - ఉత్పత్తులు, సేవలను విభిన్నరంగాలకు విస్తరించగలరు, ప్రతికూల పరిస్థితులను కలిసికట్టుగా ఎదుర్కోగలరు, నిధులు, సమాచారాన్ని కేంద్రీకృతం చేసుకుని సమర్థంగా ఉపయోగించుకోగలరు. ఉద్యోగ నైపుణ్యాలు, నిర్వహణ నైపుణ్యాలను పెంచడంలో(శిక్షణ ద్వారా) పెట్టుబడులు పెట్టగలరు. దీనివల్ల పెట్టుబడి మార్కెట్‌లు లేకపోయినా ప్రణాళికలు రచించే, ప్రతికూల పరిస్థితుల్లో చేయూత అందించే మధ్యవర్తులు వారితాలూకు సంస్థలు లేకపోయినా వీరికి వచ్చిన లోటేమీలేదు.

ఇక మూడో ముఖ్యకారణం-చారిత్రక కాలంనుంచీ నేటివరకూ భారత్‌లో మాత్రమే కొనసాగుతున్న విద్యా విధానం. తీర్థంకర్ రాయ్(2011) విశ్లేషణలో చెప్పాలంటే..."అన్ని స్థాయిల్లో విద్యార్జన అవకాశాలు కొన్ని కులాలు, వర్గాలకే పరిమితమయి ఉండేవి. వలసపాలనకు ముందు విద్యార్జన అవకాశాలను అనుభవించిన ఈ వర్గాలు వలసపాలనలో విద్య, వైద్య, ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో పెద్దఎత్తున ప్రవేశించాయి. కొత్త పాఠశాలలు, కళాశాలలన్నీ వీరితోనే నిండేవి. మిగిలిన కులాల్లో కొంతమంది ప్రాథమిక స్థాయిలో పాఠశాలకు వెళ్ళినా మధ్యలోనే మానివేసేవారు. ముఖ్యంగా మద్రాస్, బొంబాయి, కలకత్తా రాష్ట్రాల్లో సాహిత్యసేవలు, ఉద్యోగాల్లో కొన్ని అగ్రకులాలవారే చేరడంతో విద్యారంగంలో కూడా ప్రాధాన్యత వారే అందిపుచ్చుకునే వారు. విద్యావిధానం కుల ప్రాతిపదికగా ఉండడంతో సివిల్ సర్వీసెస్, వృత్తివిద్యల్లో వారి ఆధిక్యత ఉండేది. వ్యవస్థకూడా వారి విద్యకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిమిగిలిన కులాలకు కనీస ప్రాథమిక విద్యావసరాలను విస్మరించడం జరిగింది. సేవారంగం, దీనికి చెందిన సాఫ్ట్‌వేర్ రంగం వృద్ధిలో కూడా ఇదేప్రాతిపదికయింది. భారత్ నుంచి విదేశీ పెట్టుబడులలో అలా వీరి వాటా ఎక్కువయింది. నాలుగో ముఖ్య కారణం-అమెరికా, బ్రిటన్‌లలో స్థిరపడిన భారతీయులు. గత దశాబ్దం చివరి గణాంకాల ప్రకారం బ్రిటన్‌లో 16లక్షల మంది (ఆదేశ జనాభాలో 1.8శాతం), అమెరికాలో 28లక్షలమంది (ఆదేశ జనాభాలో 0.9శాతం) ప్రవాసభారతీయులున్నారు. దేశ, విదేశీ సంస్థల మధ్య లావాదేవీలకు వీరు విశ్వసనీయమైన మధ్య వర్తులుగా వ్యవహరించారు. వీరిలో చాలామంది మాతృదేశం, స్థిరపడిన దేశాలమధ్య తిరుగుతూ వ్యాపారాలు రెండుచోట్ల నిర్వహిస్తున్నారు. విదేశాల్లోని భారత వ్యాపార సంస్థల్లో ముఖ్యంగా ఆర్థిక, మార్కెట్ వ్యవహారాల, సాఫ్ట్‌వేర్ రంగాల్లో నైపుణ్యాలు పెరగడానికి ఇది చాలా తోడ్పడింది.

ఇతర దేశాల్లో భారత్ సంస్థల పెట్టుబడులు పెరగడానికి మరో రెండు కారణాలు కూడా ఉన్నాయి. స్వదేశంకంటేకూడా విదేశాల్లోనే వ్యాపార నిర్వహణ సులువుగా ఉండడం. స్వదేశంలో నత్తనడకన సాగే ప్రభుత్వ యంత్రాంగం భారత వ్యాపారవేత్తలకు విసుగు పుట్టిస్తున్నది. అధికారులతో లాలూచీపడే మార్గాలున్నవారిదికూడా ఇదే అనుభవం. మరో కారణం-19వ శతాబ్దంలో బ్రిటన్ అనుభవాలు. 1870-1914 మధ్యకాలంలో అంతర్గతంగా నిరుద్యోగం, వాణిజ్య సమతుల్యతలో లోటు ఉన్నా, బ్రిటన్ దానిపాలనలో ఉన్న దేశాలకు 2వేల కోట్లడాలర్లను పెట్టుబడిగా తరలించింది. అక్కడినుంచి ముడిసరుకును దిగుమతి చేసుకున్నది. 1980లో కూడా ఇది పునరావృతం అయింది. పెట్టుబడుల ఎగుమతికి బ్రిటన్ స్వదేశీ మార్కెట్లలో హెచ్చుతగ్గులే కారణం. కార్మిక సమస్యలు, ఉద్యోగాలు మారడానికి సంసిద్ధులుగా లేని ఉద్యోగులవంటి కారణాలున్నాయి. ఈ విధమైన హెచ్చుతగ్గులే ఎప్పుడూ భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటుండడంతో భారత సంస్థలు విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి.

చారిత్రక కాలంనుంచీ ఉన్న నైపుణ్యం, సామర్థ్యం, 1991 సరళీకృత విధానాల ప్రకటనతో అల్లాఉద్దీన్ అద్భుతదీపంలో లాగా సీసాలోనుంచి బయటికి వచ్చి మూడు దశాబ్దాల లైసెన్స్ రాజ్‌నుంచి ఔత్సాహికులకు ముక్తిని ప్రసాదిస్తూ రెక్కలు తొడగడంవల్ల విదేశాల్లో భారత పెట్టుబడులు ఊపందుకున్నాయి. వారసత్వంగా ఒక ఔత్సాహిక వ్యాపారవర్గం భారత్‌కు బహుమతిగా లభించినట్లయింది. ఇతర దేశాల్లో లేని విలక్షణత వీరికి చేకూరింది. ■


**యోజన**

జనవరి 2015 సంచిక **"పారిశుధ్యం, అభివృద్ధి మరియు సామాజిక మార్పు"** అనే అంశంతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*- సీనియర్ ఎడిటర్*

# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు : విధాన మార్పులు

ఒక దేశంలో ఉన్న ఒక సంస్థ శాశ్వత ప్రయోజనాలను ఆశించి మరొక దేశంలోని సంస్థల్లోపెట్టే పెట్టుబడులను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులుగా నిర్వచించవచ్చును. మరోమాటలో చెప్పాలంటే, భారతదేశ కాలమాన పరిస్థితులలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను భారతదేశంలో నెలకొల్పబడిన సంస్థల్లో విదేశీ సంస్థలు, వ్యక్తులు ఆ సంస్థ పెట్టుడికి నిధులు సమకూర్చడం. ఆస్తులకు స్వంతదారులు కావడంతోపాటు ఆతిథ్య దేశంలోని సంస్థ యాజమాన్య నిర్ణయాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి దారులు ప్రభావితం చేస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, యాజమాన్యంలో భాగస్వామ్యం వహించడం అనే అంశాలకు సంబంధించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాలిక పోర్టు ఫోలియో పెట్టుబడులతోపోలిస్తే, విదేశీ మూలధనాన్ని ఆతిథ్య దేశంలోని సంస్థలకు సమకూర్చడానికి తోడ్పడుతాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలోని పరస్పర వైరుధ్య లక్షణాలుఏమైనప్పటికీ ఆర్థిక వ్యవస్థతో అట్టి పెట్టుబడుల దృష్ట్యా కొత్తగా వెలువడే మార్కెటింగ్ వ్యవస్థల, వాటి ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు ప్రయోజనం చేకూరుస్తాయి.

భారత్, చైనాలో గత రెండు దశాబ్దాలలో కొత్తగా ఆవిష్కరించబడిన మార్కెట్ వ్యవస్థలలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఆతిథ్య దేశంగా చైనా అగ్రస్థానంలో ఉంటే, భారత్‌దేశం విదేశీ కంపెనీలను ఆకర్షించడంలో మూడవ స్థానాన్ని ఆక్రమించింది. ఈ రెండు దేశాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి తమ విధానాలను, పరిపాలనా పరమైన విధానాలను సవరించాయి. ఈ విధమైన ఒరవడి అవలంభించడానికి గల కారణం విదేశీ పెట్టుబడుల వలన ఒనగూరే సానుకూలాంశాలు. ఉద్యోగాలను సృష్టించడం, కేపిటల్ గూడ్స్ ఇతర వెసులు బాట్లు అందుబాటులోకి రావడం, ఉత్పాదనను పెంచటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం, పెట్టుబడిదార్లు యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా సంస్థల పారదర్శకత మెరుగుపరచడం, చివరిగా ఆతిథ్య దేశంలో స్థానికంగా పెట్టుబడులకు ఊతమివ్వడం ఆసియాలో అభివృద్ధి నమూనాలని పిలవబడే దక్షిణకోరియా, హాంగ్‌కాంగ్, సింగపూర్ వంటి దేశాలు విదేశీ పెట్టుబడులను వాటి ఆర్థికాభివృద్ధికి ఏవిధంగా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చునో నిరూపించాయి. ఇంకా చెప్పాలంటే విదేశీపెట్టుబడుల ప్రవాహం ద్వారా విదేశీ మారక నిల్వలు సమకూరి, ఆర్థిక వ్యవస్థ పెద్ద ఎత్తున కుదేలైనపుడు రూపాయి పతనాన్ని, ఐఎంఎఫ్ వంటి సంస్థలనుంచి ఋణం పొందవలసిన అగత్యాన్ని చాలా వరకు నివారించే వెసులుబాటు కల్పిస్తాయి.

**భారత్‌లో విదేశీ పెట్టుబడుల విధానం మార్పు**

భారత్‌తో విదేశీ పెట్టుబడులను సమర్థించే ఆర్థిక సంస్థలు గణనీయంగా పెరిగాయి. దేశీయ మార్కెట్ ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానించబడిన నేపథ్యంలో ఈ మార్పు చోటు చేసుకుంది. విదేశీ పెట్టుబడులకు సంబంధించిన విధానంలో మూడు భాగాలున్నాయి. (1) విదేశీ పెట్టుబడుల వ్యతిరేక విధానం (1969–75), (2) కొన్ని రంగాలలోనే విదేశీ పెట్టుబడులను అనుమతించడం (1975–91) (3) విదేశీ పెట్టుబడుల సానుకూల విధానం (1991నుంచి) విదేశీ పెట్టుబడుల వ్యతిరేక పవనాలు వీస్తున్న కాలంలో, ప్రభుత్వం 1969లో బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా పేదల నుంచేకాక రాజకీయ మద్దతు కూడా పొందగలిగింది. ఆ తరువాత విదేశీ మారకద్రవ్య నియంత్రణా చట్టాన్ని (ఫెరా) తెచ్చింది. ఈ చట్టంలో ప్రముఖంగా పేర్కొన్నదేమంటే విదేశీ మారక ద్రవ్యలావాదేవీలలో గుత్తాధిపత్యం ఉంటుంది. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వ ఆధీకృత డీలర్ అయిన రిజర్వు బ్యాంకు తప్ప విదేశీ మారక ద్రవ్యానికి సంబంధించిన లావాదేవీలలో ఎటువంటి ప్రభుత్వ సంస్థలు జోక్యం చేసుకోరాదు. అయితే కొన్ని రంగాలలో విదేశీపెట్టుబడులు అనుమతించబడిన కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ మార్పులకు లోనైంది. నిబంధనలు సరళతరం

**సోజిన్ షిన్,** నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్. e-mail : sojin@nus.edu.sg

అయినాయి. అప్పటి ప్రభుత్వం దేశ పరిశ్రమలలో విదేశీ పెట్టుబడులను అనుమతించింది. 1976 సంవత్సరానికి దేశ ఆర్థిక గతిలో ఒక మైలురాయిగా పరిగణిస్తారు.

దేశం పెద్ద ఎత్తున విదేశీమూలధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకొవడానికి పునర్ వ్యవస్థీకరణ చెందే స్థితిలో ఉంది. ఈ మార్పు రాజీవ్ గాంధీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడులకు పోత్రహించడంతో మరింత స్పష్టమైంది. 1980 మొదట్లో చమురు ధరల పెంపుతో తలెత్తిన ఆర్థిక సంక్షోభం, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక ప్రగతి మందగించడంతో విదేశీపెట్టుబడుల ప్రయోజనాన్ని రాజీవ్ గాంధీ గ్రహించారు. అప్పుతెచ్చేకన్నా విదేశీ పెట్టుబడులే ప్రయోజనకరమని భావించారు. వారు చెప్పేదేమంటే విదేశీపెట్టుబడుల పట్ల మన విధానం స్పష్టం. ఇది వీటిని బాహాటంగా ఆహ్వానించే విధానంకాదు. మన షరతులమేరకు విదేశీ పెట్టుబడులు అనుమతిస్తాం. విస్తృతమైన రంగాలలో కొంత శాతం మేరకు అనుమతిస్తాం. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే, ఎగుమతులకు దోహదపడే రంగాలలో అనుమతించే పరిమితిని సరళతరం చేస్తాం. విదేశీ అప్పులు గతకొద్ది సంవత్సరాలుగా పెరుగుతూ వచ్చాయి. అయితే ప్రత్యక్ష పెట్టుబడులు చాలా స్వల్పంగానే ఉన్నాయి. ఋణాలతోపోలిస్తే ప్రత్యక్ష పెట్టుబడులే ప్రయోజనకరం. పెట్టుబడులు ఫలదాయికమైనా కాకున్నా ఋణాలను చెల్లించాలి. పెట్టుబడులు ఉత్పాదన జరిగి, లాభాలు వచ్చినట్లయితేనే నిధులు బయటకు పోవడానికి దారితీస్తాయి. హెచ్చుస్థాయిలో విదేశీ పెట్టుబడులను మన ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం రీత్యా ఆకర్షించే వీలుంది. అయితే కొన్ని విధానాలను వేగవంతం చేసి, అడ్డంకులు తొలగించాల్సి ఉంది. చివరికి 1990 మొదట్లో తలెత్తిన ఆర్థిక సమస్యల దృష్ట్యా విదేశీ పెట్టుబడుల రంగంలో నూతన ఆర్థిక విధానాలకు నాంది పలికింది. 1991 నుండి 1996 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేసిన మాంటెక్‌సింగ్ అహ్లూ వాలియా విధాన పత్రం ఆర్థిక సంస్కరణలకు దారితీసి 1991లో సంస్కరణలు అమలయ్యాయి. విదేశీ పెట్టుబడి దారులు మన దేశంలోని కంపెనీల వాటాలను 40శాతం నుంచి 51శాతానికి పెంచాలని కోరారు. విదేశీ మారకద్రవ్యంలోటు దరిమిలా వచ్చిన విధానమార్పు దేశంలోకి విదేశీ పెట్టుబడులు ప్రవహించేలా చేసింది.

విదేశీ పెట్టుబడులను అనుమతించిన కాలంలో వచ్చిన ముఖ్యమైన మార్పు 1999లో చేసిన ఫారిన్ ఎక్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్టు. 1973లో చేయబడిన ఫెరా చట్టంతో పోలిస్తే విదేశీ మారకద్రవ్యలావాదేవీలలో ఫెమా రిజర్వ్ బ్యాంక్‌తోపాటు సెబీ పాత్రని గుర్తించింది. సెబీ రిజర్వ్‌బ్యాంకులు విదేశీ సంస్థాగత పెట్టుబడులపై దృష్టి సారిస్తాయి. విదేశీ పెట్టుబడులను సమీక్షిస్తారు. వీటికి ఎటువంటి అనుమతులు అవసరంలేదు.

ఆటోమేటిక్ విధానంలో వివిధ దేశాలలోని వివిధ రంగాల పెట్టుబడిదారులు మరేవిధానం కన్నా సులువుగా వారి వ్యాపారాలను మనదేశంలో కొనసాగించవచ్చును. వాణిజ్య మంత్రిత్వశాఖ పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పడే సెక్రటేరియట్ (సెక్రటేరియట్ ఫర్ ఇండస్ట్రియల్ అసిస్టెంట్) ఆర్థికమంత్రిత్వ శాఖ పరిధిలోని విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎఫ్ఐపిబి) ఆటోమేటిక్ విధానంలో అనుమతించని పెట్టుబడుల ప్రతిపాదనలను పరిశీలిస్తాయి.

ఈ బోర్డు ఏకగవాక్ష విధానం ద్వారా ప్రతిపాదనలను ఆమోదించి విదేశీ పెట్టుబడిదారులకు వివిధ ప్రభుత్వ సంస్థలకు సమర్పించాల్సిన ధరఖాస్తుల సమర్పణలో కాలయాపనను తగ్గించి అనుమతులు పొందేందుకు తోడ్పడుతుంది. ప్రస్తుత మన ప్రధాని ప్రభావ వంతమైన పరిపాలన, పరిపాలనా సౌలభ్యం మేరకు విదేశీ పెట్టుబడిదారులకు తమ వస్తువుల ఉత్పత్తికి భారతదేశంలో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆయన ఎఫ్‌డిఐని ఫస్ట్‌డెవలప్ ఇండియాగా నిర్వచించారు. లైసెన్సులు రాజ్యాన్ని, నియంత్రణల విధానాన్ని తొలగించుట, ఇండస్ట్రియల్ కారిడారు వంటి విదేశీ పెట్టుబడులను అనుమతించుటను వ్యాపారం నిర్వహించుటను సరళతరం చేసే మూడు ప్రధాన స్తంభాలుగా వర్ణించారు. తయారీ రంగం, మౌలిక సదుపాయాల రంగాలతోపాటు, విమానయాన, బయోటెక్, రసాయనాలు, నిర్మాణ, గనులు, చమురు, సహజవాయువు, ఔషధ సంప్రదాయేతర ఇంధన పరిశ్రమలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల గమ్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ చర్య విదేశీ పెట్టుబడుల ప్రవాహానికి సానుకూలం కాగలదని ప్రభుత్వం గట్టిగా నమ్మింది. నిజానికి, 2011లో మొత్తం విదేశీ పెట్టుబడులు 32 బిలియన్లు డాలర్లు అంటే ఇది మన జిడిపిలో 3శాతం అన్నమాట. ముఖ్యనేతలైన ప్రధానమంత్రి, ఆర్థికమంత్రుల ఆలోచనలు దేశస్థాయిలో విదేశీ పెట్టుబడుల విధానంలో సంస్కరణలు తీసుకువచ్చేవిగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో దీనికి గట్టి మద్దతు లభించినప్పటికీ రాష్ట్ర స్థాయిలో విదేశీపెట్టుబడులను ఆకిర్షంచడానికి వైరుధ్యాలు ఏర్పడ్డాయి. ఏప్రిల్ 2000 నుంచి జూన్ 2014 వరకుగల కాలంలో కొన్ని రాష్ట్రాలలో మొత్తం విదేశీపెట్టుబడుల ప్రవాహంలోని తేడాలు రాష్ట్రాల మధ్య అంతరాలను సూచిస్తున్నాయి. ఉదాహరణకు మహారాష్ట్ర ఢిల్లీ రాష్ట్రాలు విదేశీ పెట్టుబడులను అమితంగా ఆకర్షించాయి. దేశంలోని విదేశీపెట్టుబడులలో సగభాగం ఈ రెండు రాష్ట్రాలవైపు ప్రవహించాయి. తమిళనాడు, కర్నాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లు ఓ మోస్తరుగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కృతకృత్యులైనాయి. పశ్చిమబెంగాల్, ఒడిషాలలో విదేశీపెట్టుబడులు ప్రవాహం అత్యల్పం. రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలు జారీ చేసిన విదేశీ పెట్టుబడుల వాటాల ప్రవాహం సూచించే పట్టిక (ఏప్రిల్ 2000–జూన్ 2014)

*తరువాయి 16వ పేజీలో...*

# రాష్ట్రాల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రాంతీయ అసమతౌల్యంపై అధ్యయనం

**పరిచయం**

ప్రపంచంలో అన్ని మూలధన ప్రవాహాలకన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు (ఎఫ్‌డీఐ)లకు ప్రాధాన్యం అధికం. ఇది రుణేతర ఆర్థిక పెట్టుబడి కావడమే ఇందుకు కారణం. ఆతిథ్య ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులను ఎఫ్‌డీఐ పెంచుతుంది. ఈ బహుళ వృద్ధి ప్రభావం ఉపాధి, ఆదాయార్జన, పొదుపులకు దోహదపడుతుంది. అంతేకాకుండా ఆధునిక యంత్రసామగ్రి, అత్యాధునిక సాంకేతికత, నైపుణ్యం, నిర్వహణా సామర్థ్యం సమకూడి, ఆతిథ్య ఆర్థిక వ్యవస్థలలో ఉత్పత్తి అయిన వస్తుసేవల ఎగుమతులకు మరింత ఉత్తేజమిస్తుంది. ఉత్పాదక సంస్థ (కంపెనీలు)ల మధ్య నాణ్యమైన వస్తూత్పత్తికి పోటీ పెరగడం వల్ల వినియోగదారులకు విస్తృత, విభిన్న ఎంపికలకు అవకాశం లభిస్తుంది. ఈ పోటీ దేశీయంగా గుత్తాధిపత్యాన్ని అరికట్టి, ధరలు దిగివచ్చేలా చేస్తుంది. దీంతోపాటు సాముదాయక (కార్పొరేట్) సంస్థాపరమైన పన్ను రాబడుల వృద్ధికి తోడ్పడుతుంది.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకుగల ఈ సానుకూలాంశాలు సైద్ధాంతికంగా కచ్చితమైనవేగానీ, ఇది నాణేనికి ఒకవైపే – రెండోవైపున అంటే క్షేత్రస్థాయిలో చూస్తే ఇవన్నీ పాక్షిక వాస్తవాలు మాత్రమే. ఎఫ్‌డీఐ కొన్ని సందర్భాల్లో అటు ఆధునిక సాంకేతికతను తీసుకురాకపోవచ్చు లేదా హామీపడిన మేర ఉపాధి అవకాశాలను సృష్టించలేకపోవచ్చు. అయినప్పటికీ అనేక ఆర్థిక వ్యవస్థలు దాని సానుకూలాంశాల ప్రభావంలో పడి కొట్టుకుపోతుంటాయి. ఎఫ్‌డీఐని ఆకర్షించడం కోసం లెక్కలేనన్ని రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు పరస్పరం పోటీపడుతుంటాయి. భూమి, నీరు, విద్యుత్తుసహా ఇతర ప్రజోపయోగ సదుపాయాలను రాయితీ ధరలకు సమకూరుస్తాయి. అంతేగాక పన్ను విరామం (టాక్స్ హాలిడే), పంపిణీకాని లాభాలపై పన్ను తగ్గింపు, అదనపు తరుగుదల మాఫీ తదితర రూపాల్లో లబ్ధిని ప్రకటిస్తాయి.

ఇంత భారీ స్థాయిలో రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అన్ని ఆతిథ్య ఆర్థిక వ్యవస్థలలోకి సమానంగా ప్రవహించవు. కొన్ని ఆర్థిక వ్యవస్థలలోనే అధికస్థాయిలో కేంద్రీకృతమవుతుంటాయి. ఇది విశ్వవ్యాప్తంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహంలో ప్రాంతీయ అసమతౌల్యానికి దారితీసింది. భారతదేశంలోనూ రాష్ట్రాలవారీగా చూస్తే ఈ అసమానత వాస్తవమని దృగ్గోచరమవుతుంది.

**కీలక సానుకూల నిర్ణాయకాలు**

కొన్ని రాష్ట్రాల్లో ఎఫ్‌డీఐలు అధికంగా కేంద్రీకృతమై ప్రాంతీయ అసమానతలకు కారణమవుతుండటం వాస్తవం. అయితే, ఇందుకు దారితీసే ముఖ్యమైన కారణాలను పెట్టుబడిదారుల నిర్ణయాలను ప్రభావితం చేసే అంశాలనుబట్టి గ్రహించవచ్చు. వీటిపై మూడు రకాల విశ్లేషణలను ఇక్కడ చూడవచ్చు:

అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (2001) గుర్తించిన మేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహాన్ని ప్రభావితం చేసే అంశాలేమిటంటే... విపణి (మార్కెట్) పరిమాణం–వృద్ధి సామర్థ్యం' రాజకీయ–ఆర్థిక సుస్థిరత' ఇతర ప్రధాన విపణులతో అనుసంధానం–సామీప్యం' సుశిక్షిత మానవ వనరుల లభ్యత–వేతన విధానం' వీటితోపాటు పారిశ్రామిక, సంస్థాగత మౌలిక సదుపాయాలు.

ప్రముఖ బ్రిటిష్ ఆర్థికశాస్త్ర నిపుణుడు జాన్ హ్యారీ డన్నింగ్ అధ్యయనం (1993) ప్రకారం... విపణి పరిమాణం, కార్మిక వ్యయం, సహజ వనరుల లభ్యత, నాణ్యమైన భౌతిక, మానవ మౌలిక సౌకర్యాలు, ప్రోత్సాహకాలు, స్థూల–ఆర్థిక వాతావరణంతోపాటు ఎఫ్‌డీఐని మరింతగా ఆకర్షించగల వ్యవస్థాగత చట్రం ఉండాలి.

భారత విదేశీ వాణిజ్య సంస్థ (1994) పేర్కొన్న విధంగా చూస్తే... (1) సాధారణ శాంతిభద్రతలు (2) మౌలిక సదుపాయాలు (3) సౌహార్ద్ర పారిశ్రామిక సంబంధాలు (4)సుశిక్షిత–ఉత్పాదక కార్మికశక్తి (5) సామాజిక మౌలిక సదుపాయాల లభ్యత (6) పెట్టుబడిదారుహిత వాతావరణం (7) రాజకీయ సుస్థిరత (8) సకాలంలో అనుమతి–ఆమోదం (9) కనిష్ఠ అధికార పర్యవేక్షణ (10) ప్రోత్సాహకాలు, రాయితీలు.

---

**ఎస్.ఆర్.కేశవ,** ఆచార్యులు,ఆర్థికశాస్త్ర విభాగం, బెంగళూరు విశ్వవిద్యాలయం. e-mail : srkeshava@yahoo.com

## ఎఫ్‌డీఐ ఆకర్షణకు రాష్ట్రాల మధ్య పోటీ

అభివృద్ధి ప్రక్రియకు ఉత్తేజమిస్తుందన్న నమ్మకంతో భారత రాష్ట్రాల్లో అధికశాతం విస్తృత శ్రేణి ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ చిత్తశుద్ధితో ఎఫ్‌డీఐ ఆకర్షణకు కృషి చేస్తున్నాయి. ఈ ప్రోత్సాహకాలలో బ్యాంకుల నుంచి వడ్డీరాయితీ రుణాలు' స్వదేశీ సుంకం (ఎక్సైజ్)–అమ్మకం పన్ను వంటి పన్ను మినహాయింపులు' పన్ను వసూలు వాయిదా పథకాలు' తక్కువ చార్జీలతో విద్యుత్ సరఫరా' ఇతరత్రా ప్రయోజనాలు' నియమిత కాలానికి ఆస్తిపన్ను తగ్గింపు లేదా మినహాయింపు వగైరాలు భాగంగా ఉన్నాయి.

రాష్ట్రాలు తరచూ 'చోదక' పరిశ్రమలను గుర్తించి వ్యాపార కార్యకలాపాలు వెంటనే ప్రారంభించేందుకు అనువైన సదుపాయాలను సమకూరుస్తున్నాయి. తద్వారా పారిశ్రామిక, వ్యవసాయ–ఆహార ఉత్పత్తుల శుద్ధి, సమాచార సాంకేతికత (ఐటీ) పార్కులు వంటి పరిశ్రమలు వృద్ధి చెందుతున్నాయి. అలాగే భూమి రిజిస్ట్రేషన్ నుంచి ఇతర అనుమతుల వరకూ ఏకగవాక్ష (సింగిల్ విండో) ఆమోద విధానాలను కూడా అనుసరిస్తున్నాయి. అంతేకాకుండా సమూహ విధాన కార్యకలాపాలను సరళీకరించి సమ్మతికి పెద్దపీట వేస్తూ, అవినీతికి ఆస్కారం లేని పారదర్శకతకు ప్రాధాన్యమిస్తున్నాయి.

## రాష్ట్రాల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం

ఎన్నెన్నో రకాల చర్యలు తీసుకుంటున్నా రాష్ట్రాల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహంలో విస్తృత వ్యత్యాసం తప్పడం లేదు. దీనికి సంబంధించి 2000 ఏప్రిల్ నుంచి 2013 ఏప్రిల్ మధ్య నమోదైన గణాంకాల ఆధారంగా అత్యధిక, మధ్యస్థ, అతి తక్కువ ఎఫ్‌డీఐ ప్రవాహం ఉన్న రాష్ట్రాలుగా రచయిత వర్గీకరించారు.

దేశంలోని మహారాష్ట్ర, న్యూఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లలోనే ఎఫ్‌డీఐ ప్రవాహం కేంద్రీకృతమైంది. ఈ ఆరు రాష్ట్రాలు 2000 ఏప్రిల్ నుంచి 2014 జూన్ మధ్య ఆకర్షించిన సంచిత పెట్టుబడుల ప్రవాహం రూ. 6,93,641 కోట్లు. దేశం మొత్తంమీద వచ్చిన పెట్టుబడుల్లో ఇది 70 శాతం కాగా, ఇందులోనూ ఒక్క మహారాష్ట్రకే 30 శాతం (రూ. 3,20,281కోట్లు) పెట్టుబడులు రాగా, ముంబై నగరానిది ఇందులో సింహభాగం కావడం గమనార్హం. ఆ విధంగా దేశ వాణిజ్య రాజధానిగానే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాజధానిగానూ ముంబై రూపొందిందన్న మాట. ఇక ఢిల్లీ రూ. 2,14,820 కోట్లు (20 శాతం), తమిళనాడు రూ. 69,161 కోట్లు (6 శాతం), కర్ణాటక రూ. 62,431 కోట్లు (6 శాతం), గుజరాత్ రూ. 45,292 కోట్లు (4 శాతం), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రూ. 43,813 కోట్లు (4 శాతం) మహారాష్ట్ర తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. (పట్టిక–1) చూడండి.

విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించి రూ. 4,500 కోట్ల నుంచి రూ. 40,000 కోట్లవరకు రాబట్టిన రాష్ట్రాలు మధ్యస్థ జాబితాలోకి వస్తాయి. పశ్చిమ బెంగాల్, సిక్కిం, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ ఇందులో ఉన్నాయి. ఇక రూ. 4,500 కోట్లకు లోబడి ఎఫ్‌డీఐ రాబట్టి గోవా, ఒడిషా, అసోం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, బీహార్, జార్ఖండ్ అతి తక్కువ జాబితాలో చేరాయి. ఆయా రాష్ట్రాల్లో రాజధాని నగరాలకు మాత్రమే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా వచ్చాయి. **దీన్నిబట్టి పన్ను మినహాయింపులు, ఆర్థిక రాయితీలు వంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నా కొన్ని రాష్ట్రాల్లోనే, వాటిలోనూ కొన్ని నగరాల్లోనే ఎఫ్‌డీఐ కేంద్రీకృతం అవుతున్నట్లు స్పష్టమవుతోంది.** ఇటువంటి అసమతౌల్యానికి కారణాన్వేషణలో భాగంగా ఆయా రాష్ట్రాల స్థూల ఆర్థిక సూచికలను విశ్లేషించాల్సి ఉంది.

**పట్టిక –1**

| ఆర్బీఐ రిజిస్టర్డ్ కార్యాలయం | పరిశీలిత రాష్ట్రం | **2013-14** ఏప్రిల్-మార్చి | సంచిత ప్రవాహాలు ఏప్రిల్ **'00'-**జూన్ **'2014'** | మొత్తం ప్రవాహంలో వాటా శాతం |
|---|---|---|---|---|
| **ఎఫ్‌డీఐ సమృద్ధ రాష్ట్రాలు** | | | | |
| ముంబై | మహారాష్ట్ర దాద్రా–నాగర్ హవేలీ డామన్–డయ్యూ | 20,595 | 320,281 | 30 |
| న్యూఢిల్లీ | ఢిల్లీ, యూపీ హర్యానాలలో కొంతభాగం | 38,190 | 214,820 | 20 |
| చెన్నై | తమిళనాడు, పాండిచ్చేరి | 12,595 | 69,161 | 6 |
| బెంగళూరు | కర్ణాటక | 11,422 | 62,431 | 6 |
| అహ్మదాబాద్ | గుజరాత్ | 5,282 | 45,292 | 4 |
| హైదరాబాద్ | ఆంధ్రప్రదేశ్ | 4,024 | 43,817 | 4 |
| **మధ్యస్థ ఎఫ్‌డీఐ రాష్ట్రాలు** | | | | |
| కర్ణాటక | పశ్చిమబెంగాల్, సిక్కిం, అండమాన్, నికోబార్ ద్వీపాలు | 2,659 | 13,532 | 1 |
| జైపూర్ | రాజస్థాన్ | 233 | 6,360 | 0.6 |
| చండీగఢ్ | చండీగఢ్, పంజాబ్, హర్యానా హిమాచల్‌ప్రదేశ్ | 562 | 6,148 | 0.6 |
| భోపాల్ | మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ | 708 | 5,595 | 0.5 |
| కొచ్చి | కేరళ, లక్షదీవులు | 411 | 4,875 | 0.4 |
| **స్వల్ప ఎఫ్‌డీఐ రాష్ట్రాలు** | | | | |
| పంజాబ్ | గోవా | 103 | 3,660 | 0.4 |
| భువనేశ్వర్ | ఒడిషా | 288 | 1,926 | 0.2 |
| కాన్పూర్ | ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ | 150 | 1,962 | 0.2 |
| గువహటి | అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలండ్, త్రిపుర | 4 | 352 | 0 |
| పాట్నా | బీహార్, జార్ఖండ్ | 9 | 228 | 0 |
| సూచించని ప్రాంతం | | 50,283 | 286,604 | 26 |
| **మొత్తం** | | **147,518** | **1,076,093** | **100%** |

ఆధారం: ఎస్ఈఏ వెబ్‌సైట్ నుంచి సేకరించిన గణాంక సమాచారం

## ఎఫ్‌డీఐల రాకలో ప్రాంతీయ అసమానతకు కారణాలు

దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాకలో అసమానతకుగల కారణాలలో భారీ విపణి, సుశిక్షిత కార్మికశక్తి లభ్యత, ఆర్థిక వృద్ధి, చక్కని మౌలిక సదుపాయాలు, అధిక ఆర్థిక స్వేచ్ఛ, సానుకూల వ్యాపార వాతావరణం వంటివి ప్రధానమైనవి.

## జనసాంద్రత, అక్షరాస్యత-ఉన్నత విద్యాభ్యాసానికి నమోదు... ఎఫ్‌డీఐ

జనసాంద్రతతో కూడిన విస్తృత విపణి' అక్షరాస్యతతో కూడిన సుశిక్షిత మానవ వనరులు- ఆయా రాష్ట్రాల్లోగల విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, వాటిలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరే విద్యార్థులు... ఎఫ్‌డీఐ ఆకర్షణకు కీలకాంశాలు. ఉన్నత విద్యకోసం కొందరు విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు లేదా విదేశాలకు వెళ్తున్నా అధికశాతం సొంత రాష్ట్రాల్లోనే చదువు కొనసాగిస్తారు. విస్తృత విపణికి సూచిక అయిన అత్యధిక జనసాంద్రత ఎఫ్‌డీఐని అధికంగా ఆకర్షిస్తుందన్నది వాస్తవమే అయినా, భారత్‌లోని రాష్ట్రాల విషయానికొస్తే అత్యధిక జనాభాగల రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ (16.49 శాతం) అగ్రస్థానం అలంకరిస్తోందిగానీ, ఆ రాష్ట్రం ఆకర్షించిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నామమాత్రం. అలాగే జన సాంద్రత రీత్యా బీహార్ (8.58 శాతం), రాజస్థాన్ (6.69)ల విషయంలోనూ ఎఫ్‌డీఐ రాకలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

**పట్టిక -2**

| రాష్ట్రాలు | మొత్తం జనాభాలో శాతం | చదరపు కి.మీ.కి సాంద్రత | అక్షరాస్యత (శాతం) | విశ్వవిద్యాలయం (శాతం) (2011-12) | కళాశాలలు (సంఖ్య) | నమోదైన విద్యార్థులు (సంఖ్య) |
|---|---|---|---|---|---|---|
| **ఎఫ్‌డీఐ సమృద్ధ రాష్ట్రాలు** | | | | | | |
| మహారాష్ట్ర | 9.29 | 365 | 82.91 | 44 | 4603 | 1955226 |
| ఢిల్లీ | 1.38 | 11,297 | 86.34 | 25 | 184 | 278770 |
| తమిళనాడు | 5.96 | 555 | 80.33 | 59 | 2309 | 1482277 |
| పాండిచ్చేరి | 0.10 | 2.598 | 86.55 | 4 | 83 | 35122 |
| కర్ణాటక | 5.05 | 319 | 75.6 | 43 | 3281 | 1001473 |
| గుజరాత్ | 4.99 | 308 | 79.31 | 37 | 1805 | 893648 |
| ఆంధ్రప్రదేశ్ | 7.00 | 308 | 67.66 | 47 | 4814 | 1847479 |
| **మధ్యస్థ ఎఫ్‌డీఐ రాష్ట్రాలు** | | | | | | |
| పశ్చిమబెంగాల్ | 7.55 | 1,029 | 77.08 | 26 | 899 | 944075 |
| రాజస్థాన్ | 5.67 | 201 | 67.06 | 45 | 2652 | 789479 |
| చండీగఢ్ | 0.09 | 9,252 | 86.43 | 3 | 24 | 64510 |
| మధ్యప్రదేశ్ | 6.00 | 236 | 70.63 | 33 | 2061 | 928939 |
| ఛత్తీస్‌గఢ్ | 2.11 | 189 | 71.04 | 17 | 530 | 304381 |
| కేరళ | 2.76 | 859 | 93.91 | 17 | 962 | 404121 |
| లక్షదీవులు | 0.01 | 2,013 | 92.28 | 0 | 3 | 410 |
| **స్వల్ప ఎఫ్‌డీఐ రాష్ట్రాలు** | | | | | | |
| గోవా | 0.12 | 394 | 87.4 | 2 | 49 | 278770 |
| ఒడిషా | 3.47 | 269 | 73.45 | 19 | 1089 | 510418 |
| ఉత్తరప్రదేశ్ | 16.49 | 828 | 69.72 | 58 | 4849 | 2564886 |
| అరుణాచల్ ప్రదేశ్ | 0.11 | 17 | 66.95 | 3 | 26 | 16068 |
| మణిపూర్ | 0.22 | 122 | 79.85 | 3 | 79 | 33755 |
| మేఘాలయ | 0.24 | 132 | 75.48 | 10 | 61 | 41633 |
| నాగాలాండ్ | 0.16 | 119 | 80.11 | 4 | 57 | 20026 |
| త్రిపుర | 0.30 | 350 | 87.75 | 3 | 39 | 32800 |
| ఉత్తరాంచల్ | 0.84 | 189 | 79.63 | 20 | 395 | 294485 |
| అసోం | 2.58 | 397 | 73.18 | 9 | 485 | 268451 |
| బీహార్ | 8.58 | 1,102 | 63.82 | 20 | 649 | 690776 |
| జార్ఖండ్ | 2.72 | 414 | 67.63 | 12 | 234 | 274450 |
| **భారతదేశం** | **100** | **382** | **74.04** | **642** | **34908** | **15956428** |

ఆధారం: ఆర్థిక అధ్యయనం, జనాభా నివేదిక, మానవ వనరుల అభివృద్ధి శాఖ వార్షిక నివేదిక

దేశంలో జనాభారీత్యా రెండో స్థానంలో ఉన్న మహారాష్ట్ర (9.29 శాతం)కు జనసాంద్రత సానుకూలాంశమై అత్యధిక ఎఫ్‌డీఐని ఆకర్షించడం గమనార్హం. ఈ జాబితాలో ఉన్న ఢిల్లీ (1.38 శాతం), పాండిచ్చేరి (0.10శాతం) మినహా, ఇతర రాష్ట్రాలు తమిళనాడు (5.96 శాతం), కర్ణాటక (5.05 శాతం), గుజరాత్ (4.99 శాతం) ఓ మోస్తరు జనసాంద్రత మాత్రమే కలిగి ఉన్నాయి. అయితే, ఒక రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వస్తుసేవలు ఇతర రాష్ట్రాల్లో సులభంగా లభ్యమయ్యే అవకాశం ఉన్నందువల్ల భారత్‌లోకి ఎఫ్‌డీఐని ఆకర్షించడంలో ఆయా రాష్ట్రాల జనాభా ముఖ్యమైన ప్రమాణం కాబోదన్నది వాస్తవం. (పట్టిక-2) చూడండి.

జనసాంద్రత అన్నది ఒక చదరపు కిలోమీటరు పరిధిలో నివసించే జనసంఖ్యపై ఆధారపడి ఉంటుంది. జనసాంద్రత ఎంత ఎక్కువగా ఉంటే పరిశ్రమల స్థాపనకు, మౌలిక సదుపాయాల కల్పనకు భూమి లభ్యత అంత తక్కువన్న మాట. అయితే, ఢిల్లీ నగరం చదరపు కిలోమీటరుకు 11,297 మందితో అత్యధిక జనసాంద్రత కలిగి ఉన్నా ఎఫ్‌డీఐని ఎక్కువగా ఆకర్షిస్తోంది. ఇది జాతీయ రాజధాని ప్రాంతం కావడంతోపాటు ఇతర రాష్ట్రాల పరిధిలోకి నగర శివార్లలో పరిశ్రమలు ఎక్కువగా ఏర్పాటవుతుండటమే ఇందుకు కారణం. ఉదాహరణకు నోయిడా, ఘజియాబాద్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి వస్తాయి. అలాగే గుర్‌గావ్, ఫరీదాబాద్, బహదూర్‌గఢ్ హర్యానా రాష్ట్రంలోనివి. ఎఫ్‌డీఐ ఎక్కువగా ప్రవహిస్తున్న ఇతర రాష్ట్రాల్లో జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 308 మంది నుంచి 555 మంది మధ్య ఉంది. ఎఫ్‌డీఐ మధ్యస్థంగా గల రాష్ట్రాల్లో ఈ సంఖ్య 189 నుంచి 9252 మధ్య ఉండగా, తక్కువ ఎఫ్‌డీఐ రాష్ట్రాల్లో 17 నుంచి 1,102 మధ్య నమోదైంది. ఈ గణాంకాలనుబట్టి రాష్ట్రాలకు ఎఫ్‌డీఐ ప్రవాహంపై జనసాంద్రత ప్రభావం నామమాత్రమేనని భావించవచ్చు.

విజ్ఞానానికి ప్రాతినిధ్యం వహించే అక్షరాస్యత మరో ముఖ్యమైన సూచిక. ఆంధ్రప్రదేశ్ మినహా (67.66 శాతం) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో అక్షరాస్యత శాతం జాతీయ సగటు (74.04) కన్నా ఎక్కువగా ఉంది. మధ్యస్థ స్థాయి ఎఫ్‌డీఐగల రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ మినహా ఇతర రాష్ట్రాల్లోనూ అక్షరాస్యత జాతీయ సగటుకన్నా ఎక్కువగానే ఉంది. ఎఫ్‌డీఐ అతి తక్కువగా వచ్చే ఒడిషా, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సోం, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అక్షరాస్యత జాతీయ సగటుకన్నా తక్కువగా ఉంది.

ఎఫ్‌డీఐ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో 259 విశ్వవిద్యాలయాలు (40.3శాతం), 17,079 కళాశాలలు (48.9శాతం) ఉండగా ఉన్నత విద్యాభ్యాసానికి నమోదు

చేసుకున్న విద్యార్థుల సంఖ్య 74,93,995గా (46.9శాతం) ఉంది. మధ్యస్థ స్థాయి ఎఫ్‌డీఐ రాష్ట్రాల్లో 141 విశ్వవిద్యాలయాలు (21.9శాతం), 7,131 కళాశాలలు (20.4శాతం) కాగా, నమోదైన విద్యార్థుల సంఖ్య 34,35,915గా (21.5) ఉంది. అతి తక్కువ ఎఫ్‌డీఐ రాష్ట్రాల్లో 163 విశ్వవిద్యాలయాలు (25.3శాతం), 8012 కళాశాలలు (22.9శాతం), నమోదైన విద్యార్థుల సంఖ్య 50,26,518గా (31.5శాతం) నమోదైంది. దీన్నిబట్టి సుశిక్షిత కార్మికశక్తి లభ్యత ఎఫ్‌డీఐ ఆకర్షణలో సానుకూల ప్రభావం చూపుతుందని నిర్ధారణకు రావచ్చు.

**ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాలు... ఎఫ్‌డీఐ**

తక్కువ ఎఫ్‌డీఐ ప్రవాహంగల రాష్ట్రాలతో పోలిస్తే అధిక ప్రవాహం ఉన్న రాష్ట్రాల్లో రైల్వేలు, రహదారుల విస్తృతి వంటి మెరుగైన మౌలిక సదుపాయాల దృష్ట్యా తలసరి ఆదాయం, రాష్ట్రీయ నికర స్థూలోత్పత్తి ఉన్నతస్థాయిలో ఉంటాయి.

మధ్యస్థ ఎఫ్‌డీఐ రాష్ట్రాలైన పశ్చిమబెంగాల్, కేరళ, మధ్యప్రదేశ్‌లు ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల రీత్యా మెరుగైన పనితీరు కనబరుస్తున్నందువల్ల ఎఫ్‌డీఐ ఆకర్షణలో వేగం పుంజు కుంటున్నాయి. ఇక అతి తక్కువ ఎఫ్‌డీఐ జాబితాలోని గోవా, ఉత్తరాంచల్, అరుణాచల్ మినహా ఇతర రాష్ట్రాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉంది. ఉత్తరప్రదేశ్, ఒడిషా, అసోం, బీహార్, జార్ఖండ్‌లలో రైలు మార్గాలు, రహదారుల విస్తృతి ఎక్కువే అయినా వాటి విస్తీర్ణంతో పోలిస్తే ఓ మోస్తరు మాత్రమేనని చెప్పక తప్పదు. అందువల్ల ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాలు... ఎఫ్‌డీఐ ప్రవాహం మధ్య సానుకూల సంబంధం ఉంది. కాబట్టి ఈ రాష్ట్రాలలో వృద్ధికి ఇది దోహదపడుతుంది. అదే సమయంలో రాష్ట్రాల మధ్య వ్యత్యాసం కూడా విస్తృతమవుతుంది.

**ఆర్థిక స్వేచ్ఛ సూచీ... ఎఫ్‌డీఐ**

సంపద సృష్టి కార్యాచరణలో ప్రభుత్వ నియమనిబంధనల సంఖ్య, వాటి యథార్థస్థాయిపైనే దేశాల లేదా రాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛ సూచీ ఆధారంగా వాటి స్థానం నిర్ధారణ అవుతుంది. దీని ప్రకారం సంపూర్ణ లేదా సమగ్ర ఆర్థిక స్వేచ్ఛ విషయంలో గుజరాత్ ప్రథమ స్థానంలో ఉంది. కార్మిక-వ్యాపార రంగాల నియంత్రణలోనూ ఆ రాష్ట్రం అగ్రస్థానంలోనే ఉంది. కానీ, ప్రభుత్వ పరిమాణం రీత్యా మాత్రం గుజరాత్ రెండో స్థానంలో ఉండగా, న్యాయ-భద్రత చట్రం విషయంలో మాత్రం నాలుగో స్థానంలో నిలిచింది. ఇక ఆర్థిక స్వేచ్ఛ సూచీలోని తొలి 11 స్థానాల్లోగల అధిక ఎఫ్‌డీఐ ప్రవాహ రాష్ట్రాలలో తమిళనాడు రెండో స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో, కర్ణాటక 9వ స్థానంలో, మహారాష్ట్ర 11వ స్థానంలో ఉన్నాయి. అయితే, ఆర్థిక స్వేచ్ఛ సూచీ శ్రేణిలో 11వ స్థానంలో ఉన్న మహారాష్ట్ర దేశంలోకి వచ్చే ఎఫ్‌డీఐ ప్రవాహంలో అత్యధికంగా 30 శాతాన్ని ఆకర్షించడం అత్యంత ఆశ్చర్యకరం.

మధ్యస్థ ఎఫ్‌డీఐ ప్రవాహ రాష్ట్రాల్లో హిమాచల్‌ప్రదేశ్ ఐదో స్థానంలో, మధ్యప్రదేశ్ ఆరోస్థానంలో, చండీగఢ్ ఎనిమిదో స్థానంలో, కేరళ పదో స్థానంలో, పంజాబ్ 13వ స్థానంలో పశ్చిమబెంగాల్ 17వ స్థానంలో ఉన్నాయి. అంటే ఎఫ్‌డీఐ ప్రవాహం క్రమేణా పెరుగుతోందన్న మాట. ఇక స్వల్ప ఎఫ్‌డీఐ ప్రవాహ రాష్ట్రాల్లో ఆర్థిక స్వేచ్ఛ సూచీ సంతృప్తికరంగా లేదు. దీన్నిబట్టి రాష్ట్రాలకు ఎఫ్‌డీఐ ప్రవాహంపై ఆర్థిక స్వేచ్ఛ ప్రభావం ఓ మోస్తరుగా ఉన్నట్లు తేలుతోంది.

**విద్యుత్తు... ఎఫ్‌డీఐ**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో నాణ్యమైన, సంతృప్తికర విద్యుత్తు లభ్యత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. దేశంలోని ఎఫ్‌డీఐ సమృద్ధ రాష్ట్రాల్లో విద్యుత్ స్థాపిత సామర్థ్యం కూడా ఎక్కువే. ఎఫ్‌డీఐ సమృద్ధ రాష్ట్రాల్లో అగ్రస్థానంలోగల మహారాష్ట్ర 2012-13నాటికి విద్యుత్ విషయంలోనూ 23.73 గిగావాట్ల (1000 మె.వాట్లు = 1 గిగావాట్) స్థాపిత సామర్థ్యంతో ప్రథమ స్థానంలో ఉంది. మహారాష్ట్ర తర్వాతి స్థానాల్లో ఉన్న గుజరాత్ (22.79 గి.వా), తమిళనాడు (15.6 గి.వా), ఆంధ్రప్రదేశ్ (13.79 గి.వా), కర్ణాటక (12.13 గి.వా) రాష్ట్రాలు కూడా ఎఫ్‌డీఐ ప్రవాహం రీత్యా ముందంజలో ఉన్నాయి. మధ్యస్థ ఎఫ్‌డీఐ ప్రవాహ రాష్ట్రాలు రాజస్థాన్ (9.86 గి.వా), పశ్చిమబెంగాల్ (7.57 గి.వా), మధ్యప్రదేశ్ (6.32 గి.వా), ఛత్తీస్‌గఢ్ (4.03 గి.వా), కేరళ (2.49 గి.వా) కూడా విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని మెరుగుపరచుకుంటున్నాయి. స్వల్ప ఎఫ్‌డీఐ రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ (9.36 గి.వా) మినహా ఒడిషా (5.33గి.వా), ఇతర రాష్ట్రాల విద్యుత్ స్థాపిత సామర్థ్యం 1 గిగావాట్‌కన్నా తక్కువగా ఉంది. దీన్నిబట్టి విద్యుత్ స్థాపిత సామర్థ్యం, ఎఫ్‌డీఐ ప్రవాహం మధ్య సానుకూల సంబంధముంది.

**ముగింపు :** దేశంలోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహంలో 70 శాతం ఆరు రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ప్రాంతీయ అసమానతలను మరింత విస్తృతం చేసింది. ఎఫ్‌డీఐ ప్రవాహంపై జనసాంద్రత ప్రభావం నామమాత్రమేనని ఈ అధ్యయనంలో స్పష్టమైంది. అదే సమయంలో సుశిక్షిత కార్మికశక్తి లభ్యత, ఆర్థిక వృద్ధి, చక్కని మౌలిక సదుపాయాలు, విద్యుత్ స్థాపిత-ఉత్పాదక సామర్థ్యం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఎక్కువగా ఆకర్షిస్తుండగా ఆర్థిక స్వేచ్ఛ సూచీ ప్రభావం ఓ మోస్తరుగా ఉందని తేలింది.

అంతేకాదు, విదేశీ పెట్టుబడిదారులకు రాయితీల మోతాదు పెంచడంకన్నా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్రాలు అధికంగా దృష్టి కేంద్రీకరించడం అవశ్యం. అలాగే మధ్యస్థ, స్వల్ప ఎఫ్‌డీఐ ప్రవాహ రాష్ట్రాలు పాలనను మెరుగుపరచుకుని, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, అవినీతిని నిర్మూలించి, మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, తమను తాము క్రియాశీల, సచేతనమైనవిగా రూపొందితే ఎఫ్‌డీఐ ప్రవాహం పెరిగి ఆ రాష్ట్రాల వృద్ధికి ఉత్తేజం లభిస్తుందనడం వాస్తవం. ■

# తెలంగాణ రాష్ట్ర మొదటి వార్షిక బడ్జెట్

బడ్జెట్ లేదా ఆదాయ వ్యయ అంచనాలంటేనే ఒక పెద్ద కసరత్తు. అందునా ఏదైనా రాష్ట్ర మొదటి వార్షిక బడ్జెట్ అంటే ఇక చెప్పనవసరంలేదు. ఏ సమస్యల పరిష్కారానికైతే ప్రజలు ఒక్క తాటిపై ఆందోళన చేశారో, ఆ సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా ఇలాంటి బడ్జెట్‌లో దృష్టి సారించాల్సి వుంటుంది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ శాయశక్తులా కృషి చేశారు. వర్తమాన 2014-15 ఆర్థిక సంవత్సరం లోని 10 నెలలకు మాత్రమే వర్తించే (రాష్ట్రం జూన్ 02వ తేదీ, 2014న అవతరించింది కనుక) ఈ బడ్జెట్ రూ. 1,00,637.96 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదిస్తున్నది.

రాష్ట్ర నాయకులు చెపుతున్నట్లు బంగారు తెలంగాణాను సాకారం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల ప్రజల నుండి ప్రతిపాదనలను మన వూరు, మన ప్రాణాళిక పేరుతో సేకరించి,రాష్ట్రంలోని వ్యవసాయానికి ప్రధానాధారమైన చెరువుల బాగు, అందుబాటులోనున్న జల వనరులనుండి 10 శాతంతో తాగు నీటి గ్రిడ్ ఏర్పాటు, గిరిజన ప్రాంతాలలో విద్యాభివృద్ధికి అదనపు నిధుల కేటాయింపు, ఆరోగ్య రంగానికి రూ. 2,282.86 కోట్ల కేటాయింపు, రాష్ట్ర ప్రధాన సమస్య అయిన విద్యుత్ కోత వెతలను తీర్చడానికి దీర్ఘ కాలిక ప్రణాళికలు వంటి ఎన్నో ప్రత్యేకాంశాలు ఈ బడ్జెట్‌లో చోటు దక్కించుకున్నాయి. పారిశ్రామిక, వ్యవసాయ ప్రగతి, సాంఘిక సంక్షేమము అని మూడు భాగాలుగా ఈ బడ్జెట్‌ను విభజిస్తూ మొదట పారిశ్రామిక ప్రగతికి ప్రతిపాదించిన చర్యలను చర్చిద్దాం. గత ఆర్థిక సంవత్సరం (2013-14) లెక్కల ప్రకారం 10 జిల్లాలతో కూడిన రాష్ట్ర తలసరి ఆదాయం (రూ. 93,151) జాతీయ తలసరి ఆదాయం(రూ. 74,920) కన్నా అధికంగా కనిపించినా, అది మొత్తం 10 జిల్లాలలోని కేవలం మూడు జిల్లాలలోనే అధికంగా ఉన్నదనీ, మిగతా ఏడు జిల్లాలలో సగటు కన్నా తక్కువగా ఉన్నదని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో అధిక శాతం సేవల (58 శాతం), పారిశ్రామిక (28 శాతం) రంగాల నుండే వస్తున్నది. దాదాపు ఐదు లక్షల ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక వ్యవస్థాపన సంస్థను అభివృద్ధి చేసి దాని ద్వారా, పరిశ్రమలకు రూ. 100 కోట్ల కేటాయింపుతో భూమి, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాల కేటాయింపును చేస్తారు. మొత్తం రూ. 1165.76 కోట్ల కేటాయింపులో పరిశ్రమలకు విద్యుత్ రాయితీకి 100 కోట్ల రూపాయలు, ITIR(Information Technology Investment Region) ప్రాజెక్ట్ కు మొదటి దశలో 90 కోట్ల రూపాయల కేటాయింపు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మేక్ ఇన్ ఇండియా పథకంలోప్రతిపాదించినట్లు కేంద్ర నిధులతో మెదక్ జిల్లాలో 12,365 ఎకరాలలో నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు ప్రతిపాదన ద్వారా ప్రత్యక్షంగా మూడు లక్షల మందికి ఉపాధి, పరోక్షంగా మరో నాలుగున్నర లక్షల మందికి ఉపాధి కల్పన, షెడ్యూల్ తెగలలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి మరో రూ. 97.51 కోట్ల రూపాయల కేటాయింపు ఈ బడ్జెట్ ప్రత్యేకతలు..

ఇక వ్యవసాయాభివృద్ధి విషయానికి వస్తే, వ్యవసాయ, అనుబంధ రంగాలకు మొత్తం రూ. 3,061.71 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలియచేసారు. దీనిలో 80 శాతం వ్యవసాయానికి ప్రధాన ఆధారమైన బోర్లు, బావులు, చెరువుల పూడిక తీత వంటి అభివృద్ధి పనులకు దశల వారీగా ప్రతి యేడాది తొమ్మిది వేల చెరువుల లక్ష్యంతో మొదటి దశలో రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించారు. మొత్తం అందుబాటులోనున్న నీటిలో 10 శాతం తాగు నీటికి కేటాయించి నీటి గ్రిడ్ మొదటి దశకు మరో రెండు వేల కోట్ల రూపాయలు, ఇప్పటికీ రాష్ట్రంలోని 14 శాతం మంది ప్రజలకు ప్రధాన జీవనాధారమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతుల ఋణ మాఫీలో భాగంగా రూ. 4,250 కోట్లను మొదటి విడతగా విడుదల చేశారు. అలాగే మరో మూడు సంవత్సరాల పాటు సమాన మొత్తాలను కేటాయించనున్నట్లు మంత్రి తెలియచేసారు. ఈ ఋణ మాఫీలో చేనేత కార్మికులను కూడా చేర్చడం అభినందనీయం. అదేవిధంగా రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ కి మరో రూ. 480 కోట్లను కేటాయించారు.

దశలవారీగా, జిల్లా స్థాయిలో విత్తన కేంద్రాలను అభివృద్ధి చేయడానికి ఈ సంవత్సరం రూ. 50 కోట్లు కేటాయించి, భూసార పరీక్షలు, వ్యవసాయ యాంత్రికీకరణ వంటి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. వ్యవసాయాధార పరిశ్రమలలో పూల-పండ్ల సాగు (ఉద్యానవన పంటలు)లో గ్రీన్ హౌస్ లను ఏర్పాటు చేసి, హైదరాబాద్ పరిసరాలలో వెయ్యి ఎకరాలను కేటాయించి 75 శాతం రాయితీ ఇస్తారు. దీనికోసం మొదటివిడతగా రూ. 250 కోట్లు కేటాయించారు. కోళ్ళ ఫారాలకు విద్యుత్ కోసం ఈ బడ్జెట్లో 20 వేల కోట్లు కేటాయించారు. పాడి పరిశ్రమకు 16 కోట్లు కేటాయించారు.

సాంఘిక/సామాజిక సంక్షేమ పద్దు క్రింద అందుబాటులో ఉన్నంతవరకు, షెడ్యూల్ కులాల వారికి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూమి కేటాయింపు కార్యక్రమానికి ఈ బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారు. షెడ్యూల్ తెగల సంక్షేమనికి రూ. 4,560 కోట్లు కేటాయించారు. మహిళా శిశు సంక్షేమంలో భాగంగా ఆడపిల్లల పై సమాజంలో జరుగుతున్న అత్యాచారాలను అరికట్టే కార్యక్రమం క్రింద హైదరాబాద్ నగరంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (SHE)ను పది కోట్ల రూపాయల కేటాయింపుతో ఏర్పాటు చేశారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకానికి మరో రూ. 1,104 కోట్ల కేటాయింపు ప్రతిపాదన చేశారు. పేద మహిళలకు ఎల్‌పిజి కనెక్షన్ కోసం 100 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. సమాజంలో పనిచేయలేని స్థితిలోనున్న వారికోసం అందించే పెన్షన్ల ను నవీకరించి, ఆసరా పేరుతో నూతన జవజీవాలను ఇవ్వ సంకల్పించారు. వృద్ధులు, వితంతువుల వంటివారికి నెలకు రూ. 1,000లు, వికలాంగులకు రూ . 1,500లు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు కూడా ఈ పెన్షన్ పథకాన్ని వర్తింపచేస్తు రూ. 368కోట్లు కేటాయించారు. అల్ప సంఖ్యాక వర్గాల వారికోసం రూ. 1030లు కోట్ల కేటాయింపు,పేదల ఇళ్లలోని ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేర్లతో రూ. 51,000ల ఆర్థిక సహాయాన్ని ప్రతిపాదించారు.

విద్యారంగానికి రూ. 10,956 కోట్ల కేటాయింపు ప్రకటించారు. వైద్య-ఆరోగ్య రంగానికి రూ. 2,283 కోట్లు కేటాయించారు. రహదార్లకు రూ. 10,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 3,242 కోట్లు, పర్యాటక రంగానికి 60 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణానికి 1,000 కోట్ల రూపాయలు వంటి ఎన్నో ప్రత్యేకతలు ఈ బడ్జెట్ లో ఉన్నాయి. అయితే, ప్రణాళిక వ్యయం రూ. 48,648.47 కోట్లుగానూ, ప్రణాళికేతర వ్యయం రూ. 51.989.49 కోట్లుగానూ ఉన్న మొత్తం రూ. 1,00,637.96 కోట్ల ప్రణాళికలో కేంద్రం నుండి వస్తాయని ఆశిస్తున్న నిధులే సింహభాగం. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన వారికి కేటాయింపు, భవిష్యత్తును పణంగా పెట్టి ఆందోళనలో పలు పంచుకున్న విద్యార్థుల ఉపాధి కల్పనకు కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా, శ్రీకారం బాగుంది. ఇక మిగిలినదంతా అమలులో అంకిత భావమే!

*యోజన సంపాదకవర్గం*

*10వ పేజీ తరువాయి...*

## విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు : విధాన మార్పులు

| రిజర్వుబ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం | రాష్ట్రాలు పరిధి | మొత్తం నిధులు ప్రవాహం | మొత్తం నిధులలో శాతం రూ. కోట్లలో |
|---|---|---|---|
| ముంబాయి | మహారాష్ట్ర | 320.281 | 30 |
| న్యూఢిల్లీ | ఢిల్లీ | 214.820 | 20 |
| చెన్నై | తమిళనాడు | 69.161 | 6 |
| బెంగుళూరు | కర్నాటక | 62.431 | 6 |
| అహ్మదాబాద్ | గుజరాత్ | 45.292 | 4 |
| హైదరాబాద్ | ఆంధ్రప్రదేశ్ | 43.817 | 4 |
| కోల్‌కత్తా | పశ్చిమబెంగాల్ | 13.532 | 1 |
| భువనేశ్వర్ | ఒడిషా | 1.962 | 0.2 |

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విదేశీపెట్టుబడులను ఆకర్షించడంలో అత్యల్ప పనితీరు కనబరిచిన ఒడిషా వంటి రాష్ట్రాలలో ఈ పెట్టుబడుల పట్ల సమాజం నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఉదాహరణకు దక్షిణ కొరియాకి చెందిన పోహాంగ్ స్టీల్ (PASCO)సంస్థ జగత్‌సింగ్‌పూర్ (ఒడిషాలో) స్థలసేకరణకు ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత వలన ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చింది. విదేశీ హక్కుల చట్టం అమలు పరిస్థితిని అంచనావేసేందుకు నియమించడబడిన కార్యనిర్వాహక కమిటీ (పర్యావరణం, అటవీ శాఖ ఆదేశానుసారం నియమించబడినది) గమనించిందేమంటే ఒడిషా ప్రభుత్వం ఒక కీలకమై చర్యతీసుకోలేదు. ఇది భూసేకరణకు ముందు స్థానిక గ్రామస్తుల ఆంగీకారం సాధించలేదు. ఈ విచారణను శ్రద్ధగా గమనిస్తున్న మదరాసు హైకోర్టు న్యాయమూర్తి తేల్చి చెప్పిందేమంటే రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడడంలో వైఫల్యం చెందిన కారణంగా జగత్‌సింగ్‌పూర్‌లో పోస్కో ప్రాజెక్టు పట్ల ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. ఇదేవిధంగా పశ్చిమబెంగాల్‌లోని సింగూర్‌లో టాటా నానో కార్ల ప్రాజెక్టును భూసేకరణలో నిరసన ధ్వనులు ప్రస్ఫుటమైనాయి. టాటాల వంటి భారతీయ పెట్టుబడిదారులకు కూడా భూసేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డానికి కారణం నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలోనూ, వారికి భూములకు సరైన ధర నిర్ణయించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం సరైన తీరులో స్పందించలేకపోవడం. సమాజంలో ఈ ప్రాజెక్టుపట్ల వ్యతిరేకతగల వారిని సముదాయించడంలో, పరిపాలనా పరంగా ఎదురైన సమస్యలు భూసేకరణ ఇబ్బందులకు దారితీసాయి. విదేశీపెట్టుబడులను ఆకర్షించడంలో, నిధుల ప్రవాహంలో పోటీ నెలకొన్నప్పటికీ పరిపాలనా పరమైన చిక్కులు పరిష్కరించడం లో గల తేడాలు, ప్రజలనుంచి వచ్చిన వ్యతిరేకతను చల్లార్చడంలోగల తేడాలు ప్రతిబింబించాయి. విదేశీ నిధుల సమీకరించడంలోగల వైరుధ్యపనితీరును సమాజంలోని సామాజిక రాజకీయాలనుంచి పరిశోధించాలి. ■

# వ్యవసాయ పరిశోధనా వికేంద్రీకరణకు నిధుల పెంపు

**ఉపోద్ఘాతం**

భారతదేశంలో వ్యవసాయ పరిశోధనా సామర్థ్యం, సత్తాను పెంచడానికి మొత్తం వ్యవసాయ జీడీపీలో ఒక శాతాన్ని పరిశోధనా నిధుల కింద ఇవ్వాలన్నది అతి ప్రధానమైన సిఫార్సు (వ్యవసాయంపై ఏర్పాటు చేసిన సంఘం, 2014, పేజీ. 111) చేసింది. ఇక డీఏఆర్ఈ కోరిన విధంగా కేటాయించిన బడ్జెట్‌లో యాభై శాతం కన్నా తక్కువ నిధులను పన్నెండవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించడం జరిగింది. ఈ అతి భారీ తగ్గింపు కేటాయింపులో 23.27 శాతం పన్నెండవ ప్రణాళికలోని తొలి రెండు సంవత్సరాలకు కేటాయించారు. అయితే అందులో ఎనభై శాతం కన్నా తక్కువ నిధులను వినియోగించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న కేంద్రీకృత నిర్మాణంలో, పరిశోధనాంశాల్లో పైకి కనిపించే పేపర్‌పై గణాంకాలు తేల్చి చెబుతున్నది ఏంటంటే ఇవన్నీ గతంలో నీటి పారుదల, సేంద్రియ రసాయనాల అభివృద్ధికి ప్రత్యేకించి కేటాయించగా, ఆచరణలో పరిశోధనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిధుల కేటాయింపు పెంచాలనే వాదనను నీరు గార్చాయి. మనం ఒకసారి వ్యవసాయ పరిశోధనా క్రమాన్ని పరిశీలిస్తే వ్యవసాయంలో కేంద్రీకృత లక్ష్య సాధనకు నియంత్రిత యంత్రాంగాలు వ్యవసాయ పరిశోధనకు ఏ మాత్రం కట్టుబడి ఉన్నాయో తేటతెల్లమవుతుంది. అందుకనే వ్యవసాయ పరిశోధనను వికేంద్రీకరించడం తప్పనిసరి అవుతోంది.

21వ శతాబ్దిలోనే భారతదేశ తొలి వ్యవసాయ విధానాన్ని రూపొందించడం జరిగింది. ఏటా నాలుగు శాతం అభివృద్ధి సాధించడమే ఆ వ్యవసాయ విధానం లక్ష్యంగా ఉంది. అంతవరకు దేశానికి వ్యవసాయ పరిశోధన కొనసాగించడానికి వ్యూహాత్మక లక్ష్యాలు లేవన్నది సుస్పష్టం. జాతీయ వ్యవసాయ విధానం (భారత ప్రభుత్వం, 2000), ఏదైతే నిర్దేశించిందో ఆ లక్ష్యాలను సాధించడానికి తగిన వ్యూహాలు లేవని ఆదిలోనే గుర్తించింది. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు వృద్ధి... అందులో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం, మెరుగైన నీటి పారుదల, సమీకృత నీటి యాజమాన్యం, అడవులు, ఉమ్మడి భూములు వంటి వాటిపై వ్యూహాత్మక ప్రణాళిలో లోపాలున్నా యని తేల్చింది. ఈ అనేకానేక విమర్శల నుంచి ఉద్భవించిన అతి ప్రధానమైన సిఫార్సు ఏంటంటే వ్యవసాయరంగ అభివృద్ధికి దోహదపడే సాంకేతికాంశాలు, వాటి నుంచి ఉత్పన్నమయ్యే అంశాలు రైతులకు సవ్యంగా చేరాలంటే సాంకేతిక విధానం అవసరం.

భారతదేశపు అత్యంత విజయవంతమైన హరిత విప్లవం కారణంగా ప్రధానమైన వ్యవసాయ దిగుబడుల ఉత్పత్తి ఇతోధికంగా అభివృద్ధి చెందిన శకం 1980లతోనే సమాప్తమైంది (భల్లా మరియు సింగ్, 2012). అదే హరిత విప్లవాన్ని దేశ ఈశాన్య రాష్ట్రాల్లో అమలు చేయడంతో అక్కడ ఇటీవల కాలంలో తృణ ధాన్యాలు, పత్తి, ఉద్యాన పంటలు, పశు సంపద, మత్స్య ఉత్పత్తి గణనీయంగా పెరిగింది

**రాజేశ్వరి ఎస్ రైనా,** ప్రధాన శాస్త్రవేత్త, ఎన్ఐఎస్‌టిఎడిఎస్ (సిఎస్ఐఆర్), rejeswari_raina@yahoo.com
**విశ్వనాథరెడ్డి,** శాస్త్రవేత్త, ఎన్‌సిఎపి (ఐసిఏఆర్). ఈ మెయిల్: vishu.uas@gmail.com
**కే. కింగ్స్‌లే ఇమ్మాన్యుల్ రాజ్,** శాస్త్రవేత్త, ఎన్‌సిఎపి (ఐసిఏఆర్). ఈ మెయిల్: ecokingsly@gmail.com
**రమేశ్ కుమార్,** అసిస్టెంట్ డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ ఎమ్ఎస్ఎమ్ఈ, ఈమెయిల్: ramesh2323@gmail.com

(డిఈఎస్, 2012). అయినా, నీటి పారుదల, రసాయనాల అధిక వాడకంపై వ్యవసాయ పరిశోధనలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశాయి, వాటి ఫలితంగా తలెత్తే విపరీత పరిణామాలను ఎత్తి చూపాయి (ఐఎఫ్‌పిఆర్‌ఐ, 2002, వైద్యనాథన్, 2010, ప్రణాళికా సంఘం, 2008, 2011). ఇటీవల కాలంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల వల్లనే వ్యవసాయ ఉత్పాదన పెరిగిందని, వ్యవసాయ ఉత్పాదక శక్తి పెరగలేదని తేలడంతో (చాంద్, 2014), అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలోని ఉత్పాదన పెరుగుదల విజయాలు దేశ పౌష్టికాహార స్థాయిని ఎందుకు పెంచడం లేదన్నది ఇక్కడ కీలకంగా మారింది (గిలెస్పీ ఎట్ అల్, 2012, హద్దాద్, 2011, డీటన్ మరియు డ్రీజ్, 2009). దీంతో వ్యవసాయ పరిశోధనపై తీవ్ర స్థాయిలో చర్చ మొదలైంది. ఇక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి అనేక సందేహాలు నివృత్తి కావాల్సి ఉండగా ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో ప్రయివేటు కార్పొరేట్ రంగ ఆధారిత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరికొన్ని సవాళ్లను మనముందుంచుతోంది. పెట్టుబడులను అధికంగా పెట్టడానికి సాధ్యమవడం, దేశంలోని మొత్తం సాగులో డెబ్బై శాతంపై వ్యవసాయానికి కారణమవుతున్న భూగర్భ జలాలు శరవేగంగా అడుగంటి పోవడం, రైతుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ప్రతిసారి సాంకేతిపరిజ్ఞానాన్ని సవ్యంగా ఉపయోగించుకోవడం లేదని, అందుకే ఇన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనే ఓ బలహీనమైన వాదన తరచూ వినవస్తూ ఉంటుంది (చూడండి ఎన్‌డిసి, 2007). గ్రామీణ ప్రాంతాల్లో సరిగా లేని మౌలికసౌకర్యాలు, నిరక్షరాస్యత, నష్టాలను తట్టుకొనే సామర్థ్యం లేకపోవడం వంటివి మరీ ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతుల్లో ఉండడంతో వీరంతా ఆచరణలో 80 వ్యవసాయ కార్యక్రమాలను చేపడుతూ మొత్తం దేశంలోని సాగులో 48 శాతం వ్యవసాయం చేస్తున్నవారే (ఐబిడ్, ప్రణాళికా సంఘం, 2011). మరోవైపు వాతావరణంలో వస్తున్న మార్పుల ప్రభావం కారణంగా వ్యవసాయ పరిశోధనలను మరింతగా వికేంద్రీకరించాల్సిన అవసరం మునుపెన్నడూ లేనంతగా పెరగడంతో పాటు ప్రాంతాల వారీ ప్రత్యేకతలతో ఆచరణ యోగ్యంగా అమలు పరచాల్సి రావడం ఒకయెత్తైతే, వాతావరణ మార్పులను తట్టుకొనే వ్యవసాయాభివృద్ధి మరో ఎత్తు (రైనా, 2012)

**సారాంశంలో వ్యవసాయ పరిశోధన మరియు అభివృద్ధి**

భారతదేశంలో వ్యవసాయ పరిశోధనా వ్యవస్థ అంతా ప్రభుత్వం చెప్పు చేతల్లోనే ఉంది. ఆచరణలో కేంద్రప్రభుత్వ ఆధీనంలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) ఆధ్వర్యంలో పరిశోధన, వ్యవసాయ ఉన్నత విద్య, రాష్ట్ర ప్రభుత్వాల 'రాష్ట్ర స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాల' నిర్వహణలో దాదాపు మొత్తం వ్యవసాయ విద్యా బోధన, ఓ పరిమితిలో పరిశోధనలు నిర్వహించడం జరుగుతోంది. అయితే విధాన పరమైన పరిశోధనా వ్యవస్థకు వెలుపల కూడా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వ్యవసాయం, పశుపోషణ, పాల ఉత్పత్తులు, మత్స్యసంపద, హార్టికల్చర్, భూసార పరీక్ష, నీటి వినియోగంలో కాస్తోకూస్తో పరిశోధనలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ విద్యా బోధన, పరిశోధనలతో పాటు సాంకేతిక పరిజ్ఞానానికి అనువైన విధాన వృద్ధికి బాధ్యత వహిస్తుంటాయి. ఈ కారణంగానే రాష్ట్ర స్థాయి వ్యవసాయ విశ్వ విద్యాయాల్లో విద్యా బోధన సామర్థ్యం పెరగడంతో పాటు వ్యవసాయశాఖకు అనుబంధంగా ఉన్న సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో కీలక భూమిక వహిస్తూ ఆయా రాష్ట్రాల్లో అతి ప్రధానమైన పంటలకు అనుసరణీయమైన వ్యవసాయ విధానాలను రూపొందించడం జరుగుతోంది. దీనికి వ్యవసాయ అనుబంధ సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడమో, సాంకేతికాంశాలు లేకుండా అనుసంధానించడమో జరుగుతోంది. దీంతోపాటు, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థలు (ఎటిఎమ్ఎలు) ప్రతి జిల్లాలో ఉంటూ వ్యవసాయ పరిజ్ఞానాన్ని, వ్యవసాయ సమాచారాన్ని ఉత్పాదన సమస్యలకు అనుగుణంగా అందిస్తూ ఉన్నాయి.

ఇవాళ భారతీయ వ్యవసాయాన్ని రెండు అతి ప్రధాన దేశీయ విధానాలు నియంత్రిస్తున్నాయి. ఒకటి... మద్దతు ధర, రెండోది ఇన్‌పుట్ సబ్సిడీ (రే, 2007, వైద్యనాథన్, 2010). హరిత విప్లవం ప్రారంభించిన కొన్ని సంవత్సరాల తరువాత, నీటి పారుదల రంగంలో తొంభై శాతం ప్రభుత్వ నిధుల కేటాయింపు జరిపిన తరువాతే దేశంలోని రైతులు వ్యవసాయ రంగంపై తయారు చేసిన జాతీయ విధానాన్ని పట్టించుకోవడం మొదలు పెట్టారు (సుబ్రమణియమ్, 1972, వైద్యనాథన్, 2010). అప్పుడే వారు భూ వినియోగ పద్ధతులను మార్చుకోవడం మొదలు పెట్టారు. పంటల తీవ్రతను పెంపుదల చేస్తూ అత్యధిక భూమిని వరి, గోధుమ సాగుకు వినియోగించడం ప్రారంభించారు. 1980 దశకం మధ్యలో నీటి పారుదల రంగంలో ప్రయివేటు పెట్టుబడులు పెరిగాయి (1980 దశకం చివరి నాటికి బోర్‌వెల్స్ పెరగడం ఎంత వరకు వెళ్లిదంటే తృణ ధాన్యాల సాగు డెబ్బై శాతం భూగర్భ జలాలను వినియోగం ద్వారానే జరగడం మొదలైంది). దీనికి తోడు బోర్‌వెల్స్‌కి, వ్యవసాయ రసాయనాలకు, ఎరువులకు, పురుగుల మందులకు, విత్తనాలకు సబ్సిడీల శాతమూ పెరిగింది. మొదటి దశ హరిత విప్లవం 1983లో ముగియగా (భల్లా మరియు సింగ్ 2010) వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడుల విస్తృతి శరవేగంగా పెరిగింది. మొత్తం మీద వ్యవసాయంలో పెట్టుబడుల స్థూల శాతం జీసీఎఫ్‌లో 1980-81లో ఇరవై శాతం ఉండగా 1999-2000 నాటికి పది శాతానికి, 2007-08 నాటికి ఆరు శాతానికి పడిపోయి తిరిగి 2009-10 నాటికి పది శాతానికి పెరిగి 2011-12 సంవత్సరంలో 7.2 శాతంగా స్థిరపడింది.

పెట్టుబడులపై అత్యాధికంగా వ్యవసాయ ఉత్పత్తి ఆధారపడడంతో 1970 దశకం నుంచి వ్యవసాయ జీడీపీలో ఇన్‌పుట్ వ్యయం గణనీయంగా, శరవేగంగా పెరగడం మొదలైంది. ఇక సేంద్రీయ రసాయనాల వినియోగం కూడా పెరిగిపోయి పంటల ఫలితాలను, నీటి పారుదల, ఆహార ధాన్యాల దిగుబడులను కూడా దాటేసింది. ఒక యూనిట్ ఇన్‌పుట్ (రసాయనిక ఎరువులు, నీటి పారుదల)కు తగ్గస్థాయిలో దిగుబడులు లేకపోవడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది (ఐకార్, 1998, వైద్యనాథన్, 2000 మరియు 2001). ఇన్‌పుట్ వ్యయం పెరగడం, దానికి తగిన స్థాయిలో దిగుబడులు లేకపోవడంతో వాటి మధ్య నిష్పత్తిలో తేడా (ఐకార్) (గోలైట్ మరియు లోకేర్, 2008) చిన్నకారు రైతులపై విపరీతమైన ఉత్పాదన వ్యయ భారం పడింది (చాంద్ ఎట్ అల్, 2011).

విపరీతంగా రసాయనిక ఎరువులను వినియోగించడంతో పెరిగిన పెట్టుబడుల భారాన్ని వ్యవసాయ పరిశోధనలు ప్రత్యేక దృష్టితో పరిశీలించడంతో పాటు, పర్యావరణ స్పృహ లేని రసాయనాల వ్యవసాయం పెద్ద గుదిబండగా మారుతుందని గుర్తించడంతోపాటు ఈ సమస్యలపై వ్యవసాయ పరిశోధనలు తగినంతగా లేవని గుర్తించడం జరిగింది.

ఇక దీన్ని మరోలా విశదీకరించాలంటే ఉత్పాదనా సామర్థ్యాన్ని పెంపు చేయడంపై నుంచి జాతీయ దృష్టిని పర్యావరణ అనుకూల, సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను వ్యవసాయ రంగంలో ఇతోధికంగా పెంచడంపై మొదలైంది. ప్రణాళిక రచన మరింత విస్తారమైంది. అయితే వ్యవసాయ పెట్టుబడులు ఎక్కువగా కొన్ని ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానాలకు మాత్రమే పరిమితం కావడం సాధారణమై పోవడంతో వ్యవసాయానికి ప్రణాళికా వ్యయం రాను రాను తగ్గిపోవడం మొదలైంది. ప్రణాళికేతర పెట్టుబడులను కొనసాగిస్తూనే ప్రణాళికా కార్యక్రమాలను విస్తారమైన ప్రభుత్వ పెట్టుబడులతో మమేకం చేయడం ద్వారా వ్యవసాయ పెట్టుబడులు రూపు రేఖలు మారిపోయాయి (వ్యవసాయ మంత్రిత్వశాఖ, 2003). ఇక రోజురోజుకీ తలెత్తే వ్యవసాయ ఉత్పత్తి, పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి విధానపరమైన పనిముట్లు లేదా కార్యక్రమాల అమలు రూపకల్పనలో, అవలోకనంలో సామర్థ్య లోపం కొట్టొచ్చినట్లు కనబడుతోంది.

**కేంద్రీకృత భారతీయ వ్యవసాయ పరిశోధన**

ప్రాథమిక వ్యవసాయ పరిశోధనల రూపు రేఖలను సమూలంగా మార్చడంతో సుస్థిరమైన వనరుల యాజమాన్యం, ఉత్పాదన పెంపు సాధించడానికి వ్యవసాయ-పర్యావరణ జ్ఞాన సంచితాన్ని వికేంద్రీకరించడం పునాది కావాలని దీనికి వ్యవసాయ వ్యవస్థలకున్న జీవ-భౌతిక, సామాజిక, ఆర్థిక కోణాలను అర్థం చేసుకోవడం ముఖ్యమనే డిమాండ్ తెరపైకి వచ్చింది (ప్రణాళికా సంఘం, 2011ఏ). ఈ సామర్థ్యాలు ఏఈజెడ్‌లు (అగ్రో ఎకలాజికల్ జోన్స్)కు విభిన్నమైనవిగా ఉంటూ జీవ-భౌతిక లక్షణాలను పుణికి పుచ్చుకుంటాయి. ఇవన్నీ సందర్భానుసారమైన జ్ఞానం, ఆచరణ యోగ్య సామర్థ్యాలను వికేంద్రీకరించడాన్ని కోరుకుంటాయి. అయితే కేంద్రీకృత ప్రణాళికా, కార్యనిర్వహణ అన్నవి భారతదేశ వ్యవసాయ పరిశోధన, నిర్మాణం, అంశాల్లో కీలకమైనవిగా ఉంటూ వస్తున్నాయి.

పట్టిక-1: జాతీయ వ్యవసాయ పరిశోధనా వ్యయం (2004-05 నాటి ధరల ప్రకారం) (రూపాయిలు కోట్లలో)

| **సంవత్సరం** | **కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు** | **రాష్ట్ర ప్రభుత్వాల యూటీల మొత్తం వ్యయం** | **ఎన్ఏఆర్ఈ వ్యయ మొత్తం** |
|---|---|---|---|
| 1960-61 | 56.27 | 86.77 | 143.04 |
| 1970-71 | 261.98 | 187.53 | 449.51 |
| 1980-81 | 470.65 | 239.63 | 710.28 |
| 1990-91 | 784.67 | 327.05 | 1111.72 |
| 2000-01 | 1443.95 | 512.55 | 1956.50 |
| 2009-10 | 2302.40 | 765.95 | 3068.35 |

**వనరు:** కాగ్ అందించిన అంచనాలు, వివిధ సంవత్సరాల్లో (రాజేశ్వరి నుంచి, 1995, మరియు రైనా, 2014)

1960-61లో 150 కోట్లకన్నా తక్కువగా ఉన్న జాతీయ ప్రభుత్వ రంగ వ్యవసాయ పరిశోధనా వ్యయం (ఇందులో విద్య, అనుబంధ వ్యయాలు మినహాయింపు) ఉంటే అది 2009-10 నాటికి రూ.3000 కోట్లకు చేరింది (2004-05 నాటి ధరల ప్రకారం, టేబుల్ 1). వ్యవసాయ ఉత్పాదన మౌలిక సౌకర్యాలు మరియు ఎస్ అండ్ టీ వ్యవస్థలను 1960 వరకు రాష్ట్ర ప్రభుత్వాలే అత్యాధికంగా నిర్వహించేవి.

నీటి పారుదల రంగం, విత్తనాలు, రసాయనిక ఎరువులు, వ్యవసాయ యంత్రాలు వంటి వాటిలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు సాంకేతిక పరిజ్ఞాన ఆధార కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా అందే మద్దతు (తొంభై శాతంగా ఉంటుందని అంచనా)తో ఎస్ అండ్ టీలో కేంద్రీకృతం పెరిగి పోయింది (రైనా, 2011). 1960ల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఇందులో అత్యధిక వాటా ఉండగా 1990 నాళ్ల నుంచి జాతీయ వ్యవసాయ పరిశోధనా వ్యయంలో వాటా గణనీయంగా అంటే మూడోవంతుకుపైగా పడిపోయింది (టేబుల్ 2).

ఈ కేంద్రీకృత వ్యవస్థ ఏ విధంగా అవిర్భవించిందో అర్థం చేసుకొనే క్రమంలో వ్యవసాయ పరిశోధనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ప్రధాన సంస్థాగత, వ్యవస్థల పరిణామాలను వర్గీకరించడం జరిగింది.

1929లోనే ఐకార్‌ని రిజిస్టర్డ్ సొసైటీగా స్థాపించడం జరిగింది. ఉత్పత్తిని ప్రధానంగా చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరాన్ని గుర్తించి 1950 దశకం, మరియు 1960 దశకాల్లోనే కేంద్రీకృత అధికారానికి, నిర్వహణకు మధ్య ఓ స్పష్టమైన రేఖ ఉండాలని తద్వారానే అధిక ఆహార దిగుబడులు సాధించడం సాధ్యమవుతుందని భావించడం జరిగింది (వ్యవసాయ ఉత్పత్తి బృందం, 1959, పేజీ 6). భిన్నాభినమైన, వైవిధ్యభరితమైన పరిశోధనా సంస్థలు, ఆసక్తి ఉన్న బృందాల సుదీర్ఘ చరిత్ర ఉన్నప్పటికీ స్థిరీకరణకు ముందున్న దశలో జరిగిన ప్రక్రియలో చోటు చేసుకున్న రుణాత్మక ప్రభావం కారణంగా పరిశోధనా వ్యయంలో వృద్ధి రేటు మందగించింది.

1965లో మొదలైన రెండో దశలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కిందకి అని పరిశోధనా సంస్థలను తీసుకొని రావడం జరిగింది. ఐకార్ పరిధిలోని కమాడిటీ కమిటీలు, కొన్ని ప్రాంతీయ ప్రభుత్వాల పరిధిలో ఉన్న సంస్థలనూ తీసుకొచ్చారు. దీంతో ఐకార్‌కున్న సాపేక్ష స్వయంప్రతిపత్తి శకం అంతరించి పోయి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖలోని వివిధ విభాగాల కిందకు వ్యవసాయ పరిశోధనలకు నిధుల కేటాయింపు, నిర్వహణ తీసుకొని రావడం జరిగింది. 1975లో వ్యవసాయ పరిశోధన, విద్య (డీఏఆర్ఈ) స్వయం సత్తాక సంస్థగా ఆవిర్భవించడంతో వ్యవసాయ పరిశోధనకి సంబంధించిన అన్ని అంశాలపై (నిధులు, ప్రణాళిక, కార్య నిర్వహణ, ఉద్యోగుల నియామకాలు, పదోన్నతులు) కేంద్రీకృత ఆజమాయిషీ మొదలైంది. ఇందులో పరిశోధనకు సంబంధించిన విధి విధానాలు అన్ని డేర్ కిందకే వచ్చాయి. సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, రాష్ట్ర స్థాయిలోని విశ్వ విద్యాలయాల్లో, ఐకార్ ఆధ్వర్యంలో నడుస్తున్న మూడు డీమ్డ్ వ్యవసాయ విద్యాలయాల్లో బోధించే వ్యవసాయశాస్త్ర సిలబస్ కూడా డేర్ కిందకే వచ్చేసింది. ఈ మూడో దశ 1990ల వరకు కొనసాగింది. అయితే అతి తక్కువ కాలం ఉన్న, రెండో దశలో ఉన్న పరిశోధనా వ్యయం కన్నా మూడో దశలో తక్కువే ఉన్నా... అప్పుడే స్థిరమైన పరిశోధనాభివృద్ధి నమోదైంది. ఇక విస్తరణా దశ చాలా కాలం కొనసాగింది. హరిత విప్లవం అందించిన ఫలాల శకం అయిపోయిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు భావించినా విస్తరణ దశ కొనసాగింది (ఐకార్, 1998, భల్లా మరియు సింగ్, 2010). ఇక సుస్థిరీకరణ అనబడే నాలుగో దశలో కేంద్రీకృత ఎన్ఏఆర్ఎస్ 1997లో ప్రారంభమైంది. ఈ దశే ఇప్పటికే కొనసాగుతోంది. ఈ దశలో బయోటెక్, అబయోటెక్ రంగాల్లో అభివృద్ధికి బీజం పడింది. వాతావరణ వైవిధ్యం, మార్పులపై ప్రత్యేక శ్రద్ధ, పరిశోధన మొదలయ్యాయి.

ఇక రాష్ట్ర స్థాయిలోకి వస్తే వ్యవసాయ కాలేజీల స్థాపన, వ్యవసాయ విద్యా బోధన విస్తారమైంది. వలస పాలకుల నాటి విద్యా విధానాలపై విస్తారమైన చర్చ మొదలైంది. భారతీయ గ్రామీణానికి, వ్యవసాయానికి తగిన విధంగా విద్యా బోధన ఉందా లేదా అన్న దానిపై చర్చ మొదలైంది. ఇక్కడే మొదటి దశలో 'లాండ్ గ్రాంట్ మోడల్" మార్పిడి జరగ్గా (అయితే లాండ్ గ్రాంట్ మోడల్ నిర్మాణంలోనే మార్పు జరిగింది, దాని తాత్వికాంశంలో కాదు, చూడండి బుష్, 1986), 1960 సంవత్సరంలో మొదటి రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటైంది. 1966లో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల మోడల్ యాక్ట్ రాగా దాన్ని అరవైవ దశకం చివరి నాటికి పూర్తి స్థాయిలో అమలు చేయడం మొదలవడంతో రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల వ్యయం వ్యవసాయ పరిశోధనలపై పెరిగిపోయింది. అయితే ఐకార్ అధికారాలు, నియంత్రణ తగ్గిపోయింది. రెండో దశలో డేర్ జాతీయ అనుసంధాన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడంతో "సెంట్రల్ నార్మ్ అండ్ అక్రెడిషన్ కమిటీ (ఎన్ఏఏసీ)ని అన్ని రాష్ట్ర స్థాయి వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు మార్గదర్శకాలను, సిలబస్‌ని నిర్ణయించే సంస్థగా మార్చేసింది. అదే సమయంలో వ్యవసాయ పరిశోధనలు, విస్తృత విద్యలో సమానత్వం సాధించడం జరిగింది. అయినా రాష్ట్ర స్థాయిలో తక్కువ వ్యవసాయ పరిశోధన వ్యయం నమోదు అయింది.

ఇక 1990 దశకంలో మొదలైన మూడో దశ వ్యవసాయ అనుబంధ పర్యావరణ ప్రత్యేక పరిశోధనలకు పెద్ద పీట వేసింది. అయితే కేంద్రీకృత పరిశోధన వ్యవస్థ కారణంగా రాష్ట్ర స్థాయిలో ఐకార్ యొక్క పరిశోధనా సామర్థ్యాన్ని ఒక క్రమబద్ధంగా తగ్గించడం జరిగింది. అయితే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు మాత్రం 1970 దశకం చివరి నాటి వరకు జాతీయ వ్యవసాయ పరిశోధన మరియు విద్యా వ్యయంలో దాదాపు సగ భాగాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయిలో అనేక ప్రయోగాలు చేయడం ద్వారా రాష్ట్ర వ్యయాన్ని వ్యవసాయ పరిశోధనలకు కుదించాలనే నిర్ణయానికి వచ్చాయి. ఏకీకృత ఇక వ్యవసాయ శాస్త్ర సిలబస్ 21వ శతాబ్దిలోనూ కొనసాగగా, ఇటీవల రాష్ట్రాల్లో తలెత్తిన కొన్ని ధోరణలు ప్రస్తుతం అమల్లో ఉన్న రాష్ట్రస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాల వ్యవస్థను రూపు మాపాలనే డిమాండ్‌కు కారణభూతం అవుతున్నాయి. వ్యవసాయానికి, ఉద్యానవన, పశుసంపదకు మరియు మత్స్య సంపదకు ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలనే వాదన బలం పుంజుకుంటోంది. అయితే ఈ వాదన కేంద్రీకృత వ్యవసాయ పరిశోధనా వ్యవస్థకు ఓ పరిష్కారంగా కనిపించినా స్థూలంగా క్షేత్రస్థాయిలోని వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోకపోవడం, రైతు భాగస్వామ్య పరిశోధనలకు, సాగు వ్యవస్థ పరిశోధనలకు ఇందులో చోటు లేకపోవడం ఒక లోపంగా గుర్తించాలి. ఇక వాతావరణ మార్పులకు అనువర్తించే వ్యవసాయం, దానికి తట్టుకొని నిలిచే సాగు వంటివి కూడా ఇందులో లేకపోవడం గమనార్హం.

ఒకసారి మనం 1960ల్లోకి తొంగి చూస్తే... వ్యవసాయ పరిశోధన స్థిరీకరణ, కేంద్రీకృతం ఒక అవసరంగా ఉండేది. వ్యవసాయ వ్యూహాలకు ఒక రూపకల్పన అవసరమైంది. దాని ఉత్పత్తి సాంకేతిక సంక్లిష్టతలను శాస్త్రీయ, రాజకీయ ప్రపంచం అంగీకరించింది. అయితే 21వ శతాబ్దంలో ఈ సాంకేతిక పూరితమైన కేంద్రీకృత పరిశోధన మరియు అభివృద్ధికి తగిన సమున్నత స్థానం కల్పించకపోవడం లేదా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా లేకపోవడం ఓ లోపంగా గుర్తించారు. ఈ రంగంలోని క్షీణతకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోవడం ఒకటైతే ఇటీవల కాలంలో ఐకార్ ఎదుర్కొంటున్న సమస్యలు మరొకటి. ఏటా ప్రణాళికల్లో చోటు చేసుకుంటున్న కేటాయింపులు ఆచరణలోకి రావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పాలి. మొత్తం ఐకార్ వృద్ధి రేటు బడ్జెట్ (ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయం) ఇటీవల కాలంలో గణనీయంగా పడిపోయింది (-3.90 శాతం, 2010-11 నుంచి 2013-14). అదే గత దశాబ్దిలో (9.16 శాతం, 2006-07 నుంచి 2010-11) (ఐకార్ వార్షిక గణాంకాల సమాచారం ఆధారంగా). 2006-07 నుంచి 2010-11 మధ్య కాలంలో వ్యవసాయ పరిశోధనల వ్యయం విపరీతంగా పెరిగి పోవడానికి ఆరో పే కమిషన్ జీతాలే స్కేలే ప్రధాన కారణంగా గుర్తించాలి. ఇక భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ పరిశోధనలకు తగిన ప్రాధాన్యత ఇప్పటికీ లేదు. హరిత విప్లవాన్ని ప్రారంభించిన నాళ్ల నుంచి అదే పరిస్థితి కొనసాగుతోంది. ఇక జాతీయ వ్యవసాయ పరిశోధనా వ్యయం (విద్యా వ్యయాన్ని మినహాయించి) దేశ జీడీపీలో 0.037 శాతం నుంచి (1965-66) 0.068 శాతానికి (2009-10) (కాగ్ గణాంకాలు, టేబుల్ 1, సీఎస్ఓ గణాంకాలు) పెరిగింది. ఇక వ్యవసాయ జీడీపీ విషయానికొస్తే అందులో వ్యవసాయ పరిశోధనా వ్యయం 0.094 శాతం (1965-66) నుంచి 0.448 శాతానికి పెరిగింది.

ఐకార్‌లోని 95 సంస్థలు దేశ వ్యాప్తంగా ఉన్నా వాటిలో ఎక్కువగా వివిధ వ్యవసాయ ఆధారిత పర్యావరణ జోన్లుగా ప్రాంతీయ వ్యవస్థలుగానే ఉన్నాయి. కేంద్ర పరిశోధన ఎజెండాలో నీటి పారుదల, రసాయనాలపై ఆధారపడిన వ్యవసాయ ఉత్పత్తే సింహభాగం ఆక్రమిస్తోంది (భారత ప్రభుత్వం, 2008, రైనా, 2011). ఈ కేంద్రీకృత వ్యవసాయ పరిశోధన రూపం, ఏకీకృత అధీకృత పరిశోధనాంశం ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రభుత్వం యొక్క వ్యవసాయ విధానాన్ని వ్యూహాత్మకంగా అమలు చేయడమే. అయితే ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగపరంగా సంక్రమించిన పాత్రకు వైరుధ్యభరితంగా ఉండడం విశేషం. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశోధన, పురుగుల నుంచి పరిరక్షణ, వ్యాధుల నుంచి నివారణ ప్రాంతీయ అంశాలు (చూడండి జాబితా 2లోని 14వ ఎంట్రీ- ఏడవ షెడ్యూల్‌లోని ప్రాంతీయ జాబితా, భారత రాజ్యాంగం). రాజ్యంగ అధికరణలను పరిశీలనలోకి తీసుకున్న పదకొండవ పంచ వర్ష ప్రణాళిక ((2007-2012) ప్రణాళికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి పథకాలు, కార్యక్రమాల్లో మితిమీరిన కేంద్రీకృతాన్ని తగ్గిస్తూ (ఘోష్, 1992) రాష్ట్ర స్థాయి అవసరాలకు అనుగుణమైన పరిశోధనలకు స్థానం ఇచ్చింది. రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై), సమగ్ర జిల్లా వ్యవసాయ ప్రణాళిక (సీ-డీఏపీఎస్) రెండు విధాన పరమైన సంస్కరణలను తీసుకొచ్చాయి. అయితే వీటిని అమలు చేయాలంటే వికేంద్రీకరణ తోడుగా వ్యవసాయ ఆధారిత పర్యావరణ జోన్ల వారీగా శాస్త్రీయ పరిశోధనల మద్దతు అవసరం. స్థానిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ వాటి లక్షణాలను అధ్యయనం చేస్తూ సాంఘిక, సాంకేతిక ఉత్పత్తి సందర్భాలను, సమస్యలను అవగాహన చేసుకుంటూ, కమ్యూనిటీలను కలుపుకొని పోతూ భాగస్వామ్య పరిశోధనలకు తావిస్తూ పనికొచ్చే సాంకేతికాంశాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మలుచుకుంటూ స్థానిక సాంఘిక, సాంకేతిక వ్యవస్థలకు అనుసంధానం సాధించాలి.

పర్యావరణ ప్రభావాన్ని కూడా వ్యవసాయ పరిశోధనలు అధ్యయనం చేయాలి (ప్రణాళికా సంఘం, 2008), ఆర్థిక, సామాజిక ప్రభావాలను కూడా అధ్యయనం చేయాలి. ప్రత్యేకించి గృహ ఆదాయాన్ని, పౌష్టికాహారాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. సంకుచిత ప్రయోజనాలకు భిన్నంగా నిర్మాణంలో, పనితీరులో, వ్యవసాయ పరిశోధనలో మార్పు రావాలి. ప్రస్తుత వ్యవస్థని 1960 దశకంలో జాగ్రత్తగా రూపొందించారు. ముందుగా నిర్ణయించిన సాంకేతికాంశాలతో సంఘటిత, కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రత్యేకమైన సరుకు మద్దతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీలనే రెండు ప్రధాన అంశాలున్నాయి. ఉత్పత్తిపై, పర్యావరణంపై ప్రభావాన్ని చూపాలని ప్రభుత్వం భావిస్తే (ప్రణాళికా సంఘం, 2008) ప్రణాళికల్లో, పరిశోధనా కార్యక్రమాల్లో వికేంద్రీకరణ చేయాల్సి ఉంటుంది. అది కూడా బ్లాకు స్థాయిలో జరగాలి (ప్రణాళికా సంఘం, 2011ఏ) లేదా మరీ కిందకు అంటే (ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న విధంగా) మండల స్థాయిలో వికేంద్రకరణ జరగాలి.

దేశం మొత్తం మీద రాష్ట్ర ప్రభుత్వాలుమొత్తం వ్యవసాయ పరిశోధన, విద్యపై చేస్తున్న వ్యవయంలో దక్షిణాది రాష్ట్రాలదే పై చేయిగా ఉంది. అదే సమయంలో తూర్పు, పశ్చిమ రాష్ట్రాలు కాలానుగుణంగా వ్యవసాయ పరిశోధన, విద్యపై కేటాయింపులను క్రమానుగతంగా తగ్గిస్తూ వస్తుంటే, ఉత్తరాది రాష్ట్రాలు వ్యవసాయ పరిశోధన, విద్యపై

రాష్ట్ర బడ్జెట్లలో కేటాయింపులను భారీగా తగ్గించి వేశాయి ( ఏటా గోధుమ ఉత్పత్తిలో 70 శాతం వాటా ఉన్న రాష్ట్రాలు) (1970-71లో ఉన్న 38 శాతాన్ని 2010-11 నాటికి 18 శాతానికి కుదించాయి). ఐకార్‌లో కూడా నిజమైన పరిశోధనకు తక్కువలో తక్కువగా వ్యయం చేస్తున్నారు.

ప్రాంతాలతో సంబంధం లేకుండా ఎప్పటి నుంచో వస్తున్న దృక్పథం కారణంగా పరిశోధన, విద్యలపై చేస్తున్న వ్యయంలో అట్టే తేడా కనిపించడం లేదు. అయితే జాతీయ స్థాయిలో వార్షిక సగట వృద్ధి రేటు వ్యవసాయ పరిశోధన, విద్యా వ్యయంలో (కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేస్తున్న వ్యయంతో కలిపి) గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఒక శాతం నుంచి 1.4 శాతంగా నమోదవుతోంది. ఇక 2000 దశకం చివర్లలో అది 1.5 శాతంగా నమోదైంది. వ్యవసాయ పరిశోధనల్లో కేంద్రీకృత, సంఘటిత్వ ప్రభావం ఈశాన్య రాష్ట్రాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ గడిచిన నాలుగు దశాబ్దాల్లో వృద్ధి రేటు ఒక శాతం కంటే ఎక్కువ లేదా తక్కువగా ఊగిసలాడుతోంది.

దక్షిణాది రాష్ట్రాల్లో పరిశోధనా ప్రాధాన్యతలు మారిపోవడం, హార్టికల్చర్, మత్స్య విభాగం, పశు సంపదలో పెరిగిన పరిశోధనకు కూడా కేంద్ర స్థాయిలో నిధులు అందడం ఒక కారణంగా ఉంది. ఈ కేంద్రీకృత విధానంలో కూడా కొన్ని రాష్ట్రాలు వాటి ప్రాంత అవసరాలకు అనుగుణమైన పరిశోధనలకు, ప్రయోజనాలకు వ్యవసాయ పరిశోధనా నిధులను వినియోగించుకున్నాయి. ఉదాహరణకు, పదకొండవ పంచ వర్ష ప్రణాళికలో రాజస్థాన్ ఆర్‌కేవీవైకి కేటాయించిన నిధులను మోనోశాంటో హైబ్రీడ్ మొన్నజొన్న గింజలను సబ్సిడీకి అందించడానికి వినియోగించింది. అయితే మహరాష్ట్రలో మాత్రం ఇదే ఆర్‌కేవీవై కేటాయింపులను నాలుగు పంటలకు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ (ఐపీఎమ్)పై వ్యయం చేసింది. దీని కోసం 28 డేటా కలెక్షన్ సెంటర్లను నెలకొల్పి రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షణ కేంద్రాల ద్వారా నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా నిర్వహించింది. ఇక్కడ రాష్ట్రం, శాస్త్రంతో ఉన్న అనుబంధం కారణంగా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి సాధ్యం కావడంతో ఇన్‌పుట్ సామర్థ్యం మెరుగైంది. జ్ఞాన ఆధారిత ఇన్‌పుట్ వినియోగానికి స్థానిక పరిస్థితులకు అనుగుణమైన ఆర్థిక, సాంఘిక దృక్పథాన్ని అనుసరించడం అవసరం.

వ్యవసాయం రాష్ట్రాల అంశం కాగా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సాంఘిక సేవలు (విద్య, ఆరోగ్య సంరక్షణ), ఆర్థిక సేవలు (వ్యవసాయం గ్రామీణాభివృద్ధి, రవాణ) వంటి వాటిపై వ్యయం చేయడం ద్వారా కీలకమైన ఉత్పత్తి సేవలు, విస్తరణకు అవకాశం ఉంటుంది. మహరాష్ట్ర ఎన్‌సీఐపీఎమ్‌ని అమలు చేసిన విధానాన్ని పరిశీలిస్తే, పెస్ట్ కంట్రోల్‌కు అనేకమైన స్థానిక ఉద్యోగాల కల్పన సాధ్యమైంది. ఆధునిక జన్యు శాస్త్రంతో స్థానిక చెదలను అధ్యయనం సాధ్యమైంది. దీంతో పాటు రాష్ట్ర స్థాయిలో రాజకీయ, ఆర్థిక వ్యవస్థల కారణంగా స్థానికంగా పెస్ట్ కంట్రోలుకి అనేక ఏజెన్సీలు ఏర్పడ్డాయి. ఎంతోమందికి ఉపాధి లభించింది. దీన్నంతా మన పార్లమెంటరీ సభ్యులు, విధాన కర్తలు, శాస్త్రవేత్తల దృష్టిలోకి రాకుండా పోయింది. కేంద్రీకృత వ్యవసాయ పరిశోధనా వ్యవస్థ స్థానిక ప్రత్యేక పరిస్థితులను గమనించి కమ్యూనిటీకి అనుసంధానమైన పరిశోధన కార్యక్రమాన్ని రూపొందించడంలో క్షేత్రస్థాయిలో ప్రభావాన్ని చూపించలేదు.

సామాజిక అనుసంధాన వేదిక
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.

ఒక ముగింపులో... వ్యవసాయ ఉత్పత్తిలో ఉత్పాదనలో, పౌష్టికాహార లేమిలో, పర్యావరణ ముప్పులో, మొత్తంగా సాంకేతిక ప్రతిష్టంభనలో సమస్యలకు వ్యవసాయ పరిశోధన లేదా మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యత చేయ గలమా అని ప్రశ్నిస్తున్నాం (చూడండి, ఎన్‌డీసీ, 2007: ప్రణాళికా సంఘం, 2008). ఎన్నో లోపాలున్నా.. కేంద్రీకృత పరిశోధనా వ్యవస్థను మనం అభినందించాల్సిందే. దిగుబడి పెంచడానికి ప్రభుత్వాలు చేస్తున్న కృషికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన్ని కేంద్రీకృత వ్యవసాయ పరిశోధన వ్యవస్థ ఇప్పటికీ దోహదపడుతున్నందున విధాన కర్తలు సంబరాలు చేసుకోవాల్సిందే. మన పార్లమెంట్ సభ్యులు, ప్రణాళికా సంఘం, రాష్ట్ర స్థాయి ప్రణాళికా బోర్డులు ఏవీ కూడా వ్యవసాయ పరిశోధనలపై నిధులను ఎలా వ్యయం చేస్తున్నారో ఆరా తీయవు. నీటి పారుదల, రాసాయనాల అధార వ్యవసాయాభివృద్ధిపై పరిశోధనా నిధులను వ్యయం చేసే విధంగా ఐకార్, రాష్ట్ర స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాల రూప కల్పన జరిగిపోయింది. ప్రచురణలకు, పేటెంట్స్‌కి, రైతుల భాగస్వామ్యానికి కేటాయింపులు పెంచినా ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎందుకంటే సంఘటితమైన, కేంద్రీకృతమైన ముందుగానే నిర్దేశితమైన నియమ నిబంధనల కారణంగా పరిస్థితుల్లో ఎలాంటిమార్పురాదు. రాష్ట్ర ప్రభుత్వాల ఆజమాయిషీ పెరగడం, వ్యవసాక పరిశోధనలను వికేంద్రీకరించడంతో పాటు క్షేత్రస్థాయికి అనుగుణమైన కృషి, పరిశోధనా ఫలాలు స్థానికంగా వినియోగంలోకి రావడం కీలకమైంది. ■

# దర్పణం

## భారతీయ భాషల్లో గూగుల్




భారతీయ భాషల అంతర్జాల సమాఖ్యను గూగుల్ ప్రకటించింది. దీనివల్ల, భారతీయ భాషలు అన్నిటిలోనూ, గూగుల్ ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. హిందీలో వాయిస్‌సర్చ్‌ను, హిందివెబ్.కామ్ ద్వారా అంతర్జాలంలోని హిందీలో లభ్యమయ్యే సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకాన్ని నవంబర్3న కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రారంభించారు. గూగుల్ సంస్థ వారి సమాచారం ప్రకారం, మనదేశంలో 200 మిలియన్ల మంది గూగుల్ వినియోగదారులు ఉన్నారు. అంటే దేశ జనాభాలో 16 శాతం అన్నమాట! ఈ సంఖ్యను 2017 నాటికి 300 మిలియన్ల స్థాయికి పెంచాలని లక్ష్యం.

## గ్రీన్ ఆస్కార్ అవార్డు



పశ్చిమ బెంగాల్ కు చెందిన ఆశ్వికకపూర్ "కాకపో" అనే అంతరించి పోతున్న (కెనడా) చిలుక జాతి పై నిర్మించిన 15 నిముషాల డాక్యుమెంటరీ సినిమాకు వైల్డ్ స్క్రీన్ పాండా అవార్డును గెలుచుకున్నది. అంతర్జాతీయంగా గ్రీన్ ఆస్కార్ అవార్డుగా పిలుచుకునే ఈ అవార్డును హాలీవుడ్‌లోని ఆస్కార్ అవార్డుతో సమంగా పరిగణిస్తారు. గతంలో మన దేశానికి చెందిన బేడి సోదరులు (అజయ్, విజయ్), రీటా బెనెర్జీ, శిల్పి శర్మాలు ఈ అవార్డును గెలుచుకున్నారు. అయితే, ఈ అవార్డు గ్రహించిన వారిలో ఆశ్విక అత్యంత చిన్న వయస్కురాలు. మొత్తం 42 దేశాలనుండి వచ్చిన 488 ఎంట్రీలలో అశ్వికది ఉత్తమమైనదిగా ఎంపిక అయింది.

## పర్యావరణ హెచ్చరిక




ప్రపంచ పర్యావరణ నిపుణుల అంచనాల ప్రకారం నేడు భూమి మీద ఉన్నంత గ్రీన్ హౌస్ వాయువులు ఇంతకుముందు ఎప్పుడూ లేవు. ఒక లెక్క ప్రకారం 1880 నుండి 2012 వరకు భూమి భరించినంత వేడి పెరిగింది. 1901 నుండి 2010 సంవత్సరాల మధ్య కాలంలో సముద్రాల మట్టాలు 19 సెంటీమీటర్లు పెరిగాయి. 2100 నాటికి సంప్రదాయ ఇంధన వనరులను వాడటం ఆపకపోతే, అత్యంత ప్రమాదకర పరిణామాలను ఎదుర్కోవలసివుంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నగదు బదిలీలో విప్లవాత్మక మార్పులు



ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంక్ ఇటీవల ఫేస్‌బుక్ ద్వారా, తక్షణ నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించింది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ద్వారా జరిగే ఈ లావాదేవీలు రూ. 25,000ల గరిష్ట పరిమితితో ఉంటాయి. అయితే ఐసిఐసిఐ బ్యాంక్ తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని ఎప్పుడో ప్రారంభించిందిట. ఫ్రాన్స్‌లో అయితే ఇలాంటి నగదు లావాదేవీలు ట్విటర్ ఖాతాలద్వారా జరుగుతున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశంలోని బ్యాంకింగ్ లావాదేవీలను సమూలంగా మార్చాలని యోచిస్తున్నది. అయితే ఇంతవరకూ మనదేశంలో కేవలం 252 మిలియన్ల (మార్చ్ 2014 వరకు) మంది మాత్రమే అంతర్జాలాన్ని వినియోగిస్తున్నారు. అంటే దేశ జనాభాలో ఐదవ వంతు మాత్రమే! ఇప్పటికీ మనదేశంలో ఎక్కువ శాతం మందికి మొబైల్ బ్యాంకింగ్ సేవలపై అంత నమ్మకం లేదు. దేశ వ్యాప్తంగా తపాలా విభాగానికి 1,55,000 ల శాఖలున్నాయి. వాటిలో 1,39,040 శాఖలు గ్రామీణ ప్రాంతాలలోనూ, కేవలం 24,000 ల శాఖలు పట్టణ ప్రాంతాలలోనూ ఉన్నాయి. అంటే సగటున ఒక్కొక్క గ్రామీణ శాఖ 6,000 ల మంది ప్రజలకు తన సేవలను అందిస్తున్నది. ఈ తపాలా సేవలను నగదు బదిలీకి వినియోగించాలని కేంద్రంయోచిస్తున్నది.

### సోషల్ మీడియా ద్వారా పాలన

ప్రసార మాధ్యమాలలో అంతర్జాలానిది ప్రత్యేక పాత్ర. దీనిలోని ఫేస్‌బుక్, ట్విట్టర్ మొదలైనవి అతి వేగంగా సమాచారం పంపటానికి



నేడు ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. దీనినే ప్రభుత్వ పాలనకు కూడా ఉపయో గించడం నూతన వొరవడి. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారిగా ఆహార సరఫరాలు వినియోగదారుల వ్యవహారా లను ఫేస్‌బుక్ ద్వారా నిర్వహించడం మొదలెట్టింది. వినియోగదారుల వ్యక్తిగత సమస్యలు, చౌక దుకాణాల డీలర్ల సమస్యలు, సంబంధిత పౌర సరఫరాల విభాగం ద్వారా పరిష్కరించడానికి ఫేస్‌బుక్ ను ఒక వేదిక గా వినియోగిస్తున్నది. గత నెలలో దీనిని ప్రారంభించినపుడు, ఒక్క నెలలోనే 4,000 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం తెలియచేసింది. ఏదేని రేషన్ షాప్ లో అక్రమాలు జరిగితే, ప్రజలు ఫోటోలతో సహ ఫిర్యాదులను అప్లోడ్ చేయవచ్చు. పౌర సరఫరాలలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వాటినీ, విధాన పరమైన నిర్ణయాలను అధికార్లు ఫేస్‌బుక్ ద్వారా ప్రజలకు తెలియచేస్తారు.

## జన్ ధన్ యోజనలో కేరళ ముందంజ



దేశంలో కేరళ రాష్ట్ర ప్రజలందరిచేత బ్యాంక్ ఖాతాలను తెరిపించిన మొదటి రాష్ట్రంగా రికార్డుకెక్కింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన పథకం క్రింద రాష్ట్ర ప్రజలందరిచేత ఖాతాలను తెరిపించారు. ప్రధాన మంత్రి ఈ పథకాన్ని ఆగస్టు 28నా ప్రకటించిన నాటినుండి 12.8 లక్షల బ్యాంకు ఖాతాలను తెరిపించారు. 5.25 లక్షల రూపే కార్డులని జారీ చేశారు. డిపాజిట్లుగా 326 కోట్ల రూపాయలను సేకరించారు. ప్రతి గ్రామంలోనూ అన్ని రకాల అంతర్జాల సేవలకు గాను అక్షయ బట్టీలను ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయతీలోనూ ఒక బ్యాంకింగ్ ఛానల్‌ను ఏర్పాటు చేశారు. జనధనపథకం రెండవ దశలో ప్రతి గృహిణి/మహిళా చేత ఒక బ్యాంక్ ఖాతాను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## పౌష్టికాహార లోపంపై నివేదిక



పౌష్టికాహార లోపం పై తాజా ప్రపంచ నివేదిక ప్రకారం, మన దేశం నేపాల్, శ్రీలంక, చైనా దేశాలకన్నా వెనుకబడి ఉన్నది. ఆకలితో అలమటిస్తున్న బాలల శాతం చైనా, నేపాల్‌ల కన్నా మనదేశంలోనే ఎక్కువ అని ఈ నివేదిక తెలియచేస్తున్నది. మన దక్షిణ ఆసియాలో ఈ నివేదిక ప్రకారం పౌష్టికాహారలోపం ఉన్న ప్రజల శాతం బంగ్లాదేశ్‌లో 19, పాకిస్తాన్ లో 19.1, ఇండియాలో 17.8, నేపాల్‌లో 16.4, శ్రీలంకలో 15.1 మరియు చైనా లో కేవలం 5.4 శాతం మాత్రమే!

## పాలలో కల్తీ పై సుప్రీం ఆగ్రహం



దేశ వ్యాప్తంగా పాలలో జరుగుతున్నా కల్తీ పట్ల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీనత పై సుప్రీం కోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పిల్లలకు ప్రధాన ఆహారమైన ఈ పాలలో కల్తీ పట్ల ఎందుకు ఈ నిర్లక్ష్యం అనీ, నేరస్తులకు శిక్షలు వేయడంలో కూడా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయనీ ఆగ్రహిస్తూ, అత్యున్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వెలిబుచ్చింది. పాలలో సైనేడ్ కలిసి అందరూ చనిపోయిన తర్వాత కళ్ళు తెరుస్తారా అంటూ తీవ్ర పదజాలంతో ప్రభుత్వాలను మందలించింది. కల్తీ చేసే నేరస్తులకు తీవ్ర శిక్షలు విధించే విధంగా చట్టాలను అతి త్వరగా సవరించాలని ప్రభుత్వాలకు సూచించింది. తగిన చట్ట పరమైన సవరణలు చేయాలనీ, దీనికోసం ప్రభుత్వ స్పందనకు నాలుగు వారాల గడువును సుప్రీం కోర్టు కేంద్రానికి ఇచ్చింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ఆహార భద్రత చట్టానికి తగిన సవరణలను ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని ఆశిస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం తెలియచేసింది.

## సుప్రీం కోర్ట్ న్యాయవాదులకు నిర్దేశాలు



ఇకపై లా పట్టా పుచ్చుకున్నవారు నేరుగా సుప్రీం కోర్టులో న్యాయ వాదులుగా బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోలేరు. దీనికి సుప్రీంకోర్టు కొన్ని నూతన నిబంధనలను నిర్దేశించింది. కింది స్థాయి కోర్ట్ లలో కనీసం రెండు సంవత్సరాలు, హై కోర్టులో కనీసం మూడు సంవత్సరాలు అనుభవం ఉండాలి. ఇది కొంత పదవీ విరమణ తర్వాత లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించే వారికి ప్రతిబంధకమే గాని, ఇలా తరువాత స్థాయిలో వృత్తిలోకి ప్రవేశించేవారికి వయసు నిబంధనలను పెట్టరాదని, యువ లాయర్ల కన్నా ఇలాంటి అనుభవజ్ఞులే ఎక్కువగా రాణిస్తున్నారని ప్రధాన మూర్తి జస్టిస్ హెచ్.ఎల్. దత్తు, జస్టిస్ ఏ.కే. సిక్రిలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. రాజ్యాంగంలో న్యాయవాద వృత్తి కి ఎటువంటి వయో నిబంధనలులేనందున, వివిధ రాష్ట్ర బార్ కౌన్సిళ్ళలో ఉన్న వివిధ నిబంధనలు సుప్రీం కోర్ట్ సమీక్షిస్తుంది. అన్నీ బార్ కౌన్సిళ్లలోను పేరు నమోదు చేసుకుని ప్రాక్టీస్ చేయని న్యాయవాదుల పేర్లను తొలగించడం, అనుభవానికి తగిన ప్రాధాన్యమివ్వడం వంటి చర్యలను కూడా చేపడతారు. అంటే కాదు, నమోదు చేసుకున్న న్యాయవాదులు ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి తమ పేర్లను సంబంధిత బార్ కౌన్సిల్లో నవీకరించుకుంటూ వుండాలి. ఈ మేరకు నవంబర్ 11వ తేదీన సుప్రీం కోర్ట్ ఆదేశాలను జారీ చేసింది.

*యోజన సంపాదకవర్గం*



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన క్రింద నరేంద్రమోదీ దత్తత తీసుకున్న గ్రామం ఏది?
(ఎ) పుట్టంరాజు కండ్రిగా (బి) ఫొండా గ్రామం
(సి) ఉద్వాగ్రామం (డి) జయాపురం
2. నేషనల్ ప్లెడ్జ్ (ప్రతిజ్ఞ) రాసినదెవరు?
(ఎ) పైడిమర్రి వెంకటసుబ్బారావు (నల్గొండ జిల్లా) (బి) దేవులపల్లి కృష్ణశాస్త్రి (సి) గురజాడ అప్పారావు (డి) శ్రీరంగం శ్రీనివాసరావు
3. రిచార్డ్ ఫ్లానగాన్ రాసిన పుస్తకాలేవి?
(ఎ) డెత్ ఆఫ్ ఏరివర్‌గైడ్ (1994) (బి) దిసౌండ్ ఆఫ్ వన్ హ్యాండ్ క్లాపింగ్ (1997)
(సి) వాంటంవీగ్ (2008) (డి) పైవన్నీ
4. వాఘా సరిహద్దు ఏదేశాల మధ్య ఉంది?
(ఎ) ఇండియా – పాకిస్తాన్ (బి) పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్థాన్ (సి) ఇండియా – బంగ్లాదేశ్
(డి) ఇండియా – చైనా
5. జాంజ్‌గిర్ థర్మల్ పవర్ స్టేషన్ ఏ రాష్ట్రంలో ఉంది?
(ఎ) జార్ఖండ్ (బి) చత్తీస్‌ఘడ్
(సి) మధ్యప్రదేశ్ (డి) రాజస్థాన్
6. కన్సాలిడేషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చ్ ఫర్ ఇన్నోవేషన్ & ఎక్సెలెన్స్ ఇన్ ఉమెన్ ఏ విభాగం వారి పథకం?
(ఎ) అంతరిక్ష విభాగం (బి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (సి) పరమాణుశక్తి విభాగం
(డి) ఇవేవికావు
7. వట్టికోట ఆళ్వార్ స్వామి (1915–1961) తెలంగాణాలో లైబ్రరీలు స్థాపించడానికి కృషిచేశారు? ఆయన ఎక్కడ జన్మించారు?
(ఎ) వరంగల్ జిల్లా (బి) కరీంనగర్ జిల్లా
(సి) ఎరుకు మాధవరం, నకిరేకల్ దగ్గర, నల్గొండ జిల్లా (డి) నిజామాబాద్ జిల్లా
8. మారిషస్ దేశానికి భారతీయులు తొలిసారిగా పనికోసం ఎప్పుడు వలస వెళ్లారు?
(ఎ) 1947 (బి) 1834
(సి) 1891 (డి) 1905
9. స్కార్పియన్ జలాంతర్గాములను ఏదేశం భారతదేశానికి సరఫరా చేస్తుంది?
(ఎ) యుఎస్ఎ (బి) ఫ్రాన్స్
(సి) ఇంగ్లాండ్ (డి) రష్యా
10. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల తగ్గించి, ప్రతి సంవత్సరం భూవాతావరణంలో ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గించాలని యుఎన్ఎఫ్‌సిసి యోచిస్తోంది?
(ఎ) $4^0$ సి (బి) $5^0$ సి (సి) 2 డిగ్రీల సెల్సియస్ (3.6 డిగ్రీల ఫారెన్‌హీట్) (డి) $6^0$సి
11. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) SONOR: సౌండ్ నావిగేషన్ & రేంజింగ్
(బి) LCD : లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లే
(సి) WWW : వరల్డ్ వైడ్ వెబ్ (డి) పైవన్నీ
12. చేపల ఉత్పత్తి పెంపకం గురించి ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్ ?
(ఎ) భారతదేశంలో 9.51 మిలియన్ టన్నుల చేపలు ఉత్పత్తి అవుతాయి. (ప్రతి సంవత్సరం)
(బి) భారతదేశంలో తలసరి వినియోగం 10కిలోలు ప్రతి ఏటా (సి) చేపలలో ప్రొటీన్లు, కాల్షియం, భాస్వరం, ఎ,డి,కె, బి3, బి12, & సి విటమిన్లు ఉంటాయి (డి) పైవన్నీ
13. చీపుళ్ళ మ్యూజియం ఎక్కడుంది?
(ఎ) ఆర్న – ఝుర్న జోధ్‌పూర్ దగ్గర, రాజస్థాన్
(బి) అస్సాం (సి) పశ్చిమబెంగాల్ (డి) బీహార్
14. 'పుష్కర్ సంత' వివరాలేవి?
(ఎ) ప్రతి సంవత్సరం కార్తీకపున్నమినాడు నిర్వహిస్తారు (బి) ఒంటెలు, గుర్రాలు అమ్ముతారు (సి) దేశ, విదేశస్థులు సందర్శిస్తారు (డి) పైవన్నీ
15. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గంలోని జయపురం గ్రామాన్ని సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన క్రింద దత్తత తీసుకుని ఎవరు అభివృద్ధి చేయదల్చుకున్నారు?
(ఎ) ఎం. వెంకయ్యనాయుడు (బి) నరేంద్రమోడి
(సి) సురేష్ ప్రభు (డి) మేనకాగాంధి
16. రోసెట్టా స్పేస్ క్రాఫ్ట్ నుండి పంపే ఫిలిలిలాండర్ ఏతోక చుక్కమీద దిగి, పరిశోధనలు చేస్తుంది?
(ఎ) షూమేకర్ తోకచుక్క
(బి) 67పి / ఛెర్యుమోవ్ – జెరాసిమెంకో
(సి) టర్టిల్ తోకచుక్క (డి) హేలీతోక చుక్క
17. టారస్ నక్షత్ర మండలం భూమికి ఎన్ని కాంతి సంవత్సరాల దూరంలో ఉంది?
(ఎ) 300 (బి) 200
(సి) సుమారు 450 (డి) 600
18. 25 సంవత్సరాల క్రితం (అనగా 11.11.1989), ఏ నగరంలో ఉన్న గోడను బ్రద్దలు కొట్టి తూర్పు జర్మనీ ప్రజలు దూసుకువచ్చారు?
(ఎ) మాస్కో (బి) బెర్లిన్ నగరం (జర్మనీ)
(సి) వార్సా (డి) లండన్
19. దయాయూ దీవులకు గల మరోపేరు ఏది?
(ఎ) సెన్‌కాకుదీవులు (జపాన్ వారు పిలిచే పేరు ఇది) (బి) లక్షద్వీపులు
(సి) నికోబార్‌దీవులు (డి) మినికాయ్‌దీవులు
20. యుఎన్ కన్వెన్షన్ ఆన్‌ది లా ఆఫ్ ది సీ (యుఎన్‌సిఎల్ఓఎస్) 1982 ప్రకారం ప్రతి దేశానికి ఎంత మేర ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ (ఇఇజడ్) ఇవ్వబడింది. (నాటికల్ మైళ్ళల్లో)?
(ఎ) 100 (బి) 200 (లేదా 300 కిమీ)
(సి) 50 (డి) 150
21. వన్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ వివరాలేవి?
(ఎ) 104 అంతస్థులు (బి) 3.9 బిలియన్ డాలర్లు ఖర్చు (సి) 541 మీటర్ల ఎత్తు
(డి) పైవన్నీ (న్యూయార్క్ నగరంలో నిర్మించారు)
22. ఢిల్లీ అసెంబ్లీ సీట్లు ఎన్ని?
(ఎ) 70 (బి) 67 (సి) 28 (డి) 27
23. 'ఫంబన్ ఛానల్' ఎక్కడ ఉంది?
(ఎ) ఇండోనేషియా (బి) రామేశ్వరం, తమిళనాడు మెయిన్‌లాండ్‌కి మధ్య
(సి) అండమాన్ & నికోబార్ దీవులు
(డి) ఇంగ్లాండ్ & ఫ్రాన్స్
24. 'ప్లేయింగ్ ఇట్స్ మై వే' పుస్తకం రాసిందెవరు?
(ఎ) గ్రెగ్ ఛాపెల్ (బి) సచిన్ టెండూల్కర్
(సి) కపిల్‌దేవ్ (డి) సునీల్ గవాస్కర్
25. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2014–15 కి సంబంధించినవి ఏవి కరెక్ట్? (రూ. లక్షల్లో)
(ఎ) గ్రాంట్స్ – ఇన్ – ఎయిడ్ : 10,443.60
(బి) ఎకనామిక్ సర్వీసెస్ : 26,37,972.03
(సి) సోషల్ సర్వీసెస్ : 31,77,484.86
(డి) పైవన్నీ (రెవెన్యూ ఎక్స్‌పెండిచర్)
26. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2014–15కి సంబంధించిన ఎకనామిక్ సర్వీసులకి కేటాయింపులు ఏవి కరెక్ట్? (రూ. లక్షల్లో)
(ఎ) వ్యవసాయ రంగం : 8,45, 761.06
(బి) రూరల్ డెవలప్‌మెంట్ : 8,41,734.29
(సి) ఎనర్జీ : 3,53,211.59 (డి) పైవన్నీ
27. ఇటీవల భారతదేశం ఏ దేశాల గ్రూప్‌తో ఫ్రీట్రేడ్ ఎగ్రిమెంట్ (ఎఫ్‌టిఎ) చేసుకోదల్చింది?
(ఎ) కస్టమ్స్ యూనియన్ ఆఫ్ బెలారస్, కజకిస్తాన్ & రష్యా (బి) చైనా
(సి) సౌదీ అరేబియా (డి) ఇరాక్
28. బిఎస్ఇ 30 షేర్ సెన్సిటివ్ ఇండెక్స్ తొలిసారిగా ఎంతకు చేరింది (నవంబరు 2014లో)?
(ఎ) 20000 మార్క్ (బి) 28000 మార్క్
(సి) 18000 మార్క్ (డి) 25000 మార్క్
29. బంగారం రేటు (10 గ్రాములు) రూ. 25,900కి పడిపోవటానికి ప్రధాన కారణం ఏమిటి?
(ఎ) యుఎస్ డాలర్ బలంపెరగడం
(బి) నగల వర్తకులు తమ కొనుగోలు పోస్ట్‌పోన్‌చేసుకోవడం(సి) రిటైలర్స్ తమ కొనుగోళ్ళువాయిదా వేసుకోవడం (డి) పైవన్నీ

30. ఇండియన్ సూపర్ లీగ్‌లో ఆడుతున్న ఫుట్‌బాల్ టీంలు ఏవి?
(ఎ) అథ్లెటికోడి కోల్‌కత : చెన్నయిన్ ఎఫ్‌సి, ఎఫ్‌సి గోవా (బి) ముంబయ్ సిటీ ఎఫ్‌సి, నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సి (సి) ఎఫ్‌సి పునెసిటి, ఢిల్లీడైన మోస్ ఎఫ్‌సి, కేరళ బ్లాస్టర్స్ ఎఫ్‌సి
(డి) పై 8 టీంలు

31. భారతదేశంలో ఉన్న 84 జనపనార మిల్లుల్లో 64 మిల్లులు పశ్చిమబెంగాల్‌లో ఉన్నవి. దాదాపు 7 మిల్లులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) ఆంధ్రప్రదేశ్ (బి) బీహార్
(సి) ఉత్తరప్రదేశ్ (డి) అస్సోం

32. పర్యావరణ పరిరక్షణకు పనికొచ్చే , భారతదేశ జనపనార పరిశ్రమ వివరాలేవి?
(ఎ) 40 లక్షల రైతులు జనపనార పంటమీద ఆధారపడి జీవిస్తున్నారు (బి) జనపనార మిల్లుల్లో 3.50లక్షల మంది పని చేస్తున్నారు ప్రతి ఏడాది (సి) ఈ పరిశ్రమ టర్నోవర్ రూ. 10,000 కోట్లు.ఇందులో రూ. 2,236 కోట్లు ఎగుమతుల రూపేణ సంపాదిస్తున్నాం (డి) పైవన్నీ

33. క్రిష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్‌ఎంబి) చైర్మన్ ఎవరు?
(ఎ) బ్రజేష్‌కుమార్ (బి) ఎ.బి. పాండ్య
(సి) ఉమాభారతి (డి) సిద్ధరామయ్య

34. యుఎన్ పీస్‌కీపింగ్ మిషన్‌లో ఏదేశం సైనికులు అధికంగా ఉన్నారు?
(ఎ) పాకిస్తాన్ (బి) ఇండియా
(సి) బంగ్లాదేశ్ (డి) ఇవేవికావు

35. ఏదేశంలో "గూగుల్ టాక్స్' (పన్ను) విధించారు?
(ఎ) యుఎస్‌ఎ (బి) స్పెయిన్
(సి) రష్యా (డి) ఈజిప్ట్

36. జిఎస్‌ఎల్‌వి మార్క్ –3 వివరాలేవి?
(ఎ) 4500 – 5000 కిలోల బరువున్న ఉపగ్రహాలు ఇది మోసుకుపోగలదు
(బి) మానవ రహిత 'క్రూ' మాడ్యూల్‌గా పరీక్షకు పనికొస్తుంది (సి) భవిష్యత్తులో మానవ యాత్రకు పనికొస్తుంది (డి) పైవన్నీ

37. రిఛార్డ్ పాన గాన్ రచించిన పుస్తకం ఏది?
(ఎ) దినారోరోడ్ టుది డీప్ నార్త్
(బి) చాణక్యరిటర్న్
(సి) వెన్‌గాడ్ ఈజ్ ఎట్రావెలర్ (డి) అప్రెంటిస్

38. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) నేషనల్ యూనిటి రోజు : అక్టోబర్ 31
(బి) నేషనల్ ఇంటిగ్రేషన్ డే : నవంబరు 19
(సి) నేషనల్ ఛిల్డ్రన్స్‌డే : నవంబర్ 14
(డి) పైవన్నీ

39. కొస్లాండా ప్లాంటేషన్, బదుల్లా జిల్లా ఏదేశంలో ఉంది?
(ఎ) నైజీరియా (బి) శ్రీలంక
(సి) చైనా (డి) మలేషియా

40. బ్యాంక్ ఆఫ్ జపాన్, గవర్నర్ ఎవరు?
(ఎ) షింజో అబే (బి) హరుహికోకురోడా
(సి) జియాంగ్‌కిం (డి) క్రిష్టినా లగాడే

41. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ETF : ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్
(బి) REIT : రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్
(సి) PSB : పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్ (డి) పైవన్నీ

42. ఏప్రిల్ 2014– సెప్టెంబర్ 2014 మధ్య కాలంలో భారతదేశ ఫిస్కల్ డెఫిసిట్ ఎంత?
(ఎ) 4.39 (బి) 2.39
(సి) 5.39 (డి) 6.39

43. సెప్టెంబర్ 2014లో భారతదేశ 'కోర్‌సెక్టార్ వృద్ధిరేటు ఎంత?
(ఎ) 1.9శాతం (బి) 9శాతం
(సి) 5.8శాతం (డి) 4శాతం

44. గోవా నూతన ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) ఫ్రాన్సిస్ డిసౌజా (బి) లక్ష్మీకాంత్ పర్సేకర్
(సి) దేవగౌడ (డి) కుమారస్వామిగౌడ

45. భారత పాడి పరిశ్రమకి సంబంధించినవి ఏది కరెక్ట్?
(ఎ) పాల ఉత్పత్తి 137 మిలియన్ టన్నులు
(బి) తలసరి పాల వినియోగం : 300గ్రాములు
(సి) దేశవాళీ ఆవుల రక్షణకోసం 2014–15 బడ్జెట్‌లో కేటాయించిన ధనం : రూ. 500కోట్లు
(డి) పైవన్నీ

46. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రికన్స్టిట్యూషన్ కోసం నియమించిన కమిటి చైర్మన్ ఎవరు?
(ఎ) సుభాష్ చంద్ర గార్గ్ (బి) శాంతకుమార్
(సి) శంకర్‌బారువా (డి)రాఛార్డ్ రాహుల్ వర్మ

47. తెక్కడిలేక్ ఎక్కడుంది?
(ఎ) కేరళ (బి) గోవా
(సి) ఉత్తరప్రదేశ్ (డి) జమ్ము & కాశ్మీర్

48. ఏ దేశాల వారిని "ఐరన్ ఫ్రెండ్స్" అంటారు?
(ఎ) చైనా & పాకిస్తాన్ (బి) రష్యా & పాకిస్తాన్
(సి) రష్యా & చైనా (డి) జర్మనీ & ఫ్రాన్స్

49. సిల్క్ రోడ్ ప్లాన్ కోసం, చైనా ఎంత మంజూరు చేసింది? (బిలియన్ యుఎస్ డాలర్లలో)?
(ఎ) 20 (బి) 40 (సి) 30 (డి) 60

50. మెరైన్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్ (ఎంఎస్సీ) సర్టిఫికెట్ పొందిన తొలి సరస్సు ఏది?
(ఎ) మల్లార్ లేక్ (బి) అష్టముడి సరస్సు, కేరళ
(సి) ధాల్ లేక్ (డి) చిల్కా లేక్

51. 2014లో పంకజ్ అద్వానీ గెల్చిన టైటిల్ ఏది?
(ఎ) వరల్డ్ స్నూకర్ & వరల్డ్ టీంబిలియర్డ్స్
(బి) వరల్డ్ బిలియర్డ్స్ (150 పాయింట్స్ ఆఫ్ యుపి) (సి) వరల్డ్ బిలియర్డ్స్ (టైం పార్మాట్)
(డి) పైవన్నీ

52. 'అంబ్రెల్లా (గొడుగు) ఉద్యమం' ఎక్కడ వచ్చింది?
(ఎ) ఈజిప్ట్ (బి) హాంకాంగ్
(సి) అల్జీరియా (డి) యెమెన్

53. దులీప్ ట్రోఫీ ఏ క్రీడలో ఇస్తారు?
(ఎ) టెన్నిస్ (బి) క్రికెట్
(సి) బాట్మింటన్ (డి) షటిల్

54. క్రీడలలో నిషేధించిన ఔషధాలేవి?
(ఎ) నోరాండ్రోస్టెరోన్ (బి) బోల్డెనన్ (సి) నోరెటి కొలనోలోన్ & స్టానో జోలోల్ (డి) పైవన్నీ

55. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) రాజస్థాన్ రాష్ట్ర చెట్టు : ఖేజ్రి
(బి) రాజస్థాన్ రాష్ట్ర జంతువు : ఒంటె
(సి) భారత జాతీయ పక్షి : నెమలి (డి) పైవన్నీ

56. 'క్రయోస్ఫియర్' అధ్యయనం దేన్ని గురించి?
(ఎ) హిమాలయ పర్వతాలలోని గ్లేషియర్ల గురించి (బి) ఇనుము (సి) వజ్రాలు (డి) బొగ్గు

57. కాకతీయులు నిర్మించిన లక్నవరం చెరువు ఎక్కడ ఉంది?
(ఎ) ఖమ్మం
(బి) వరంగల్ జిల్లా గోవిందరావుపేట మండలం
(సి) నిజామాబాద్ (డి) కరీంనగర్

58. నిర్భయ్ క్షిపణి వివరాలేవి?
(ఎ) లాంగ్ రేంజ్ సబ్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి
(బి) 1000 కి.మీ. దూరం ఒక గంట 10 నిమిషాల్లో ప్రయాణించగలదు. (సి) దీని ప్రయోగంలో గగన్ వాడారు (డి) పైవన్నీ

59. శాంతాక్లాస్ ఎక్కడ ఉంటారు. ఇటీవల అక్కడకు వెళ్ళి భారత రాష్ట్రపతి దర్శించుకున్నాడాయనను?
(ఎ) లండన్ (బి) రోవానీమి నగరం(ఫిన్లాండ్)
(సి) పారిస్ (డి) మాడ్రిడ్

60. IRNSS - 1 C వివరాలేవి?
(ఎ)PSLV - C26 రాకెట్ ద్వారా అంతరిక్షం లోకి పంపించారు (బి) 1,425 కిలో గ్రాములు బరువు (సి) ట్రక్ డ్రైవర్లనుండి జలాంతర్గాముల వరకు, క్షిపణుల నుండి యుద్ధ టాంకుల వరకు అవి ఉన్నచోటలను గుర్తించగలదు (డి) పైవన్నీ

61. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) మహారాష్ట్ర ః దేవేంద్రపట్నవీస్
(బి) హర్యానా : మనోహరలాల్ కత్తర్
(సి) గుజరాత్ : ఆనందిబెన్ పటేల్
(డి) పైవన్నీ (రాష్ట్రాలు : ముఖ్యమంత్రులు)

62. అరవింద్ సుబ్రమణియన్ నూతన పదవి ఏది?
(ఎ) చీఫ్‌ఎకనామిక్ అడ్వయిజర్ కేంద్రప్రభుత్వం
(బి) నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్
(సి) డిఫెన్స్ అడ్వయిజర్
(డి) ప్లానింగ్ కమిషన్ సభ్యుడు

63. కార్మికరంగ సౌకర్యం కోసం నరేంద్రమోడి చేపట్టిన కార్యక్రమాలు ఏవి?
(ఎ) శ్రమ సువిధపోర్టల్
(బి) రాండం ఇన్‌స్పెక్షన్ స్కీం,
(సి) అప్రెంటిస్ ప్రోత్సాహన్ యోజన : రీవాంప్‌డ్ రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన
(డి) పైవన్నీ

64. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శ్రమేవ జయతే కార్యక్రమం దేనికోసం?
(ఎ) కార్మికుల గౌరవం కోసం
(బి) పారిశుధ్యంకోసం
(సి) ఎగుమతులకోసం
(డి) దిగుమతులకోసం

65. వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఇటీవల ఎవరికిచ్చారు?
(ఎ) సంజయరాజారాం
(బి) నార్మన్ ఇ. బోర్లాగ్
(సి) ఎం.ఎస్. స్వామినాథన్
(డి) వర్గీస్‌కురియన్

66. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) మనోహర్ పరికర్ : రక్షణశాఖమంత్రి
(బి) సురేష్ ప్రభు : రైల్వే శాఖమంత్రి
(సి) జె.పి. నడ్డ : హెల్త్ & ఫ్యామిలి వెల్ఫేర్ మంత్రి (డి) పైవన్నీ

67. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మొత్తం మంత్రుల సంఖ్య ఎంత?
(ఎ) 45 (బి) 66 (సి) 24 (డి) 35

68. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) డి.బి. సదానంద గౌడ : లా & జస్టిస్
(బి) డా. హర్షవర్ధన్ : సైన్స్ & టెక్నాలజీ
(సి) చౌధరీ బీరేంద్ర సింగ్ : రూరల్ డెవలప్ మెంట్స్, పంచాయితీరాజ్,శానిటేషన్ (డి) పైవన్నీ

69. అగ్ని – 2 వివరాలేమిటి?
(ఎ) దీని ఫుల్ స్ట్రైక్ రేంజ్ 2000 కి.మీ.
(బి) 20 మీటర్ల పొడవున్న అగ్ని -2, 600 కి.మీ. ఎత్తుకి ఎగిరి, 14 నిమిషాలలో లక్ష్యాన్ని ఛేదించగలదు (సి) దీన్ని ఒడిషా నుండి ప్రయోగించారు (డి) పైవన్నీ

70. ఆసియా – పసిఫిక్ ఎకనామిక్ కాన్ఫరెన్స్ (ఎపిఇసి) ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) మనిలా (బి) బీజింగ్, చైనా
(సి) సింగపూర్ (డి) జకార్తా

71. చైనా – రష్యా గ్యాస్ ఒప్పందం ప్రకారం (బిలియన్ క్యూబిక్ మీటర్లలో) ?రష్యాదేశం నుండి చైనాకు మొదటి సంవత్సరంలో ఎంత గ్యాస్ సరఫరా అవుతుంది?
(ఎ) 20 (బి) 30 (సి) 10 (డి) 40

72. జపాన్ – రష్యా మధ్యగల ప్రధాన విభేదాలేవి?
(ఎ) తూర్పు చైనా దీవులలోగల డైయాయు దీవులు (బి) జపాన్ ప్రధాని "యుసుకుని ష్రైన్" దర్శించరాదని, చైనా చెప్పడం (సి) చైనావారి మాటల ప్రకారం జపాన్ వెనక్కి తిరిగి ఒక్కసారి చరిత్రను జ్ఞప్తికి తెచ్చుకోవాలి (డి) పైవన్నీ

73. NBFCల నెట్ ఓన్డ్ ఫండ్ (NOF) ను ఎప్పటిలోగా రూ. 25 లక్షల నుండి రూ. 2 కోట్లకు పెంచాలని ఆర్‌బిఐ ఇటీవల తెలిపింది?
(ఎ) 2018 (బి) 2017
(సి) 2019 (డి) 2020

74. ఆర్‌బిఐ ప్రకటనల ప్రకారంNBFCలకు సంబంధించి ఏది కరెక్ట్?
(ఎ) బంగారు నగలపై అప్పిచ్చే NBFCలు తమ టైర్–1 క్యాపిటల్ 12శాతం ఉంచాలి
(బి) డిపాజిట్ & నాన్ డిపాజిట్ టేకింగ్ NBFC లు, తమ CRAR 15శాతం ఉండాలి (టైర్ –1 క్యాపిటల్ 7.5శాతంతో కలిపి)
(సి) : సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ (డి) పైవన్నీ

75. 'గీతాంజలి : సాంగ్ ఆఫ్ రింగ్స్' (రవీంద్రనాథ్ ఠాగూర్) ఏ కాలానిది?
(ఎ) నవంబర్ 1912 (బి) ఆగస్టు 1910
(సి) 1849 (డి) 1907

76. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు వేయడం తప్పనిసరి అని ఏ రాష్ట్ర శాసనసభ సవరణ బిల్లు 2009, ఆమోదించింది?
(ఎ) మహారాష్ట్ర (బి) గుజరాత్
(సి) గోవా (డి) రాజస్థాన్

77. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఈస్ట్ ఏషియా సమ్మిట్ & ఆసియాన్ – ఇండియా (బి) జి–20 : బ్రిస్‌బేన్, ఆస్ట్రేలియా
(సి) పసిఫిక్ నేషన్స్ సమ్మిట్ : ఫిజి
(డి) పైవన్నీ (2014 సమావేశాలు)

78. ఎవర్ని 'కోల్‌నాయక్' అని సంబోధిస్తున్నారు?
(ఎ) మన్‌సరాజ్ గంగారాం అహిర్ (కేంద్ర ప్రభుత్వ ఉప హోంమంత్రి) (బి)ప్రకాష్ జవదేకర్
(సి) జె.పి. నడ్డ (డి) చేధరీ బీరేంద్రసింగ్

79. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) దేశంలో ఉన్న విమానాశ్రయాలు : 132
(బి) డొమెస్టిక్ విమానాశ్రయాలు : 46
(సి) అంతర్జాతీయ విమానాశ్రయాలు : 15 (ఎఎఐ నిర్వహించేవి)
(డి) పైవన్నీ (భారతదేశ విమానాశ్రయాలు)

80. భారతీయ జ్ఞానపీఠ్ (1965) అవార్డ్ తొలిసారిగా అందుకున్నదెవరు?
(ఎ) వి. పుట్టప్ప (బి) జి. శంకరకురుప్
(సి) విష్ణుడే (డి) సచ్చిదానందరాత్రే

81. దాదాసాహెబ్ ఫాల్కే (1969) అవార్డ్ తొలిసారి అందుకున్నదెవరు?
(ఎ) దేవికా రాణి రోరిచ్ (బి) బి.ఎన్. సర్కార్
(సి) పంకాజ్ మల్లిక్ (డి) బి.ఎన్. రెడ్డి

82. 1957 నుండి ప్రతిఏటా రామన్ మెగసెసే అవార్డులు ఏ దేశంలో ఇస్తున్నారు?
(ఎ) జపాన్ (బి) ఫిలిప్పైన్స్
(సి) దక్షిణకొరియా (డి) ఉత్తర కొరియా

83. 1954లో ప్రారంభించిన భారత రత్న అవార్డు ఈ క్రిందివారిలో ఎవరికిచ్చారు?
(ఎ) సి. రాజగోపాలాచారి
(బి) ఎస్. రాధాక్రిష్ణన్
(సి) సి.వి. రామన్ (డి) పై అందరూ

84. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు భారతరత్న ఏ సంవత్సరంలో ప్రదానం చేశారు?
(ఎ) 1991(బి) 1992 (సి) 1997 (డి) 1983

85. 1200 సంవత్సరాల ప్రాచీన ఈజిప్ట్ చరిత్రను తెలియచేసేవి ఏవి?
(ఎ) పిరమిడ్లు (బి) ఈఫిల్ టవర్
(సి) స్టాట్యూ ఆఫ్ లిబర్టీ (డి) ఇవేవికావు

86. 1789 – 97 మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు ఎవరు?
(ఎ) రిచార్డ్ నిక్సన్ (బి) జార్జ్ వాషింగ్‌టన్
(సి) అబ్రహాంలింకన్ (డి) జిమ్మికార్టర్

87. చైనాలో ప్రసిద్దిగాంచిన క్రీడ ఏది?
(ఎ) టేబుల్ టెన్నిస్ (బి) బేస్‌బాల్
(సి) హాకీ (డి) జూడో

88. లాన్ టెన్నిస్‌లో వాడే పదాలు ఏవి?
(ఎ) డ్యూస్ (బి) బ్యాక్‌హాండ్
(సి) టైబ్రేక్ (డి) పైవన్నీ

89. బ్రహ్మోస్ మిని (బ్రహ్మోస్–ఎం) వివరాలేవి?
(ఎ) బరువు : 1.5 టన్నులు
(బి) దీన్ని నేవి, ఎయిర్‌ఫోర్స్ వాడుతుంది
(సి) ఏప్రిల్ – మే 2015 నాటికి తయారవుతుంది (డి) పైవన్నీ

90. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) GSAT-6 : ఎస్ – బాండ్ (బి) GSAT-16 : 3000 కిలోల బరువు (సి) GSAT-15 (2015లో), GSAT-18: (2015లో) GSAT-17 : (2016లో) (డి) పైవన్నీ (ISRO ఉపగ్రహాలు)

91. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) హాఫ్ గర్ల్‌ఫ్రెండ్ : ఛేతన్ భగత్
(బి) డిజర్ట్ గాడ్ : విల్బర్‌స్మిత్
(సి) దిఫాల్ట్ ఇన్ అవర్‌స్టార్స్ : జాన్‌గ్రీన్
(డి) పైవన్నీ

92. గంగోత్రి గ్లేషియర్ వివరాలేవి?
(ఎ) 7100 ఎత్తులో ఉంది . 30.2 కి.మి. పొడవు, 0.5 – 2.5 కి.వెడల్పు (బి) దీన్నించి భగీరధినది ఆవిర్భవిస్తుంది. (సి) రక్తవరణ్, ఛతురంగి, ఛేలు : ఇవి ఉప – హిమానీనదాలు, గంగోత్రికి (డి) పైవన్నీ

93. ఫ్రాజైల్ 5 నుండి ఏ దేశం, బయటకు వచ్చిందని IMF తెలిపింది?
(ఎ) ఇండియా (బి) బ్రెజిల్
(సి) దక్షిణాఫ్రికా (డి) చైనా

94. నిలోఫర్ సైక్లోన్ ఇటీవల ఏ సముద్రంలో వచ్చింది?
(ఎ) అరేబియా సముద్రం (బి) బంగాళాఖాతం
(సి) పసిఫిక్ మహాసముద్రం
(డి) అట్లాంటిక్ మహా సముద్రం

95. 'కాంప్ లెదర్ నెక్' ఏ దేశంలో ఎక్కడుంది?
(ఎ) నేపాల్ (బి) ఆఫ్ఘనిస్తాన్
(సి) శ్రీలంక (డి) చైనా

**జవాబులు (డిసెంబరు 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 25 – డి | 49 – బి | 73 – బి |
| 2 – ఎ | 26 – డి | 50 – బి | 74 – డి |
| 3 – డి | 27 – ఎ | 51 – డి | 75 – ఎ |
| 4 – ఎ | 28 – బి | 52 – బి | 76 – బి |
| 5 – బి | 29 – డి | 53 – బి | 77 – డి |
| 6 – బి | 30 – డి | 54 – డి | 78 – ఎ |
| 7 – సి | 31 – ఎ | 55 – డి | 79 – డి |
| 8 – బి | 32 – డి | 56 – ఎ | 80 – బి |
| 9 – బి | 33 – బి | 57 – బి | 81 – ఎ |
| 10 – సి | 34 – బి | 58 – డి | 82 – బి |
| 11 – డి | 35 – బి | 59 – బి | 83 – డి |
| 12 – డి | 36 – డి | 60 – డి | 84 – ఎ |
| 13 – ఎ | 37 – ఎ | 61 – డి | 85 – ఎ |
| 14 – డి | 38 – డి | 62 – ఎ | 86 – బి |
| 15 – బి | 39 – బి | 63 – డి | 87– ఎ |
| 16 – బి | 40 – బి | 64 – ఎ | 88 – డి |
| 17 – సి | 41 – డి | 65 – ఎ | 89 – డి |
| 18 – బి | 42 – ఎ | 66 – డి | 90 – డి |
| 19 – ఎ | 43 – ఎ | 67 – బి | 91 – డి |
| 20 – బి | 44 – బి | 68 – డి | 92 – డి |
| 21 – డి | 45 – డి | 69 – డి | 93 – ఎ |
| 22 – ఎ | 46 – బి | 70 – బి | 94 – ఎ |
| 23 – బి | 47 – ఎ | 71 – బి | 95 – బి |
| 24 – బి | 48 – ఎ | 72 – డి | |

# విచ్ఛేదక ఆవిష్కరణ - సమీప సంభావ్యత

**ఉపోద్ఘాతం**

సాంకేతిక వ్యవస్థ పరిణామక్రమంలో విచ్ఛేదక ఆవిష్కరణల ప్రాధాన్యతను, ఈచిన్న వ్యాసంలో ప్రస్తావిస్తాను.

"విచ్ఛేదక ఆవిష్కరణ' అంటే ఏమిటి? ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వస్తువులనే కొత్త ఉత్పత్తుల అవసరంలేకుండా చిన్న చిన్న మార్పుల ద్వారా తక్కువ ధరలకు అందుబాటులోకి తేవడం. క్రిస్టన్‌సేన్ పేర్కొన్న పరిమిత విచ్ఛేదకత అంటే ఇదే, ఉన్నత వర్గ వినియోగదారులజోలికి పోనవసరంలేనిది ఇది. సాధారణంగా ఈ విచ్ఛేదక ఆవిష్కరణలు సాంకేతిక పరంగా సూటిగా ఉంటాయి. ఆయా ఉత్పత్తుల బహిర్‌అవయవాల నిర్మాణతలను క్రోడీకరించగా ఏర్పడినవై ఉంటాయి. ఇవి వీటి మాతృక (పూర్వపు ఉత్పత్తులు)లకంటే సాదాసీదాగా ఉంటాయి, చౌకగా అందచేయబడతాయి. అప్పటికే మార్కెట్‌లో ఉన్న వస్తుసముదాయంకంటే మరిన్ని విశిష్ఠధర్మాలు, లక్షణాలతో ఇవి మారుమూలలల నుంచి ప్రధానమార్కెట్‌రంగంలోకి వ్యాపిస్తాయి. (క్రిస్టేన్‌సేన్ 1997-15).

భారత ఔషధ తయారీ రంగంలోని సాధారణ ఔషధాలు (జెనరిక్ డ్రగ్స్)ల అభివృద్ధి ఈ విచ్ఛేదక ఆవిష్కరణకు ప్రముఖ ఉదాహరణ. రివర్స్ ఇంజనీరింగ్ విధానంలో, నూతన ఉత్పత్తి లేదా ఆవిష్కరణ కాకుండా ఉండి, ప్రారంభంలో పేటెంట్ చట్టాల రక్షణ పొందుతూ ఉన్నాయి. డబ్ల్యుటిఓ అనంతరం భారతపేటెంట్ చట్టాలు ట్రిప్స్‌తో ఏకీభవించాయి. సాధారణ 20 సంవత్సరాల పేటెంట్ భద్రతను దాటి సాధారణ ఔషధాలు ఈ విచ్ఛేదక ఆవిష్కరణ విధానంలో ఉత్పత్తి అవుతున్నాయి. అంతర్జాతీయంగా చిన్న మధ్య తరగతి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇవి తయారువుతున్నాయి. రోజు రోజుకీ పెరిగిపోతున్న వైద్య ఖర్చులను అదుపుచేసే దిశగా తొలుత పరిమిత ఆదాయ వర్గాలతో ప్రారంభమై క్రమంగా అధికాదాయ వర్గాలను కూడా అవరించాయి.

ఫలితంగా మారుమూల మార్కెట్‌లో ప్రారంభమై క్రమంగా ఈ సాధారణ ఔషధాలు అధికాదాయ దేశాలకూ వ్యాపించాయి. అమెరికాలోని 40శాతం జెనరిక్ ఔషధాలు భారతదేశంలోని కంపెనీల నుంచి దిగుమతి చేసుకున్నవే. భారతదేశంలోని ఈ 'విచ్ఛేదక ఆవిష్కరణ' విధాన ఫలితంగా ఒక అమెరికా కంపెనీ మన దేశంతో ఇందుకు సంబంధించి ఒక ఒప్పందం కుదుర్చుకుంది అంటే దీని ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు. సదరు మూల ఔషధానికి పేటెంటు భద్రత కొనసాగుతుండగానే ఈ ఒప్పందం జరగడం విశేషం. ఈ ఔషధం హెపటైటిస్- సి కోసం తయారవుతుంది కాబట్టి అభివృద్ధి చెందుతున్న దేశాలలో దీని ఆవశ్యకతను అర్థం చేసుకోవచ్చు. ఈ ఒప్పందం ఫలితంగా ఈ ఔషధం (మాత్ర) ఖరీదు అధికాదాయ దేశాలలో వెయ్యిడాలర్లుండగా, అల్పాదాయ దేశాలలో కేవలం ఒక్క డాలరు మాత్రమే. ఈ అల్పాదాయ దేశాలలో ఈ ఔషధాల విక్రయం ద్వారా తక్కువ లాభాలు వస్తున్నప్పటికీ సదరు ఒప్పందంకుదుర్చుకోవడం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా ఆ అమెరికా కంపెనీకి అధికాదాయ దేశాలలో అధిక లాభాలు, అల్పాదాయ దేశాలలో తక్కువ లాభాలు వస్తాయి.

సాధారణ ఔషధాలు (జెనరిక్ డ్రగ్స్), ఈ విచ్ఛేదక ఆవిష్కరణ విధానానికి ఉత్తమ ఉదాహణలు. ఇవి నూతన ఉత్పత్తులు కావు. నూతన విధానాలు, మార్కెట్‌లో పేరు పొందిన ఉత్పత్తుల్నే కొద్ది కొద్ది మార్పులు చేసి, తిరిగి ఉత్పత్తి చేస్తారు. ఇతర రంగాలు కూడా ఈ విధానాన్ని

**దేవనాథన్,** ప్రొఫెసర్ -ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ.

ఆచరిస్తాయి. ఇటీవలి మనదేశం గర్వించదగిన మార్స్‌మిషన్ ప్రపంచంలోని ఇతర అధికాదాయ దేశాలకంటే చౌకగా విజయవంతం కావడానికి కారణం కేవలం సైంటిస్టులు, ఇంజనీర్లేకాదు, అక్కడ ఒక ప్రధాన అంశం ఇమిడిఉంది. అదేమంటే మార్స్ ఆర్బిట్‌లోకి మంగళ్‌యాన్‌ను తీసుకొని వెళ్ళేరాకెట్ పరిమాణాన్ని కుదించడం. అమెరికా, రష్యా, చైనాల అంతటి శక్తివంతమైన రాకెట్లు ఇంకా మన వద్ద లేవు. అందుకని ఐఎస్ఆర్ఓ ఏం చేసిందంటే, అత్యంత శక్తివంతమైన రాకెట్‌ను ఉత్పత్తి చేసే శక్తిని సరిసమానమైన శక్తిని ఉత్పత్తి చేసేవిధంగా మార్చి, భూకక్ష్యలో వేగాన్ని పెంచగలిగారు. వేరొక సందర్భంలో జిఇ- హెల్త్‌కేర్ సిఇఓ, టెర్రీ బ్రెసమ్ అన్నట్లుగా అవరోధాలు చౌక ఆవిష్కరణలకు మూలాలు" (గోవిందరాజన్ - 2014) గ్రామీణ భారతంలోని విద్యుత్తు కొరత, ధూళిపూరిత వాతావరణం అనే అవరోధాలు చెన్నై ఐఐటి వారు ఎటిఎంను తిరిగి డిజైన్ చేయడానికి పురికొల్పాయి. ఈ ఎటిఎంలో కరెన్సీ నోట్లు స్ప్రింగ్ ద్వారా కాకుండా, గురుత్వాకర్షణ ద్వారా నింపబడతాయి. ఇందువలన 95శాతం విద్యుత్తు ఆదా అవుతూ, ఎయిర్ కండిషనింగ్ అవసరం కూడా ఉండదు. ఇలాంటి ఆవిష్కరణలను సాంకేతిక విజ్ఞాన పరిధిలో ఉంచలేము. ఇవి పరిణామ క్రమంలో మన ఆవిష్కరణల సామర్థ్యాన్ని ఇనుమడింపచేస్తాయి.

**భారత అన్వేషణ విధానాలు**

వర్థమాన సాంకేతిక పద్ధతుల్ని, సాంకేతిక ఆవిష్కరణలు విస్తృతపరుస్తాయి. ఇలాంటి వాటిని స్టంట్ కాఫ్‌మాన్ అన్నట్లుగా సమీప సంభవాలుగా పిలవవచ్చు. (2000-45) ఆయన ఆపద బంధాల్ని జీవశాస్త్ర సందర్భంలో ఇలా నిర్వచించారు. మాలుక్యులార్ స్పైస్ అనేవి అస్థిత్వమున్న వాటికి ఒక ప్రతి చర్య దూరంలో ఉంటాయి తప్ప వాటికి అస్థిత్వముండదు (2004-45).

అర్థశాస్త్ర పరిభాషలో అస్థిత్వమున్నది. ఒక సాంకేతిక సూత్రాల సమాహారం. అయితే మరో సమాహారం కూడా ఉంటుంది. అది వర్తమాన విజ్ఞానంతో ముడిపడిఉంటుంది కానీ, దానికి అస్థిత్వ ముండదు. విజ్ఞానం, సాంకేతికతల సంబంధాన్ని జ్యోయల్ మాకీస్ ఇలా వివరిస్తారు. ఉపయుక్తమైన విజ్ఞానం నుంచి గ్రహించి (ఓమెగా), సాధ్యమైన సాంకేతిక సాధనలుగా మార్చుకునే (ఎల్ఎఎంబిడిఎ) ది సాంకేతికత యొక్క పరిణామ క్రమంలో కేంద్ర బిందువుగా ఉండాలి.

అయితే ఈ సాధ్యమైన సాంకేతిక సాధనాలతోపాటు, మరో ప్రక్క వాస్తవంగా అస్థిత్వం కలిగిన సాంకేతిక సాధనాలుంటాయి. దానిని సిగ్మాగా పిలుద్దాం. సాధ్యమైన సాంకేతిక పద్ధతుల నుండి వాస్తవ సాంకేతిక పద్ధతులను తీసివేయగా (ఎల్ఎఎండిఎ - సిగ్మా = ఎపిసిలాన్) పైన కాఫ్‌మెన్ పేర్కొన్న సమీప సంభవాలు ఏర్పడతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సాధ్యమైన సాంకేతిక పద్ధతులనే సమీపసంభవాలుగా మనం నిర్వచించవచ్చు. వాటికి అస్థిత్వముండదు. అదే వాస్తవానికి ఈ సాధ్యమైన సాంకేతిక పద్ధతులకు, ఉపయుక్త విజ్ఞానం అవరోధంగా ఉంటుంది. అయితే ఈ అసలైన సాంకేతిక పద్ధతులు, సాధ్యమైన సాంకేతిక పద్ధతులులేని లోటును పూరించజాలవు. ఫలితంగా ప్రస్తుతమున్న విజ్ఞాన స్థాయిని కలుపుకుంటూ ఆర్థిక వ్యవస్థ సమీప సంభవాల మయంగా రూపాంతరం చెందుతుంది.

ఇంతకీ వీటిని నియంత్రించే నిర్ణయించే అంశం ఏది? అదే రెండంచెల దృఢసంకల్పం మొదటిది ఆ సాంకేతిక నిపుణుడు అతని సంస్థ రెండవది మార్కెట్‌లో వారి వృద్ధిని పట్టును నిర్ణయించే స్థాయి.

అంటే, వాస్తవంగా ఉన్న సమీపసంభవం గా మారడం అనేది యాదృచ్ఛికంగా జరిగిపోదు. ఆవిష్కర్తల నిర్ణయాలు అవకాశాలు అవసరాలను అవగాహనచేసుకోవడం, తదితరాలు కారణాలు. అది ఆయా సందర్భాలపై ఆధారపడి ఉంటుంది. ఇది మార్కెట్‌కీ మార్కెట్‌కీ మారుతుంది. అత్యధిక విలువగల మార్కెట్‌లో వస్తువు ధర ప్రధానం కాదు. ఆ వస్తువులో ఉన్న వివిధ లక్షణాలు ప్రధానం. అత్యల్ప విలువగల మార్కెట్‌లోమాత్రం ఆ లక్షణాలకంటే ధర ముఖ్యం. వివిధ మార్కెట్ రంగాలు అత్యధిక విలువగలవి అత్యల్పవిలువగలవి) పరిణామక్రమంలో ఫిట్‌నెస్ ల్యాండ్‌స్కేప్‌లో భాగాలే ఫలితంగా, విశిష్టలక్షణాలుగాని, సాంకేతిక పద్ధతులు గాని ఒక ఫిట్‌నెస్ ల్యాండ్‌స్కేప్‌కి ఎంపిక కాకపోతే మరొక ఫిట్‌నెస్ ల్యాండ్‌స్కేప్‌కి ఎంపిక అవుతాయి.

ఈ విధంగా సమీపసంభావ్యత అనేది, వివిధ మార్కెట్ రంగాలకు వివిధ రకాలుగా అనుసంధింపబడుతుంది. ఓఇసిడి మార్కెట్‌కి డిజైన్ అంతగా అవసరంలేదు. ఉదాహరణకు రిఫ్రిజిరేటర్ కరెంటు లేనపుడు కూడా పని చేస్తే, అది గ్రామీణ భారత, గ్రామీణా ఫ్రికాల 'ఫిట్‌నెస్ ల్యాండ్‌స్కేప్' లో అత్యావశ్యకం. ఈ యోగ్యతా బేధాల వలన తెలిసేదేమంటే, వివిధ రకాల మార్కెట్ విభాగాలను ఆశ్రయించి ఉన్న సంస్థలు వివిధ రకాల సమీప సంభావ్యాలను ఆచరిస్తాయి. ఉత్పత్తి వ్యయాన్ని కుదించుకోవడానికి, ఉత్పత్తులకు అధిక విలువను రాబట్టుకోవడానికి ఈ సమీప సంభావ్యతా విధానాన్ని ఆశ్రయిస్తారు. అత్యధిక విలువగల మార్కెట్‌ను ఆశ్రయించి ఉన్న సంస్థలు తమ ఉత్పత్తికి మరిన్ని ఫ్యూచర్స్ జోడిస్తాయి. చైనాకు చెందిన (జ్గియోమీ)కి భారతదేశానికి చెందిన మొబైల్ కీ అమెరికాకు చెందిన ఆపిల్‌కి స్మార్ట్ ఫోన్‌ల తయారీలో ఈ వ్యత్యాసం ఉంది.

**ఆవిష్కరణ - వినియోగదారుని పాత్ర**

అధిక సంఖ్యలో వినియోగదారులతో ఉత్పత్తిదారుల దగ్గరి సంభాషణాసంబంధాలు ఆవిష్కరణకు అత్యావశ్యకం. ఈ అధిక సంఖ్యాక వినియోగదారులు వ్యక్తులే కావచ్చు. ఉదాహరణకు మౌంటైన్ బైక్‌లను విడేవారు రకరకాల లక్షణాలు, ఫ్యూచర్స్ ఉన్న బైక్‌లను, మైదానాలను ఆశిస్తారు. ఉదాహరణకు చిప్‌లను తయారు చేసే ఇంటెల్ కంపెనీవారు తరచు మైక్రోసాఫ్ట్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పాదకులతోపాటు వివిధ కంప్యూటర్ తయారీదారులతోనూ నిత్యసంబంధాలు కలిగి ఉంటారు.

*తరువాయి 35వ పేజీలో...*

# విదేశీ రిటైల్ పెట్టుబడులు అభివృద్ధికి ఆటంకమా?

భారత దేశంలో రిటైల్ మార్కెట్ మొత్తం స్థూల దేశీయోత్పత్తిలో 14-15 శాతం వాటా కలిగిఉన్నది. ఇది దేశీయంగానే కాదు, విదేశీయులకు కూడా ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గంగా కూడా ఉన్నది. మన దేశం సంస్కరణలలో భాగంగా, 2012వ సంవత్సరంలో రిటైల్ మార్కెట్లో నూరు శాతం విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచింది. అయితే కేవలం ఒక బ్రాండ్‌కు మాత్రమే ఈ సరళీకరణను పరిమితం చేసింది. అదికూడా, 30 శాతం స్వదేశీ ఉత్పత్తులు ఉండాలనే నిబంధనతో! త్వరలోనే మరొక సవరణలో ప్రభుత్వం ఒకటి కంటే ఎక్కువ బ్రాండ్ ఉత్పత్తులను అమ్మడానికి విదేశీ సంస్థలకు అనుమతిని ఇచ్చింది, అయితే వారి ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడులు51 శాతం మించరాదని విధించింది. అంతేకాకుండా, విదేశీ సంస్థలు కనీసం 100 మిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలనీ, అందునా 50 శాతం గోదాములు, నిల్వ ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ వంటి వ్యవస్థాపనా రంగంలో పెట్టాలనీ నిర్దేశించారు.

వర్తమాన సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన నూతన పార్టీ ఈ నిబంధనలను మరింత సవరిస్తూ, మరిన్ని విదేశీ పెట్టుబడులను స్వాగతించింది కానీ, మల్టీ బ్రాండ్ రిటైల్ రంగంలో మాత్రం విదేశీ పెట్టుబడులను నిషేధించింది. దేశీయంగా చిన్న చిన్న కిరాణా వర్తకుల జీవనోపాధి దెబ్బతింటుందని ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనితో రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులపై దేశవ్యాప్త చర్చ మరింత వూపు అందుకుంది. ఫలితంగా 2010-12 సంవత్సరాలలో కేవలం 10.6 శాతంగా ఉన్న విదేశీ పెట్టుబడులు 2015 నాటికి 18.8 శాతంగా (750-850 బిలియన్ డాలర్లు) పెరుగుతాయని అంచనా! మనదేశంలో రిటైల్ రంగం సంఘటితంగాను, అసంఘటితంగానూ కూడా ఉన్నది. చిల్లర కిరాణా వర్తకులు అసంఘటిత రంగంలోకి వస్తే, సూపర్ మార్కెట్లు, హైపర్ మార్కెట్లు, డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, వంటివన్నీ సంఘటిత రంగంలోకి వస్తాయి. అయితే ఈ సంఘటిత వర్గం మొత్తం రిటైల్ మార్కెట్లో కేవలం 08 శాతంగా మాత్రమే ఉన్నది. ఇదే 2020 నాటికి, (డెల్లోయిట్ వారి 2013వ సంవత్సరపు వార్షిక నివేదిక ప్రకారం), 20 శాతానికి చేరవచ్చు. దేశంలోని మొత్తం రిటైల్ అమ్మకాలలో ఆహార సంబంధ రిటైల్ అమ్మకాలు 63 శాతమని అంచనా! దీని వాటా స్థూల దేశీయ ఉత్పత్తి (GDP)లో 14 శాతం. మొత్తం దేశీయ ఉపాధి కల్పనలో 07 శాతం. దేశంలోని కుటుంబాలు సగటున 48 శాతం ఆదాయాన్ని ఆహారంపై ఖర్చుపెడతారని అంచనా. ఇది ప్రపంచంలోనే అత్యధిక శాతం. దీనిలోనూ అధిక శాతం చిన్న చిన్న దుకాణాల నుండే కొనుగోళ్ళు చేస్తారు.

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ చట్టం 1991 ప్రకారం, రైతులు తమఉత్పత్తులను ఆధీకృత వర్తకులకు లేదా, మధ్యవర్తులకు మాత్రమే అమ్మాలి కానీ నేరుగా వినియోగదారులకు కాదు. నేడు ఈ మధ్యవర్తులే మార్కెట్లో ధరలు పెరగడానికి మూల కారణం. ప్రభుత్వ పన్నులకు తోడు, అంతర్ రాష్ట్ర రవాణా ఛార్జీలు, ఏజెంట్ల కమీషన్, అన్నీ కలిసి వినియోగదారుని తలకు మించిన భారమవుతున్నాయి. ఈ విధానంలో చివరకు మధ్య దళారులు లాభం పొందుతుంటే, ఉత్పత్తిదారులూ, వినియోగదారులూ దోపిడీకి గురవుతున్నారు. ఈ విధంగా ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడాన్ని నియంత్రించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం, పళ్ళు, కూరగాయలను ఈ చట్టం పరిధి నుండి మినహాయించమని అన్నీ రాష్ట్రాలనూ కోరింది. విదేశీ సంస్థల ద్వారా స్వతంత్రంగా నిర్వహిస్తున్న షాపులు తమ సరఫరాలను నియంత్రించగలిగాయి, మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి రైతులకు అధిక ధరలను గిట్టుబాటు చేయగలిగాయి. బహుళ జాతి రిటైల్ వర్తకులు దేశంలోని సరఫరా విధానాన్ని మరింత మెరుగు పరచగలరు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని రిటైల్ రంగం సాధారణంగా అధిక శాతం మధ్య తరగతి వారితో ఉండటం వల్ల నగరాలలోని పెద్ద సూపర్ మార్కెట్లు ప్రధాన ఆకర్షణ అయ్యాయి.

**లీనా అజిత్ కౌశల్,** అధ్యాపకురాలు, లాన్‌కాస్టర్ యూనివర్సిటీ. e-mail : leenakaushal123@gmail.com

అయితే ఎంత చేసినా, ఈ మల్టీ బ్రాండ్ దుకాణాలు, విదేశీ వ్యాపారులు దేశీయ కిరాణా వర్తకులను అధిగమించడం అంతా సులభం కాదు. ఎందుకంటే మెజారిటీ జనాభాకు ఆదాయాలు తక్కువ, దగ్గరలోని పెద్ద సూపర్ మార్కెట్లను చేరడానికి తగిన రవాణా సదుపాయాలు కూడా తక్కువ, కొనుగోలు చేసిన పదార్థాలను నిల్వ చేసుకునే కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు కూడా ఇళ్ళలో తక్కువ. ఎవరో చెప్పినట్లు భారత దేశం అంటేనే అధికంగా పేదవాళ్ళు, అదే సమయంలో ధనికులు కూడా ఉన్న సమాజం. కనుక దేశీయ చిల్లర వర్తకులకు, అదే సమయంలో ఖరీదైన విదేశీ సూపర్ మార్కెట్లకు కూడా మన సమాజంలో చోటు ఉన్నది.

**రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులపై చర్చ**

ముందే చెప్పుకున్నట్లు నూతన ప్రభుత్వం మల్టీ బ్రాండ్ రిటైల్ రంగంలో విదేశీ పెట్టుబడులను అనుమతించకపోయినప్పటికీ, షరతులతో కూడిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం సరళీకరణ మార్గంలో అత్యంత ప్రధానమైన విధాన నిర్ణయం. అయితే ఇలా విదేశీ పెట్టుబడులను అనుమతించడం దేశీయ చిన్న చిల్లర కిరాణా వర్తకుల జీవనోపాధిని దెబ్బతీస్తుందనే ప్రభుత్వ భయం ఆధారం లేనిదని నా అభిప్రాయం. ఎందుకంటే, దేశీయ వ్యవసాయ రంగంలో నైపుణ్యం పెరగడానికి ఇలాంటి విదేశీ సంస్థలే దోహదం చేస్తున్నాయి కదా! అంతేకాదు, కొంచం ఎక్కువ ఆదాయం ఉన్న ప్రజలకు అధిక ప్రయోజనాలను కలిగిస్తున్నాయి. పైగా, మొదటే చెప్పుకున్నట్లు మన రిటైల్ రంగం సంఘటితము, అసంఘటితమూ కూడా! ఈ ద్వంధత ప్రతి కోణంలోనూ ఉన్నది. ఎవరి పరిధి వారిది. మరొక వాదన ఏమంటే, ఈ రిటైల్ రంగంలో విదేశీ ప్రమేయం వలన ఆధునిక సాగు పద్ధతులు మన రైతులకు తెలుస్తాయి.

**కిరాణా వర్తకులకు FDI ప్రతికూలమనేది అర్థంలేని భయం**

ఆర్థిక అభివృద్ధిలో FDIల పాత్ర పై అనేక అధ్యయనాలు, సర్వేలూ జరిగాయి. అయితే మనదేశం వంటి దేశంలో FDIలు పేదరిక నిర్మూలనకు ఎలా తోడ్పడుతాయో పరిశీలించాల్సి ఉన్నది. చిన్న చిన్న కిరాణావర్తకుల దుకాణాలపై సూపర్ మార్కెట్ల ప్రభావాన్ని వివరిస్తూ అనేక వాదనలు ఉన్నాయి. ఆధునిక విదేశీ సూపర్ మార్కెట్ల వల్ల పెద్ద దేశీయ మార్కెట్లకు హాని కానీ, చిన్న కిరాణాదుకాణాలకు అనుకూలమే అనే వాదన కూడా ఉన్నది. భారీ స్థాయి లో ఉండే సూపర్ మార్కెట్లు సాధారణంగా నగరాల పొలిమేరలలో ఉంటాయి. నగరాల మధ్యలో అవసరమైన స్థలం దొరకకపోవటం, అధిక కిరాయి వంటి ఎన్నో కారణాలు దీనికున్నాయి. అంటే కాదు, చిన్న తరహా కుటుంబాలు, పేదవారు తమకు కావలసిన రోజూవారీపచారీ, కూరగాయలకు మరింత డబ్బు ఖర్చుపెట్టి దూరంగా ఉన్న సూపర్ మార్కెట్లకు వెళ్ళలేరు, వెళ్లరు కూడా. భారతదేశంలో మధ్యతరగతి వారే ఎక్కువ అయినప్పటికీ, దేశ జనాభాలో వారి సంఖ్య 30 శాతానికి మించి లేదు. పైగా, 21.9 శాతం మంది (ప్రణాళికా సంఘం అంచనా 2012) పేదరికపు రేఖకు దిగువన జీవిస్తున్నారు. కనుక, సంఘటిత, అసంఘటిత రిటైల్ వర్తకులు భవిష్యత్తులో కూడా ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. మన దేశంలో కిరాణా షాపులు ఎక్కువ శాతం ఒక కుటుంబ జీవనోపాధిగా కుటుంబ సభ్యులే తక్కువ పెట్టుబడితో నడుపుతున్నవి ఉన్నాయి. ఇలాంటి షాపులు నిర్ణీత ప్రాంతంలో ఉన్న కొన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉన్నాయి. అరువు బేరాలు, కొన్న వస్తువులను తిరిగి వాపసు ఇవ్వడము వంటివి ఇక్కడ సాధారణం. సమాజంలోని అట్టడుగు స్థాయిలోని కుటుంబాలు చిన్న చిన్న పరిమాణాలలో రోజూ సరుకులు కొంటూ వుంటారు. వారికి అధిక మొత్తంలో అంటే కనీసం నెలకు సరిపడా సరుకులు కొనడానికి తగినంత డబ్బు ఉండదు, ఇంట్లో నిలవ చేసుకునే సౌకర్యం కూడా ఉండదు. ఇది మన సమాజ ప్రాథమిక లక్షణాలలో ఒకటి. ఇది బహుశా సమీప భవిష్యత్తులో మరకపోవచ్చు. మన సమాజంలో ఇంకా ఉమ్మడి కుటుంబాలు ఉన్నాయి. కుటుంబ పెద్దగా సాధారణంగా వయసులో పెద్దవారు, పదవీ విరమణ చేసినవారు ఉంటారు. వీరు సమ వయస్కులతో ఏ రోడ్ మొదట్లోనో, ఒక దుకాణం వద్దనో రోజువారీ కొనుగోళ్ల పేరుతో వచ్చి పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ పొద్దు గడుపుతుంటారు. వీరికోసం ఇలాంటి చిన్న దుకాణాలు సరుకులను హోం డెలివరీ కూడా చేస్తుంటాయి.

**రిటైలింగ్‌లో FDIలు రైతుల సామర్థ్యానికి పరీక్ష**

మన దేశంలో రిటైల్ రంగం పై FDIల ప్రభావాన్ని గురించిన చర్చలో ఎక్కువ భాగం చిల్లర కిరాణా వర్తకుల మనుగడ గురించే. మనం ముందు చెప్పుకున్నట్లుగా, ఇది అసలు విషయమే కాదు. అయితే చిన్న రైతుల అభ్యున్నతికి ఈ విదేశీ సంస్థలు ఏ విధంగా తోడ్పడుతాయన్నదే అసలు ప్రాధాన్యం. ఇప్పటికే ఈ బడుగు రైతులను ప్రభుత్వాల విధానాలు, మధ్య దళారులు, వాతావరణ ప్రతికూల పరిస్థితులు వంటివి పరీక్షిస్తున్నాయి. ఏ సమయంలోనూ వారికి గిట్టుబాటైన ధర రావటంలేదనే విషయం తెలిసిందే. అదేవిధంగా, బహుళ జాతి సంస్థలు ప్రధానంగా లాభాలపైననే దృష్టి పెడతాయనే విషయమూ తెలిసిందే. సామాజిక బాధ్యత వాళ్ళకు అంతగా పట్టదు. అయితే తమ లాభార్జనలో భాగంగా కొంతమేరకు ప్రజా సంక్షేమంపైన వారు దృష్టి పెట్టవలసి వస్తుంది. ఎక్కువ మంది ప్రజలు ఏ ఉత్పత్తులనైతే కోరతారో వాటిని ప్రోత్సహించడానికి ఇలాంటి బహుళ జాతి సంస్థలు సహజంగానే ముందుకు వస్తాయి. ఇప్పటికే మనదేశంలో హిందూస్తాన్ లీవర్, పెప్సికో వంటి బహుళ జాతి సంస్థలు, ప్రజలతోనూ, రైతులతోనూ సన్నిహితంగా ఉంటూ, వుభయతారకంగావర్తిస్తున్నాయి.

**ముగింపు**

మొత్తం మీద భారీ స్థాయిలోని బహుళ జాతి సంస్థలు దేశీయ రిటైల్ మార్కెట్‌లో చిన్న కిరాణా వర్తకుల నోటి ముందు అన్నాన్ని లాగేస్తాయన్నా వాదన భ్రమ మాత్రమే అని తేలింది. భారతీయ మార్కెట్ ద్వంద్వ రూపాన్ని సంతరించుకున్నది. దేని మనుగడ దానిదే! అయితే ఇలాంటి విదేశీ సంస్థల వల్ల మనకు నూతన సాంకేతికత ప్రయోజనం కలుగుతుందనేది, ఈ వ్యాస సారాంశం. ■

ప్రత్యేక వ్యాసం

# కాలం చెల్లిన చట్టాలు - ప్రవాస భారతీయులకు ఓ చిక్కు ప్రశ్న

**పరిచయం:**

మహాత్మగాంధీ భారత దేశానికి తిరిగి వచ్చి 2015 నాటికి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2015 జనవరి 9 తేదిన ఆహ్మదాబాద్ లో ప్రవాసీ భారతీయ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్వదేశంలో గొప్పగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు హాజరయ్యేలా ఏర్పాటు చేస్తున్నారు. **న్యూయార్క్ లోని యూఎస్ మాడిసన్ స్క్వేర్ స్టేడియంలో జరిగిన భారీ సభలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ పీఐఓ, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా పథకాలను కింద పర్సన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ (పీఐఓ) కార్డు హోల్డర్లకు సులభతరమైన శాశ్వత భారతీయ వీసాలను జారీ చేస్తామని అన్నారు.** ప్రధాని ఇచ్చిన హామీ మేరకు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్, పోలీసులకు రిపోర్టింగ్ చేయడం లాంటి అంశాలను మినహాయిస్తూ కేంద్ర హోంశాఖ సెప్టెంబర్ 30 తేదిన ఒక నోటిఫికేషన్‌ను జారీచేసింది. ఈ నిర్ణయం ఇప్పటికిప్పుడు కొంత ఊరట కలిగించినా, విధానాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో వేచిచూడాల్సిందే. ఈ నిర్ణయం స్వాగతించదగిన పరిణామమైనప్పటికీ ప్రవాస భారతీయులకు స్వదేశంలోని సమాజ, కుటుంబ సంబంధిత భారతీయ చట్టాలు ఏమేరకు వెసులుబాటును కలిగిస్తాయోననే విషయాన్ని రానున్న రోజుల్లో పరిశీలించాల్సిందే. వేగంగా అభివృద్ధి, మార్పులు చోటు చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో సమాజిక పరిస్థితులకు లోబడి ఉన్న స్వదేశీ చట్టాలు మాతృభూమికి రప్పించడానికి ప్రవాసభారతీయులపై ప్రభావం చూపుతాయనే అంశాన్ని బేరీజు వేయాల్సిందే. ప్రవాస భారతీయుల అవసరాలకు తగినట్టుగా భారతీయ చట్టాలు ఏవిధంగా ఉపయోగపడుతాయో అనే అంశంపై ఓ నివేదికను రూపొందించాల్సి ఉంటుంది.

**ప్రవాస భారతీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో 2,19,09,875 మంది ప్రవాస భారతీయులు స్థిరపడినట్టు తెలుస్తోంది.** అయితే వారి వాస్తవ సంఖ్య 30 మిలియన్లు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. విదేశాల్లో స్థిరపడిన ఎన్నారైలందరూ భారత జాతీయతను కలిగి ఉంటారనే విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ప్రవాస భారతీయులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఒక భౌగోళిక చట్టాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇమ్మిగ్రేషన్, జాతీయత, వివాహాలు, విడాకులు, బలవంతపు వివాహాలు, దంపతుల మధ్య పిల్లల సంరక్షణ, భార్య భరణం, వైవాహిక సంబంధిత ఆస్తుల పంపకాలు, అంతర్ దేశాల మధ్య దత్తత, భారతీయ ఆస్తుల వారసత్వం, సర్రోగసి సౌకర్యం లాంటి అంశాలు విదేశాల్లో, స్వదేశంలో ఉండే కుటుంబాల మధ్య సంబంధాలకు మార్గం వేస్తున్నాయి. చట్టాల్లో మార్పులు, భారతీయ చట్టాల్లో సవరణలపై అవగాహన లేకపోవడం వలన విదేశీ కోర్టులకు, అంతర్జాతీయ న్యాయవాదులకు అనేక సమస్యలు ఎదురువుతున్నాయి. విదేశీ చట్టాల వర్తింపు, విదేశీ కోర్టుల తీర్పు వ్యాలిడిటీ, భారతీయ కోర్టుల తీర్పుల తర్వాత తలెత్తే పర్యవసాన సమస్యలను అర్థం చేసుకోవడానికి, వివరణ కోసం నిపుణుల అభిప్రాయం తప్పనిసరవుతోంది. విదేశీ పౌరసత్వం, జాతీయత, ప్రవాస భారతీయులకు సంబంధించిన చట్టాలన్నీ దశాబ్దకాలం క్రితం రూపొందించిన చట్టాలే. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడం అనేక సమస్యలను సృష్టిస్తున్నది. ఎప్పుడో రూపొందించిన చట్టాలను కాలానుగుణంగా సవరించకపోవడం, మార్పులు చేయకపోవడంతో అంతర్జాతీయ స్థాయిలో తలెత్తే కుటుంబ సమస్యలకు

**అనీల్ మల్హోత్ర,** సలహాదారుడు, పంజాబ్ ప్రభుత్వం. e-mail : anilmalhotra1960@gmail.com

సరియైన పరిష్కారం చూపలేకపోతున్నాయి. న్యాయపరిధిలో విభేదాల కారణంగా సమస్యలకు పరిష్కారం చూపకపోగా, రెట్టింపు సమస్యలకు దారి తీయడవే కాకుండా కుటుంబాలు వేరుకావడానికి కారణమవుతున్నాయి. ఇలాంటి అంశాలన్ని పూర్తిగా వైఫల్యాలే అని చెప్పవచ్చు.

**నేపథ్యం**

ఓ వ్యక్తి యొక్క పౌరసత్వాన్ని గుర్తించే డాక్యుమెంట్ పాస్‌పోర్ట్. స్వేచ్ఛగా విదేశాలకు ప్రయాణించడానికి ఉపయోగపడుతుంది. అవసరమైన సమాచారాన్ని అందించిన తర్వాత ఆయా వ్యక్తులకు జాతీయతను ధ్రువీకరిస్తూ అధికారిక సంస్థలు పాస్‌పోర్ట్‌ను జారీ చేస్తాయి. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పాస్‌పోర్ట్ యాక్ట్ 1967 ప్రకారం పాస్‌పోర్ట్ ను జప్తు చేసుకోవడం, ఉపసంహరించు కోవడం, రద్దు చేసే అధికారం ఉంది. సత్వంత్ సింగ్ సాహ్నీ వర్సెస్ ఏపీఓ, న్యూఢిల్లీ, (ఆల్ ఇండియా రిపోర్టర్ 1967 సుప్రీంకోర్టు, 1836) మరియు మేనకాగాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, (ఆల్ ఇండియా రిపోర్టర్ 1978 సుప్రీం కోర్టు 597) కేసుల్లో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వ్యక్తిగత స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించడమనే కారణంతో సుప్రీంకోర్టు పాస్‌పోర్టును రద్దు చేసింది. అలాగే ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా పాస్‌పోర్ట్‌ను దుర్వినియోగపరిచకూడదని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టం చేసింది.

**వివాదాలు**

బ్రిటీష్ పాలనలో ఏర్పాటైన ఇండియన్ రైల్వే నెట్ వర్క్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి, 1849 నుంచి 1942 మధ్య కాలంలో గ్రేట్ బ్రిటన్‌లోని బ్రిటీష్ ప్రభుత్వం రూపొందించిన చేసిన 38 శాసనాలపై ఇప్పటికీ చర్చ కొనసాగుతునే ఉంది. పురాతన చట్టాలను తొలగించడానికి భారత ప్రభుత్వాలు ఓ ప్రక్రియను చేపట్టాయి. భారత ప్రభుత్వాల వ్యూహాల్లో చిక్కుకుని అప్పుడప్పుడు వెలుగు చూసే చట్టాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. భారత పార్లమెంట్ ది పాస్‌పోర్ట్ యాక్ట్ 1967, ది సిటిజన్‌షిప్ యాక్ట్ 1955, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా 2005 చట్టాలను ఏర్పాటు చేసినప్పటికీ, వివిధ ప్రయోజనాల కోసం మనం ఇంకా ది పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్ టూ ఇండియా) యాక్ట్ 1920, ది రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్ 1939, ది ఫారినర్స్ యాక్ట్ 1946 పైనే ఆధారపడుతున్నాము. వలస పాలనలో రూపొందించిన పురాతన చట్టాలు సహజ న్యాయం, అభిప్రాయాలు పరిమితంగా ఉంటడం, మధ్యవర్తిత్వం, కిరాతక చట్టాలు నేటి ప్రమాణాలకు అనుగుణంగా లేవనేది వాస్తవం. ఇలాంటి అంశాలకు ప్రభావవంతమైన శాసనాత్మక చట్టాలను తీసుకురావడంలో విఫలమవుతునే ఉన్నాం.

**సమగ్రచట్టం**

పాస్‌పోర్ట్‌లు, ట్రావెల్ డాక్యుమెంట్స్ జారీకి రూపొందించబడిన ఓ సమగ్రమైన చట్టం ది పాస్‌పోర్ట్ యాక్ట్, 1967. చట్ట వ్యతిరేక కేసులో చిక్కుకున్న, జరిమానా విధించబడిన బాధితుల హక్కుల అప్పీలు, పాస్‌పోర్టుల జప్తు, ఉపసంహరణ తదితర అంశాలను ఈ చట్టం పర్యవేక్షిస్తుంది. అమలులో ఉన్న పాస్‌పోర్ట్ యాక్ట్, 1920, ది ఫారినర్స్ యాక్ట్, 1946లను అనుకరిస్తూ ప్రజాస్వామ్య దేశాల చట్టాలు, శాసనాలకు విరుద్ధంగా వ్యవహరించే, బహిష్కరించే వారి విషయంలో న్యాయ నిబంధనలను పాటించని వారిని భారత దేశం నుంచి బహిష్కరించడమే కాకుండా, న్యాయసమీక్షకు వీలుండేలా ఈ చట్టానికి అపరిమితమైన శక్తి ఉంటుంది. భారత రాజ్యాంగ ప్రసాదించిన వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినందుకు, గృహ నిర్బంధం, అరెస్ట్, ఏకాంతవాస శిక్ష విధించే శక్తి ఈ చట్టానికి ఉన్నాయి.

**భారత పౌరసత్వాన్ని నిర్ణయించడం, స్వీకరించడమనే ప్రధాన అంశాలను ది సిటిజెన్‌షిప్‌యాక్ట్ 1955 నిర్ణయిస్తుంది. ఎవరైనా భారతీయ పౌరుడు ఉద్దేశ పూర్వకంగా ఇతర దేశ పౌరసత్వం తీసుకుంటే భారత పౌరుడి హోదాను రద్దు చేయవచ్చని ఈ చట్టంలోని సెక్షన్ 9 చెబుతుంది.** విదేశీ పౌరసత్వం స్వీకరిస్తే భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని స్పష్టమైన నిబంధనను సిటిజన్ షిప్ యాక్ట్ సెక్షన్ 9 లో పొందుపరిచారు. సిటిజన్‌షిప్ యాక్ట్ కింద ఉండే అధికారాలను అమలు చేయడానికి, ఉద్దేశాలను చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం సిటిజెన్ షిప్ రూల్స్ 2009ని రూపొందించింది. భారతీయ పౌరుడు ఇతర దేశ పౌరసత్వాన్ని ఎప్పుడు, ఎక్కడ స్వీకరించారా లేదా అనే విషయాన్నిపరిశీలించే అధికారాన్ని కేంద్రప్రభుత్వం ఈ చట్టంలోని 40వ నిబంధనలో వెల్లడించింది. ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి షెడ్యూల్ 3 లో నిర్దేశించిన విధంగా నియమాలను సంతృప్తి పరిచారా అనే అంశాలను కూడా పరిశీలిస్తుంది.

**సిటిజెన్ షిప్ రూల్స్, షెడ్యూల్ 3లో పొందుపరిచిన ప్రధాన నిబంధనలు కింద ఇవ్వడమైనవి:**

1. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం భారత పౌరుడు స్వచ్ఛంధంగా విదేశీ పౌరసత్వాన్ని స్వీకరించాడా, లేక స్వీకరించలేదా అనే విషయాన్ని నిర్దేశించిన గడువులోపల రుజువు చేసుకోవాల్సి ఉంటుంది. విదేశీ పౌరసత్వాన్ని అతను స్వచ్ఛంధంగా స్వీకరించారా అనే విషయాన్ని రుజువు చేసుకునే బాధ్యత కూడా ఆ వ్యక్తిపైనే ఉంటుంది.
2. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరించిన భారతీయుడికి సంబంధించిన అంశంలో తలెత్తే ప్రశ్నలకు కొన్ని మార్గ దర్శకాలను నిర్దేశించింది. అలాంటి పరిస్థితుల్లో ఆదేశ రాయబార కార్యాలయం, లేదా ప్రభుత్వం, లేదా ఎదైనా చట్టం, ఏదైనా సమాచారాన్ని లేదా పొందు పరిచిన నియమావళిని అనుసరించాలి.
3. భారతీయ పౌరుడు విదేశీ పౌరస్వత్వం తీసుకున్న తర్వాతే ఆ దేశ ప్రభుత్వం నుంచి పాస్‌పోర్ట్ తీసుకున్నట్టు ధ్రువీకరించే తేదీని రుజువు పరుచుకోవాల్సి ఉంటుంది.

## సుప్రీం కోర్టు రూపొందించిన చట్టం

ది సిటిజన్‌షిప్ యాక్ట్, 1955 సెక్షన్ 9(2) లో ప్రత్యేక అధికారాలను కేంద్రప్రభుత్వం పొందుపరిచింది. స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం స్వీకరించడం ద్వారా భారత పౌరసత్వాన్ని కోల్పోయిన సందర్భంలో తలెత్తే సమస్యల విచారణ కోసం ఆ వ్యక్తి పునర్విచారణ పరిధిని ది సిటిజన్ షిప్, 1956 రూల్ 30లో పేర్కొంది. **పైన చెప్పిన చట్టం ప్రకారం సెక్షన్ 9 (2) కింద ఇతర దేశంలో ఏ వ్యక్తైన పాస్‌పోర్ట్ పొందినట్టు రుజువైనట్లయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుని ఉంటే తప్ప దేశ బహిష్కరణ, విచారణను కొనసాగించడానికి వీలవుతుంది.** సెక్షన్ 9(2) ప్రకారం కేంద్ర ప్రభుత్వం విచారణ చేపడితే అది క్వాసీ జుడిషియల్ ఎంక్వైరీ అంటారు. ఈ కింద తెలిపే కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను వెల్లడిస్తోంది. I. స్టేట్ ఆఫ్ ఏ.పీ వర్సెస్ అబ్దుల్ ఖాదర్ (ఏఐఆర్ 1961 ఎస్ సీ 1467), II. గవర్నమెంట్ ఆఫ్ ఏపీ వర్సెస్ సయ్యద్ ఎండీ (ఏఐఆర్ 1962 ఎస్ సీ 1778), III. స్టేట్ ఆఫ్ యూ.పీ వర్సెస్ రహమతుల్లా (ఏఐఆర్ 1971 ఎస్ సీ 1382). ఈ ప్రాసెస్ తో చట్టంలో జాతీయతకు అత్యంత ప్రాధాన్యత కలిగిఉందని స్పష్టంగా అర్థమవుతోంది.

## కొత్త కేటగిరిలు

పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ (9), భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 9 కింద నిషేధానికి గురి కావచ్చనే కారణంతో ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాల్లో 30 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు ద్వంద్వ పౌరసత్వంపై రాజీ పడ్డారు. పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (పీఐఓ), ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కేటగిరీలలో వ్యక్తులు పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ కోటాలో పరిమితమైన బెనిఫిట్ పొందుతున్నారు. ప్రస్తుతం పీఐఓ, ఓసీఐలు పరిమితమైన బెనిఫిట్స్ పొందుతున్నారు.. లేనియెడల వీసా, రిజిస్ట్రేషన్, ఆంక్షలు, అనుమతులు లేకుండా భారత్‌లో నివాస హక్కును పొందేవారు. ఏడేళ్లకు తగ్గకుండా భారత్‌లో నివసించే వ్యక్తులు, భారత్‌లో జన్మించిన తల్లితండ్రుల పిల్లలు, భారత దేశంలో నివాసితులు, భారత్‌లోపుట్టిన వారు, భారత రాజ్యాంగము ఆర్టికల్ 5 కింద పౌరులుగానే పరిగణనలోకి వస్తారు. కావున భారతీయ చట్టాల వివరణ ప్రకారం సహజసిద్ధంగా లభించే హక్కు ద్వారా భారతీయుడనే అభిప్రాయం స్పష్టమవుతోంది.

## జాతీయత నిర్ధారణ

జాతీయత నిర్ధారించడంలో ఉత్పన్నమయ్యే ప్రశ్నలు అనేక వివాదాలకు తావిస్తున్నాయి. **ఒకవేళ ఓ విదేశీయుడు ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో జాతీయతను కలిగి ఉన్నా లేదా విదేశీయుడి జాతీయత ఆపాదించడానికి అనిశ్చితి ఏర్పడితే, అలాంటి సమయంలో ఎక్కువగా ఏ దేశంతో సన్నిహితంగా ఉంటాడో ఆ దేశపు జాతీయుడిగా పరిగణించాలని 1946 చట్టం చెబుతోంది.** విదేశీయుడి జాతీయత అంశంలో ఉత్పన్నమయ్యే ప్రశ్నల నిర్ధారణకు ఎలాంటి న్యాయ ప్రక్రియ, లేదా ఫోరమ్ ఏర్పాటు చేయకుండా భారత్ నుంచి బహిష్కరించడం, పంపించి వేయరాదనీ లేదా ఎలాంటి హోదా, హక్కును ఇవ్వకూడదని 1920, 1946 చట్టాలు వెల్లడిస్తున్నాయి. జాతీయతను నిర్ధారించడానికి ట్రిబ్యునల్స్ ఏర్పాటు జరగలేదు. ఏదిఏమైనప్పటికి, ప్రస్తుతం సిటిజెన్ షిప్ యాక్ట్, 1955, సిటిజెన్‌షిప్ రూల్స్ 2009 వివరించేదేమిటంటే, ఇతర దేశపు పౌరసత్వంను ఎప్పుడు, ఎక్కడ, ఎన్నడూ అనే ప్రశ్నలు ఏమైనా ఉత్పన్నమైతే అప్పుడు కేంద్ర ప్రభుత్వం అలాంటి ప్రశ్నలపై నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో పౌరస్వత్వం కలిగిన వ్యక్తి పట్టుబడితే, అతన్ని దేశ బహిష్కరణ, లేదా బలవంతంగా పంపడానికి ముందు క్వాసీ జుడిషియల్ విచారణ చేపట్టి అతని పౌరస్వత్వాన్ని రద్దు చేయాలా వద్దా అని కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండాలని సుప్రీం కోర్టు కొన్ని నిబంధనల్ని విధించింది. విదేశీ పాస్ పోర్ట్ ద్వారా అతని విదేశీయుడిగా గుర్తించలేము. అయితే ప్రాథమిక హక్కు ద్వారా సక్రమించే జాతీయతను బట్టి ఓ వ్యక్తిని విదేశీయుడిగా గుర్తించడానికి వీలు ఉంటుంది. జాతీయత నిర్ధారించడానికి సమాజిక న్యాయం, వ్యక్తి స్వేచ్ఛ, అంశాలను భారత పార్లమెంట్ పరిగణనలోకి తీసుకుంటోంది.

## చర్చించదగిన అంశం

ప్రస్తుత పరిస్థితుల్లో విదేశాల్లో నివసించే భారతీయులు పీఐఓ, ఓసీఐల హోదాకు అర్హులు. ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందనే ఉద్దేశంతో మాతృదేశానికి చేరువకావాలని భావించిన యెడల విదేశీయుడిగా వలస దేశాలు నిర్దేశించిన 1920, 1946 చట్టాలను అనుసరించకుండా అప్పీల్ చేయడానికి అవకాశం ఉంటుంది. ది సిటిజన్‌షిప్ యాక్ట్, 1955ను అత్యంత సామరస్యపూర్వకంగా రూపొందించారు. **ప్రస్తుత పరిస్థితుల్లో పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన భారత్ నుంచి బహిష్కరించడానికి అవకాశం ముండదు.** 1946లో ఉన్న పరిస్థితులను బట్టి భారత దేశంలోకి విదేశీయుల ప్రవేశాన్ని నియంత్రించే విధంగా రూపొందించిన 1920, 1946 చట్టాలను తిరిగి పునరుద్ధరించాల్సి ఉంటుందా అనే ప్రశ్న తెలెత్తుతుంది. భారత పార్లమెంట్ దృష్టి సారించాల్సిన సమస్యాత్మక అంశాల్లో ఇది ఒకటి అని చెప్పవచ్చు.

## సత్వరం దృష్టిసారించాల్సిన అంశాలు

విదేశీ గడ్డపై భారత్ సంతతి, విదేశీ పౌరసత్వం, జాతీయత ఉన్న దంపతుల మధ్య వివాహపరమైన విభేదాలు ప్రస్తుతం ఎక్కువగానే తలెత్తుతున్నాయి. పరిస్థితులకు అనుగుణంగా సానుకూలమైన మార్గంలో దంపతుల మధ్య విభేదాలను పరిష్కరించడానికి ఫోరమ్స్, అధికారులు,

సంస్థలతో ఓ న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఓ విదేశీ న్యాయ వ్యవస్థ పరిధికి చెందిన ఓ వ్యక్తిని ఇతర దేశానికి లేదా బలవంతంగా అప్పగించడం చాలా దుర్భరంగా ఉంటుంది. సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో పౌరులకు సంబంధించిన జాతీయత విషయంలో సమస్యలను సమర్థవంతంగా, సాధికారికంగా పరిష్కరించడం కానీ, మధ్యవర్తిత్వం జరపడం కాని జరుగుతుంది. స్వాతంత్రానికి ముందు రూపొందించిన చట్టాల ద్వారా ప్రాథమిక స్వేచ్ఛ కాపాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలతో మన పటిష్టమైన న్యాయవ్యవస్థ పరిష్కరిస్తోంది. స్వాతంత్రానికి పూర్వం రూపొందించిన చట్టాలలో హక్కుల విషయంలో వివాదాలునందున్న వాటిని శాసనాత్మక పుస్తకం నుంచి తొలగించాల్సిన అవసరం ఉంది. శాసనాత్మక పుస్తకాల నుంచి పురాతన చట్టాలు తొలగించాల్సి ఉన్నందున ప్రవాసభారతీయుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త చట్టాలను మన శాసనకర్తలు రూపొందించాల్సిన అవసరం ఉంది. విదేశాల్లో దంపతుల మధ్య విభేదాల కారణంగా బాధితులుగా మారుతున్న అమాయక పిల్లల సమస్యల, వ్యక్తిగత విభేదాల పరిష్కారంపై అత్యవసరంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. వాణిజ్య పరమైన సరోగసి, భారత్ లో పిల్లల వ్యాపారం ఊపందుకున్న నేపథ్యంలో వాటిపై ద్వారా ఏర్పడే సమస్యలకు పరిష్కారం చూపడానికి పటిష్టమైన న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందే. అక్రమ మానవ రవాణా, అక్రమ వలసలను నియంత్రించడమే కాకుండా అలాంటి దారుణమైన వ్యాపారానికి ఒడిగడుతున్న అవినీతి ఏజెంట్ల ఆగడాల్ని అడ్డుకోవడానికీ, విలువైన ప్రాణాలకు రక్షణ కల్పించడానికి కేంద్రీకృత న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. విదేశీ చట్టాల ప్రమాణాలకు తగినట్టుగా భార్యకు భర్త ఇచ్చే భరణం హక్కు వైవాహిక చట్టాలను రూపొందించడానికి పక్కా ప్రణాళికను రూపొందించాలి. అంతర్జాతీయ స్థాయిలో పిల్లల దత్తతను ఓ అత్యున్నత న్యాయవ్యవస్థ పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటి వరకు భారత్‌లో కేవలం కమర్షియల్ చట్టాలను రూపొందించడానికే మన దృష్టిని కేంద్రీకరించాం. సమాజం కుటుంబ వివాదాలకు సంబంధించిన చట్టాలపై సవతి తల్లి ప్రేమను చూపించామనేది కాదనలేని వాస్తవం. దాని ఫలితంగా గత 50 ఏళ్లలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. ప్రవాసభారతీయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపయోగించుకునే చట్టాలు, స్వదేశంలో ప్రశాంతమైన జీవితం, సమాజంలో సౌకర్యవంతమైన, సంతోషకరమైన కుటుంబ జీవనం గడిపేందుకు అవసరమయ్యే సానుకూల అంశాలపై మన దృష్టిని మరల్చాల్సి ఉంది. ప్రవాస భారతీయులకు సంతృప్తినిచ్చే చట్టాలను రూపొందించాల్సిన బాధ్యత శాసనకర్తలపై ఉంది. ■

*29వ పేజీ తరువాయి...*

## విచ్ఛేదక ఆవిష్కరణ - సమీపసంభావ్యత

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపారాలు, మార్కెట్ అవసరాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాయి. ఇంటర్నెట్ వ్యాప్తిచెందడం మూలంగా దూరం తగ్గి, సంపర్కంలో గాఢత పెరిగింది. ఈ కోణంలో అభివృద్ధి చెందిన దేశాలు మిగిలిన వాటికంటే ఒకడుగు ముందున్నాయి. పరిశోధన అభివృద్ధి (ఆర్ & డి) విభాగాల ప్రాధాన్యత ఈ ప్రగతి పథంలో పయనిస్తున్న వ్యాపార రంగంలో మరింత పెరిగింది. ఓఇసిడి దేశాలలోని ఎం.ఎన్‌సి సబ్సిడీలు మరింత ప్రోత్సాహాన్నిస్తున్నాయి. ఉదాహరణకు కొరియాకు చెందిన శ్యాంసంగ్ కంపెనీ యొక్క ప్రధాన పరిశోధన విభాగాలు భారతదేశంలో ఉన్నాయి. ఈ విభాగాలు, తమ ప్రధాన ప్రత్యర్థి అయిన ఆపిల్‌కు దీటుగా తమ ఉత్పత్తిని నిరంతరం మెరుగుపరుస్తూ ఉంటాయి. గేమ్స్, సంగీతం, సోషల్‌నెట్ వర్కింగ్ యాప్స్, రీడర్ వంటివి శ్యాంసంగ్ స్మార్ట్ ఫోన్‌లలోనూ, ట్యాబ్లెట్‌లలోను లభిస్తాయి. అవి మనదేశంలోని యూనిట్లద్వారా ఉత్పత్తి చేయబడ్డవే. ఎక్కడైతే అత్యధిక ఆదాయవర్గీయులైన వినియోగదారులతో సంపర్కం అవసరపడుతుందో, అక్కడ అభివృద్ధి చెందిన దేశాలు ముందంజలో ఉన్నాయి. కాని వర్ధమాన దేశాలు కూడా తమ సంస్థలను విస్తరించాయి. భారత ఐటి కంపెనీలు, హవాయి, చైనాకు చెందిన టెలికం విభాగాల సంస్థలు, ఇత్యాదివి తమ తమ వ్యాపార రంగాలలో నెలకొన్న శూన్యాలను భర్తీ చేసుకోగలుగుతున్నాయి.

మరోవైపు అభివృద్ధి చెందిన దేశాలు, అల్పాదాయ మార్కెట్‌లకు అనుకూలమైన ఉత్పత్తులతో అన్ని రకాల ఫిట్‌నెస్ ల్యాండ్‌స్కేప్ లకూ విస్తరిస్తున్నాయి. కాని అల్పాదాయ మార్కెట్‌లకోసం ఉత్పత్తి చేసిన వస్తువులు అధికాదాయ మార్కెట్ దేశాలలోకూడా వ్యాపిస్తాయి. అధికాదాయ దేశంలోని అన్ని మార్కెట్‌లూ అధికాదాయ మార్కెట్‌లు కానేరవు. అధికాదాయ దేశాలలోకూడా అల్పాదాయ మార్కెట్‌లుంటాయి. ఫలితంగా, భారతచైనాలలోని అల్పాదాయ మార్కెట్‌లకోసం రూపొందించిన ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు అమెరికా జియామి దేశాల అల్పాదాయ మార్కెట్‌లకు వ్యాపించాయి. చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌ఫోన్ మార్కెట్ రంగాన్ని మార్చేస్తున్నాయి.

ఈ విధంగా పొదుపుగా తయారైన ఇంజనీరింగ్ ఉత్పత్తులు, అల్పాదాయ మార్కెట్ అత్యధిక విలువగల మార్కెట్‌లతో అల్పాదాయ దేశాలకేపరిమితం కావు. భారతదేశానికి చెందిన సాధారణ ఔషధాలు అల్పాదాయమార్కెట్‌నుంచి అధికాదాయ మార్కెట్‌లకు విస్తరించి చూపించాయి. ఈపరిణామక్రమంలో, తక్కువ ఖర్చుతో కూడిన ఇంజనీరింగ్ ఉత్పత్తులపై భారతదేశం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. దీనికై పరిశోధన విభాగాలు, వాణిజ్య సంస్థల మధ్య మరింత దగ్గరి సంబంధాలు అవసరం. ■

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన

కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 25, 2014 నా దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పేరిట నూతన పథకాన్ని ప్రారంభించింది. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ, పట్టణ పేదల నైపుణ్యాల జాతీయ సదస్సులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నితిన్ గడ్కారీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రముఖ జాతీయ నాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 98వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆజీవిక స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వారు ఈ పథకాన్ని ప్రారంభించారు.

**పథకం ప్రధానాంశాలు**

1. రానున్న మూడు సంవత్సరాలలో కనీసం 10 లక్షల మంది గ్రామీణ యువతకు ఉపాధికావసరమైన నైపుణ్యాలను నేర్పించడం ప్రధానాంశం.
2. ఈ కార్యక్రమంలో ప్రవేశానికి కనీస వయస్సును 15 సంవత్సరాలుగా నిర్ణయించారు. అదే ఆజీవిక కార్యక్రమంలో కనీస వయస్సు 18 సంవత్సరాలు.
3. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.
4. అంతర్జాతీయ స్థాయికి తగ్గకుండా ఉండే ఈ శిక్షణ నైపుణ్యాలు ప్రధాన మంత్రి ప్రకటించిన మేక్ ఇన్ ఇండియా పథకానికి అనువుగా ఉంటాయి.

**పథక అంతరార్థం**

ఈనాడు ఎంతోమంది యువకులకు ఎటువంటి నైపుణ్యాలు ఉన్న సరైన గుర్తింపు, తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కలగటం లేదు. ఈ పథకం ఆ లోటును పూరిస్తుంది. అంతేకాదు, 2020 వ సంవత్సరం నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో 57 మిలియన్ల స్థాయిలో నిపుణులైన మానవ వనరుల కొరత వుంటుందని అంచనా వేయగా, మనదేశంలో 47 మిలియన్ల మంది కార్మికులు అందుబాటులో ఉంటారని అంచనా! అంటే, మన దేశ పనివారలకు అంతర్జాతీయంగా గిరాకీ బాగా ఉంటుందన్న మాట!

**మనదేశంలో ప్రస్తుతం నైపుణ్యం వున్న పనివారల స్థితి**



ప్రస్తుతం మనదేశం లో గత 10 సంవత్సరాలలో 12 మిలియన్ల మంది పనివారు బయటకు రాగా, వారిలో కేవలం ఒక మిలియన్ మంది మాత్రమే నైపుణ్యం గలవారు. ఈ నైపుణ్య శాతం యూరోపియన్ యూనియన్ లో 75 శాతం గాను, చైనా లో 50 శాతం గాను ఉన్నది. అంతేకాదు చైనాలో ప్రస్తుతం 4,500 రంగాలలో నైపుణ్యానికి గిరాకీ ఉంటే, మనదేశంలో కేవలం 1600 అంశాలలోనే నైపుణ్యానికి గిరాకీ ఉన్నది.

**ఆజీవిక స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ASDP)**

జూన్ 2011 లో ప్రారంభించిన ఈ పథకం జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (National Rural Livelihood Mission - NRLM)లో ఒక భాగం. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులుగా ఉన్న యువకులకు ఆదాయ హామీ నిచ్చే వృత్తిపరమైన నైపుణ్యాలకు ఈ కార్యక్రమం నిర్దేశించబడినది. కనీసం 50 లక్షల మంది యువకులను 2017నాటికి సంఘటితరంగంలో ఉపాధికి సిద్ధంచేయడం దీని లక్ష్యం.

**ఆజీవిక**

జూన్ 2013 లో SGSY పథకాన్ని (స్వర్ణజయంతి గ్రామీణ స్వరోజ్‌గార్ యోజన) సవరించి, ఆజీవిక పేరుతో జాతీయ గ్రామీణ జీవనభృతి పథకాన్ని ప్రారంభించారు. ఏడు కోట్లమంది గ్రామీణ పేద కుటుంబాలను ఉద్ధరించడానికి ఈ పథకాన్ని ఉద్దేశ్యించారు దశల వారీగా అమలు చేసే ఈ పథకంలో మొదటి దశలో 150 జిల్లాలలోని 600 బ్లాక్‌లలో రు. 3,915/– కోట్లతో అమలుచేస్తారు. వర్తమాన 12వ పంచవర్ష ప్రాణాళికా కాలంలో ఈ పథకం అమలుద్వారా కనీసం 10 మిలియన్ల కుటుంబాలకుప్రయోజనం కలుగుతుందని అంచనా!

*యోజన సంపాదకవర్గం*

# విలువలతో కూడిన దూర విద్యావిధానం

విద్వాన్ సర్వత్ర పూజ్యతే'. విద్య ఉన్నవారు అన్ని చోట్ల గౌరవించబడతారు అనే ఆర్యోక్తిననుసరించి విద్య అందరికి విలువైనది, తెలియని విషయాలను తెలుసుకోవడం విద్య. 'విద్య ద్వారా సాంఘిక, ఆర్థిక, సాంకేతిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక విషయాలను తెలుసుకోవడం సహజంగా జరుగుతుంది. సమాజంలోని వ్యవస్థలు, సంస్కృతి, ఆచారాలు, విలువలు, సంప్రదాయాలు, అలవాట్లు కొన్ని సహజ వ్యవస్థల ద్వారా, కొన్ని విద్య ద్వారా తెలుసుకోవడం పరిపాటి!

ప్రాచీన కాలంలో కుల వృత్తుల ద్వారా పొందే విద్య ఆర్థిక సాంస్కృతిక సాంఘిక అంశాల ప్రాతిపదికగా ఉండేది. తర్వాత ఆధునికత పెరిగిన కొలది నియమనిబంధనలతో ఒక నియమిత కాలానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్య వృద్ధి చెందుతూ వచ్చింది. కాలం గడుస్తున్న కొలదీ నియమ నిబంధనలతో సంవత్సరాలపాటు చదివే పరిస్థితి లేని స్థితిలో విద్యనభ్యసించడంలో వినూత్న మార్పు వచ్చింది. అదే దూరవిద్య లేదా దూరఅభ్యసన.

**దూరవిద్య – చారిత్రక నేపథ్యం :**

మొదటగా దూరవిద్య (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) 1728లో ప్రారంభమైంది. బాస్టన్ గెజట్‌లో ఒక ప్రకటన వెలువడింది. 'కొత్త సంక్షిప్త లిపి పద్ధతిని బోధించే అధ్యాపకుడు కెలబ్ ఫిలిప్స్ ప్రతివారం పాఠం పంపించే విధానానికి విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు' అని, అంటే ఇది దూర విద్య పద్ధతికి తొలిమెట్టు. 1840లో తపాల వ్యవస్థ ద్వారా గ్రేట్ బ్రిటన్‌లో ఐసక్ పిటమన్ సంక్షిప్త లిపిని నేర్పించినప్పటి నుండి ఆధునిక దూరవిద్య ఆచరణలోకి వచ్చింది. 19వ శతాబ్దంలో తపాలా సేవల్లో జరిగిన అభివృద్ధి వలన వాణిజ్య పరమైన దూరవిద్యా కళాశాలలు ఏర్పడినాయి.

తొలిసారిగా దూరవిద్య డిగ్రీలు అందించిన సంస్థ లండన్ విశ్వవిద్యాలయం. 1858 లో ఎక్స్టర్నల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. 1873లో మస్సాచుసెట్స్‌లోని బోస్టన్‌లో 'సొసైటీ టు ఎంకరేజ్ స్టడీస్ ఎట్ హోమ్ స్థాపించబడింది.

దక్షిణాఫ్రికాలో కేప్ ఆఫ్ గుడ్ హోప్ విశ్వవిద్యాలయం 1873 నుంచే దూరవిద్యా కోర్సులను ప్రవేశపెట్టింది. 1873 లోనే అన్నాటిక్‌నర్ యునైటెడ్ స్టేట్స్‌లో సొసైటీ టు ఎంకరేజ్ స్టడీస్ ఎట్ హోమ్‌ను ప్రత్యేకంగా మహిళలకు విద్య నేర్చుకొనే సదుపాయం కొరకు స్థాపించారు. ఈ సంస్థ 1891 నుండి ప్రింటెడ్ మెటీరియల్‌ను విద్యార్థులకు తపాల ద్వారా పంపించేది. 1891లోనే యూనివర్సిటీ ఆఫ్ చికాగో కరస్పాండెన్స్‌కోర్సును ప్రవేశపెట్టింది. అమెరికాలోని చాలా విశ్వవిద్యాలయాలు దూర విద్యను ప్రోత్సహించడం మొదలుపెట్టాయి. ఆస్ట్రేలియాలో క్వీన్స్ లాండ్ విశ్వవిద్యాలయం దూరవిద్యా విభాగాన్ని 1911లో నెలకొల్పింది.

విద్యార్థులకు తక్కువ ఖర్చులో అధిక విలువైన విద్య డిస్టెన్స్‌లో లభించడంతో 19వ శతాబ్ద మధ్యకాలంలోనే గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మొదలైన దేశాలు ఈ దూరవిద్యను అభివృద్ధి చేశాయి.

న్యూజిలాండ్‌లో విశ్వవిద్యాలయం స్థాయిలో దూరవిద్య 1960లో మాస్సే విశ్వవిద్యాలయంలో ప్రారంభమయింది.

1969లో స్థాపించబడిన ఓపెన్ విశ్వవిద్యాలయం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని అతిపెద్ద దూరవిద్య విశ్వవిద్యాలయం – విస్కాన్సిన్ మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన చార్లెస్ వెడెమేయర్‌ను అమెరికాలో ఆధునిక దూర విద్యా పితామహుడుగా పేర్కొంటారు. వెడెమేయర్ యొక్క ఆర్టికులేటెడ్ ఇంన్‌స్ట్రక్షనల్ మీడియా ప్రాజెక్టు (AIM) Articulated

---

**డా. డి. సమ్మయ్య,** అసిస్టెంట్ డైరెక్టర్, రీజనల్ కోచింగ్ సెంటర్, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, నిజామాబాద్

Instructional Media కు ఆకర్షింబడిన బ్రిటీష్ వారు ఈ పద్ధతిని తాము వాడి మొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం స్థాపించారు. తర్వాత స్థాపించబడిన ఓపెన్ విద్యాలయం నుండి తమను వేరుగా చూడాలని యునైటెడ్ కింగ్‌డమ్ ఓపెన్ విశ్వవిద్యాలయం అని పేరు పెట్టుకుంది.

యుకెఓయు టివి, రేడియో పాఠాలు చెప్పడానికి ప్రయత్నించింది. అపుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో వాడడంలో ఆ సంస్థ ముందంజలో ఉండేది. స్పెయిన్‌లోని పబ్లిక్ యుఎన్ఇడి 1972లో స్థాపించబడింది. జర్మనీలో హేగన్‌లో ఫెర్న్‌యూనివర్సిటీ దూరవిద్యను 1974లో ప్రారంభించింది.

ప్రస్తుతం ఇటువంటి అనేక సంస్థలు, ఓపెన్ విశ్వవిద్యాలయాలు ఆంగ్లంలో లేదా స్థానిక భాషలలో అనేక పేర్లతో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి ఆయా భాషలలో విద్యను అందిస్తున్నాయి.

**భారతదేశంలో దూరవిద్య**

ప్రపంచ స్థాయిలోని దూరవిద్య స్థితిగతులను అనుసరించి భారతదేశంలో 1980వ దశకంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఓపెన్ విశ్వవిద్యాలయాలుగా రూపొందాయి. ప్రపంచంలో మొట్టమొదటి ర్యాంకులోని విశ్వవిద్యాలయాల గురించి తెలుపుతూ వాటిలో చదివే విద్యార్థులకు చదువు మీద ఆసక్తి ఉండదనీ ఆలోచన విధానంలో నూతనత్వం కనబడదనీ జీవితంలో ఎదురయ్యే చిన్న సమస్యలను కూడా ఎదుర్కోలేక పోతున్నారని చెప్పడం జరిగింది. విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించాలనే తపనతో రైతు కుటుంబం నుంచి వచ్చిన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆర్థిక, సామాజిక కారణాల వల్ల విద్యావకాశాలు కోల్పోయిన విద్యార్థులకు అండదండగా ఉండి, నాణ్యమైన విద్యను అందించాలనే తపనతో ఆయన దీన్ని ప్రారంభించారు. నిరుద్యోగులు, రైతు కూలీలు, గృహిణులు, రిక్షావాలాలు, అంగన్‌వాడీ వర్కర్స్, గుమస్తాలు, డ్వాక్రా మహిళలు, ఖైదీలతో సహా బతుకు పోరాటంలోని వారికి ఒక ఊతమవుదామన్న తపనతో ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అందరికీ అందుబాటులోకి ఉన్నత విద్యను ఉన్నత విలువతో అందించాలన్న లక్ష్యంతో దీనికి పునాది వేశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వం ఇది ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయంగా పిలువబడేది. 1983 - 84వ సంవత్సరంలో 6,321 మందితో ప్రారంభం అయిన అడ్మిషన్స్ నేడు 2013-14లో 1,47,065 స్థాయికి చేరాయి.

ఆ తరువాత 1985లో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం న్యూఢిల్లీలో స్థాపించారు. తమిళనాడులో తమిళనాడు ఓపెన్ విశ్వవిద్యాలయం మొదలైనవి ఎన్నో 1980వ దశాబ్దంలోనే నెలకొల్పబడ్డాయి. అంతేకాక దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు ఒక డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లేదా డిస్టెన్స్ లెర్నింగ్ విభాగం ఏర్పరచి దూరవిద్యను విద్యార్థులకు అందిస్తున్నాయి.

**దూరవిద్య లక్ష్యం**

ప్రపంచస్థాయిలో ప్రారంభమైన దూరవిద్య నేడు సామాన్య గ్రామీణుడి వరకు తెలిసింది అంటే ఆ విద్య ఏర్పరచుకున్న లక్ష్యాలే కారణం. దూరవిద్య లేదా దూర అభ్యసన అనేది విద్యావ్యవస్థలో ఒక వినూత్న దృక్పథం. ఈ విధానంలో బోధన, సాంకేతిక మరియు సాంప్రదాయంగా తరగతి గదులలో లేదా క్యాంపస్‌లలో ప్రత్యక్షంగా లేని విద్యార్థులు విద్యని అభ్యసించే ఉద్దేశంతో కూడిన పద్దతులను కలిగి ఉంటుంది. బోధించేవారు మరియు విద్యార్థులు కాలం, దూరంలో వేరుగా ఉన్న పరిస్థితులలో అభ్యసించడానికి సృష్టించబడిన పద్ధతి అని విద్యారంగంలో వివరించబడుతుంది.

**లక్ష్యాలు**

- విద్యార్థికి తరగతి బయట అదే నాణ్యతతో కూడిన విద్యను అందించడం.
- దూరవిద్యలో విద్యార్థి ఇంటి నుంచి కానీ, పని స్థలం నుంచికానీ, ప్రయాణంలో ఉన్నపుడుగాని, లేదా ఎక్కడ సౌకర్యంగా ఉంటుందో అక్కడి నుంచి చదవగలిగే వీలు కల్పించడం.
- విద్యాసంస్థలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, వైజ్ఞానిక విషయాలను పాఠాలుగా అందిస్తాయి. ఈ విషయాలన్ని దూరవిద్య తన స్టడీ మెటీరియల్ మరియు పర్సనల్ కాంటాక్ట్ కం కౌన్సిలింగ్ క్లాసులు ద్వారా అందిస్తుంది.
- విద్యార్థులకు సేవలను ఎప్పటికపుడు మెరుగుపరచడంలో భాగంగా మల్టీమీడియాను ఉపయోగిస్తున్నారు.
- అదనంగా రేడియో, టెలివిజన్, ఆడియో క్యాసెట్లు వీడియో క్యాసెట్లు బోధనా మాధ్యమాలుగా ఉంటాయి. కౌన్సిలింగ్ క్లాసులను ఆదివారాలలో ఏర్పాటు చేస్తారు.
- ప్రాచీన భారతదేశంలో బుద్ధిని విజ్ఞానసాధనంగా సుశిక్షితం చేయడం, ధర్మాన్ని నిర్వరించే విధానం నేర్పడం విద్యాలక్ష్యంగా ఉండేది. జీవితాలకు సంబంధించిన ఆదర్శాలు, లక్ష్యాలకు కట్టుబడేటట్లు ఉండే ఆదర్శాలు, విలువలు, విశ్వాసాలు, విజ్ఞానం, నైపుణ్యాలు మొదలైనవన్నీ ఎన్నో సాంఘిక శాస్త్రాలుగా దూర విద్యలో భాగంగా ప్రవేశపెట్టి విద్యార్థులకు దూర అభ్యసనలో ఇవి తెలిసేలా చేయడం కూడా ఉంది.
- ఫ్రెడలిక్ ఎల్కిమ్, బెరాలర్ హోమ్ డెడ్ (1972)ల ప్రకారం బాల్యదశలోనే విద్యద్వారా వ్యక్తులు 'సామాజికీకరణ పొందుతారు! ఈ దూరవిద్య విద్యార్థులకు అన్ని విషయాలను తన ఫౌండేషన్ కోర్సులో తెలియచేస్తోంది. అదే దాని ప్రధాన లక్ష్యం.

- ఏ దూర విద్య లక్ష్యం అయినా తన స్థాయిలో విద్యార్థులకు, రెగ్యులర్‌గా వెళ్ళి విద్యనేర్చుకోలేని వారికి తక్కువ ఖర్చుతో విద్యనందించడం, తద్వారా వారి భవిష్యత్ ఎంతో ఉపయోగం పొందుతుంది అనే భావంతో విద్యనందించడం!
- సైన్స్ విద్యార్థులకు వారి స్థాయిలో ప్రాక్టికల్స్ నిర్వహించి కంటిన్యూస్‌గా కొంతకాలం వారిని చదివించి వారికి విద్యనందించడం రివాజుగా వస్తోంది.

**దూరవిద్య - వివిధ కోర్సులు**

మన దేశంలో దూర విద్యను అందించే విశ్వవిద్యాలయాలన్నీ డిగ్రీలు, డిప్లొమాలు, పిజిలు, సర్టిఫికెట్ కోర్సులు, రీసెర్చి ప్రోగ్రాములు అన్ని విషయాలను అంటే ఆర్ట్స్, సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్ ట్రైనింగ్ కోర్సులు. వ్యాపార విద్యలు కూడా అందిస్తున్నాయి. ఆన్‌లైన్, వెబ్ ఆధారిత విద్యా పద్ధతులు కూడా కొన్ని విశ్వవిద్యాలయాలు అందిస్తున్నాయి. నేడు యుఎస్‌లో ప్రతి విద్యార్థి ఒక్క ఆన్‌లైన్‌కోర్స్ చేస్తాడు. యూనివర్సిటీ ప్రారంభం నుంచి మల్టీమీడియా పద్ధతిలో చక్కటి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తుంది. కోర్సుల రూపకల్పనలో కూడా విద్యార్థులకు సౌకర్యంగా ఉండాలని విద్యార్థులు కోరుకునే విధంగా సానుకూలత ఇచ్చారు. చదవాలన్న తపన ఉండి, విద్యార్హతలు లేని విద్యార్థులకు కూడా ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్‌కావాలన్న నిబంధనను పెట్టి ప్రవేశం కల్పించడం జరిగింది.

పూర్వం దూరవిద్య ద్వారా సైన్స్ టెక్నాలజీలకు సంబంధించిన విద్యను అందించడం సాధ్యపడదని బిఎ, ఎంఎ లాంటి కోర్సులు అందించేందుకు మాత్రమే వీలువుతుందని అనుకునేవారు కాని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభంతోనే సైన్సుకుసంబంధించిన బీఎస్సీ కోర్సులతోపాటు బీఎల్ఐఎస్సీ, బిపీఆర్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశపెట్టి విజయవంతంగా నడపడం సాధ్యమవుతుందని నిరూపించారు. అలాగే సైన్స్ కోర్సుల్లో అంతకు ముందు సైన్స్ చదివిన విద్యార్థులకే కాక శాస్త్రీయ సంస్థలో పనిచేస్తూ సైన్స్ డిగ్రీ చేయాలన్న తపన ఉన్న సైన్స్ చదవని విద్యార్థులకు కూడా ప్రవేశం కల్పించారు. విద్యార్థి ముంగిటలోకి విద్యను తీసుకెళ్ళాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చేరువలో స్టడీ సెంటర్‌లు, రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్లు ప్రారంభించారు. కోర్సు ఫీజులను తక్కువగా నిర్ణయించారు. విద్యార్థులకు ఆర్థికభారం పడకుండా విద్యను అందుకునేలా చేశారు.

ఈ రకంగా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రతిస్థాయిలో ఒక వినూత్న ఒరవడిని సృష్టించి దేశంలోని దూరవిద్యకే ఒక స్ఫూర్తినిచ్చింది. ఈ యూనివర్సిటీ ఇచ్చిన స్ఫూర్తితోనే అదే ప్రొఫెసర్ జి. రామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో 1985లో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించారు. ఈ విజయం తరువాత ఇతర రాష్ట్రాలు కూడా ఓపెన్ యూనివర్సిటీలను ప్రారంభించాయి. ఇప్పటికి 14 రాష్ట్రాల్లో ఓపెన్ యూనివర్సిటీలను నెలకొల్పారు. మొత్తం విద్యార్థుల్లో దూరవిద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించేవారు 25శాతం ఉన్నారు.

ఈ 32 ఏళ్లల్లో ఈ యూనివర్సిటీ ఎంతో ప్రగతని సాధించింది. ఇవాళ ఈ విశ్వవిద్యాలయం వివిధ స్థాయిలలో 70కోర్సులను అందిస్తున్నది. అవి సర్టిఫికెట్, డిప్లొమా స్థాయి నుంచి డిగ్రీ, పిజీ, పిహెచ్‌డి వరకు వివిధ స్థాయిలలో ఉన్నవి. సాధారణ డిగ్రీకోర్సులే కాకుండా ప్రొఫెషనల్ టెక్నికల్ కోర్సులు కూడా ఉన్నాయి. దీనిలో భాగంగా అపోలో హాస్పిటల్స్, రెడ్డి ల్యాబ్స్, సెంటర్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెస్ట్ ఇంజనీరింగ్ ఎన్ఐఐటి లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని నాణ్యమైన కోర్సులు అందించే దిశలో యూనివర్సిటీ వెళ్లుతున్నది.

ప్రతిఏటా ఈ కోర్సులలో సుమారుగా లక్షా డెబ్భై వేల మంది ప్రవేశాలు తీసుకుంటున్నారు. వీరిలో ఎక్కువ మంది అంటే సుమారుగా 80శాతం మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే ఉన్నారు. అందులో 60శాతం మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులే. ఇప్పటిదాకా 25లక్షల మంది విద్యార్థులు వివిధ కోర్సులలో ప్రవేశాలు తీసుకున్నారు.

**దూరవిద్య ఉపయోగాలు - విద్యార్థి లక్షణాలు**

1. దూరవిద్య గురించి ఆ విశ్వవిద్యాలయం దాని వివరాలు విద్యార్థికి క్షుణ్ణంగా తెలపాలి.
2. అర్హత ఉంటే ఫీజు కట్టి ఎంట్రన్స్ వ్రాసి ఉత్తీర్ణులైన తర్వాత ఆ స్టడీసెంటర్‌తో కొంత పరిచయం పెంచుకొని ఏఏ కాలంలో పరీక్షలు, కాంటాక్ట్ క్లాసులు ఉంటాయో తెలుసుకోవాలి. తప్పకుండా క్లాసులకు వెళ్ళాలి అనుకోవాలి తద్వారా డౌట్స్ తీర్చుకోవచ్చు.
3. బోగస్, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు దూరంగా ఉండాలి. వాటిని గూర్చి పూర్తిగా తెలుసుకోవాలి. దేశంలోని విశ్వవిద్యాలయాల షెడ్యూలును పరిశీలించాలి.
4. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళలేని విద్యార్థులు కొంత బిడియంతో పని స్థలంలో ఎవరికీ చెప్పరు. తద్వారా వారి యజమాని వారికి ఏవిధమైన సెలవు ఇవ్వడు. అలా కాకుండా తాను చదువుకున్న విషయం అందరికీ తెలిపి వారి సహకారం పొందాలి.
5. తక్కువ ఫీజుతో కోర్సులు అందిస్తున్న దూరవిద్య అంటే కొందరికి చిన్న చూపు. వారు ఈ విద్య గురించి విద్యార్థులలో అపోహలు కలిగించవచ్చు. కనుక దూర విద్య నేర్చుకుంటున్నవి విద్యార్థి లక్షణం తమ విశ్వవిద్యాలయాన్ని పూర్తిగా నమ్మడం, గౌరవించడం, వారు అందించిన స్టడీ మెటీరియల్‌ను చదవం, నియమంగా పరీక్షలు వ్రాయడం.
6. పర్సనల్ కాంటాక్ట్ క్లాసులు నిర్వహించే విషయం తెలుసుకొని ఆ క్లాసులకు హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలి.

7. ఆడియో విజువల్ సపోర్టు, లైబ్రరీ సపోర్టు సైన్స్ ప్రాక్టికల్ ట్రైనింగ్ విద్యార్థులకు ఇవ్వబడతాయి.

8. నేడు కంప్యూటర్ నెట్‌సహాయంతో ఎంతో సమాచారం దూరవిద్యకోర్సులు అందిస్తున్నాయి. వాటిని శ్రద్ధగా గ్రహించి పరీక్షలకు, విద్యను నేర్చుకొనడానికి ఉపయోగించుకోవాలి.

9. దూరవిద్యలో ఫీజుకట్టడంలో విద్యార్థి విద్యార్థిగా గుర్తించబడి తన బాధ్యతను విద్యనేర్చుకోదడంపై ఎక్కువ చేయాలి. సులభంగా డిగ్రీ పొందవచ్చు అనే అపోహ వీడాలి.

10. దూర విద్యనభ్యసించి కేంద్ర, రాష్ట్ర ప్రైవేటు రంగాలలో అత్యుత్తమ స్థాయిలో ఉద్యోగ హోదాలు పొందిన వారి గురించి తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలి.

11. ఎన్నో విశ్వవిద్యాలయాలు దూర విద్య ద్వారా అందించే స్టడీమెటీరియల్ ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగకారిగా మరియు సబ్జెక్టు గురించి పూర్తి సమాచారంతో ఉంటున్నాయి. ఆ సమాచారం ఒక విద్యార్థి జీవితంలో అన్ని రంగాలలో ఉపయోగపడుతుంది. అది గ్రహించి విద్యార్థి మనసులో నేర్చుకోవాలనే తపన పెంచుకోవాలి. ఇలా ఎన్నో లక్షణాలు పెంచుకొని విద్యార్థి విద్యనభ్యసించాలి.


విద్యకు దూరమైన విద్యార్థులు అందరూ ఆనందంగా, తక్కువ ఖర్చుతో తమ జ్ఞానాన్ని పెంచుకొని ఒక యోగ్యతా పత్రాన్ని పొంది దాని సహాయంతో జీవితాన్ని సరిదిద్దుకొనే అత్యుత్తమ విధానం దూరవిద్యావిధానం, గృహిణులకు మరీ ఉపయోగం.

ఇలా నాణ్యమైన సేవలు అందించడం వల్ల చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా చదువుకొని ఎంతో మంది విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. కలెక్టర్ స్థాయి నుంచి ప్రొఫెసనల్ స్థాయి వరకు ఎదిగిన వారున్నారు. అలాగే ఎంతోమంది గృహిణులు, రైతుకూలీలు, నిరుద్యోగులు, అంగన్‌వాడీ వర్కర్స్, డ్వాక్రా మహిళలు, గుమస్తాలు, సామాన్యకూలీలు ఈ యూనవర్సిటీ డిగ్రీల ద్వారా ఎంతో లబ్ది పొందారు. దేశంలో ఏ ఓపెన్ యూనివర్సిటీలో లేని విధంగా ఆన్‌లైన్ వ్యవస్థను తక్కువ ఖర్చుతో విశ్వవిద్యాలయ సిబ్బంది ద్వారానే అభివృద్ధి చేయడం జరిగింది. విద్యార్థుల ఏ మారుమూల ప్రాంతంనుంచి అయినా వివిధ సేవలు అందుకోవడానికి వీలువుతుంది. ఈ విధంగా ఈ విశ్వ విద్యాలయం ప్రభావం సమాజంపై ఎంతో ఉన్నది. విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ విశ్వవిద్యాలయం మల్టీమీడియా కాంప్లెక్స్ ను ప్రవేశపెట్టింది. దూర విద్య విధానంలో సంప్రదాయ విశ్వ విద్యాలయాల్లో మాదిరిగా విద్యార్థికి రోజువారి తరగతులు ఉండవు, కాబట్టి విద్యార్థులు ఇంటివద్దే చదువుకుంటారు. టీచర్ సహాయం లేకుండా చదివితే అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకాలను సెల్ఫ్ ఇన్‌స్ట్రక్షనల్ అనే ప్రత్యేక పద్ధతిలో తయారు చేశారు. వీటిని రాసేవారికి ప్రత్యేక శిక్షణా తరగుతుల నిర్వహించి రాయిస్తారు

విద్యార్థులకు మరింత చేరువగా విద్యను అందించాలనే అభిప్రాయంతో వివిధ ప్రాంతాలలో స్టడీ సెంటర్‌లు నెలకొల్పి వారికి కావాల్సిన రీతిలో తరగతులు నిర్వహించడమే కాకుండా అడ్మిషన్లు, విజువల్ సపోర్ట్, ప్రాక్టికల్ ట్రైనింగ్ పరీక్షలు వంటి సేవలు ఈ విశ్వవిద్యాలయం అందచేస్తున్నది. విశ్వవిద్యాలయానికి స్టడీ సెంటర్లు నాడి వ్యవస్థలాంటివి. ఈ స్టడీ సెంటర్లు విద్యార్థులకు దగ్గరగా ఉండి అన్ని రకాల సేవలు అందిస్తాయి. వీటి నిర్వహణ పైననే విశ్వవిద్యాలయ ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ స్టడీ సెంటర్ల కార్యకలాపాలను సమన్వయ పరచడానికి జిల్లాకొక రీజనల్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికి 23 ఆర్‌సిసిలు, 216 ప్రత్యేక స్టడీ సెంటర్లు ఉన్నాయి. ఈ స్టడీ సెంటర్లు వారికున్న ప్రత్యే క పరిస్థితుల దృష్ట్యా వారికున్న ఇబ్బందుల దృష్ట్యా నెలకొల్పబడ్డాయి. అలాగే బీఎడ్, ఎంఎడ్ కోర్సులను అందించేందుకు స్పెషల్ ప్రొగ్రామ్ సెంటర్లు వంటి ప్రత్యేక కేంద్రాలు కూడా ఉన్నాయి. ■



యోజన నవంబర్ 2014 సంచికను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (ప్రణాళిక) శ్రీ బి.పి. ఆచార్య, చిత్రంలో యోజన అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వేదగిరి విజయకుమార్, సంపాదకుడు షఫి మహమ్మద్, సంజయ్ కుమార్ ఏగూరి



# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY

**SCCL - An Engine of Economic Growth**

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Telangana. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka, Telangana and Maharashtra.

**Our Technology-OpenCast**

Surface Miner | Dragline | Shovel & Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

**Operation Profile**

16 Mines | Coal: 39.92 million tonnes; OB: 170 million cubic metres | Stripping Ratio : upto 1:6 | Gradients operated : upto 180 | Depths operated: 170m |

Depths Planned: 400m

**Our Technology-Underground**

Conventional Mining | Side Discharge Loader | Load Haul Dumper |

Road Header | Longwall | Blasting Gallery | Continuous Miner

**Operation Profile**

32 Mines | Coal: 10.55 million tones | Depths operated: 400m | Depths Planned: 650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely back filling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 8000Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of mine sites / over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rock fill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# న్యాయసమీక్ష అధికారంపై ఒక పరిశీలన

న్యాయసమీక్ష అనే భావనను మనం అమెరికా నుండి గ్రహించాము. 1803లో మార్బరీ V/s. మాడిసన్‌ల మధ్య జరిగిన వివాదంలో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాన్‌మార్షల్ ఇచ్చిన తీర్పు ప్రపంచంలో అన్ని దేశాలలో న్యాయసమీక్ష అనే భావనకు పునాదులు వేసింది. భారత రాజ్యాంగంలో న్యాయసమీక్షకు అవకాశం కల్పించే అనేక అధికరణలు ఉన్నప్పటికీ మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర స్థాయిలోని శాసన, కార్యనిర్వహక సంస్థలు రూపొందించి అమలు చేసే చట్టాలలోని రాజ్యాంగ ఔన్నత్యాన్ని నిర్ణయించే అధికారాన్ని సుప్రీంకోర్టుకు అప్పగించారు. దీనినే న్యాయశాఖకు గల న్యాయసమీక్ష అధికారంగా చెప్పవచ్చు. ఈ న్యాయసమీక్ష అధికారం భారతదేశంలో రాజ్యాంగ అంశాలను వ్యాఖ్యానించడానికి, రాజ్యాంగ విలువలను కాపాడటానికి ఉద్దేశించినది. కేంద్ర రాష్ట్రాల మధ్య న్యాయ వివాదాలు ఏర్పడితే న్యాయపరమైన తీర్పు ఇచ్చే పవిత్ర బాధ్యతను సుప్రీంకోర్టుకు ఇవ్వడం జరిగింది. **దీనికి అనుగుణంగా రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఎలాంటి శాసనాలను శాసనశాఖ రూపొందించిన కార్యనిర్వాహక వర్గం అమలు చేసినా అవి చెల్లవని, రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు ప్రకటిస్తుంది.** దీనినే న్యాయసమీక్ష అధికారం అంటారు. దీనిని న్యాయశాఖకు గల అత్యున్నతమైన తిరుగులేని అధికారంగా చెప్పవచ్చు. సుప్రీంకోర్టు ఈ రకమైన న్యాయసమీక్ష అధికారాన్ని తొలిసారిగా 1950లో వినియోగించి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం (preventive detnetion act)లోని కొన్ని అంశాలను రాజ్యాంగ వ్యతిరేకమని తీర్పు ఇచ్చింది. న్యాయశాఖ విశేషాధికారాలలో న్యాయసమీక్ష ఒకటి. **శాసన, కార్యనిర్వాహక శాఖలు తాము అధికార విధులను విస్మరించి, మితిమీరి వ్యవహరిస్తే, ఆ శాఖల నియంతృత్వ ధోరణులను న్యాయశాఖ ఈ అధికారంతో నియంత్రించగలుగుతుంది.**

భారత రాజ్యాంగంలో 13వ అధికరణ ప్రకారం భారత పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని న్యాయసమీక్ష ద్వారా సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టులు ప్రకటిస్తాయి. భారత రాజ్యాంగంలోని 32, 131, 143, 146, 226 అధికరణాలు న్యాయసమీక్షను సంపూర్ణంగా బలపరిచాయి. వాటికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర శాసనసభలు రూపొందించిన శాసనాలపైనా, ప్రభుత్వ రంగ సంస్థల నిర్ణయాలపైన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యనిర్వాహక చర్యలపైన, ఈ రాజ్యాంగ సంబంధమైన సవరణాలన్నింటిపైనా న్యాయసమీక్ష చేసే అధికారం సుప్రీంకోర్టు హైకోర్టులకు ఉంది. కానీ, 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయస్థానాల యొక్క న్యాయసమీక్ష అధికారాన్ని హరించివేయడం జరిగింది. 1978లో జనతా ప్రభుత్వం 43వ రాజ్యాంగ సవరణ ద్వార న్యాయసమీక్షాధికారాన్ని పునరుద్ధరించారు. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలను అమలుపర్చడం కోసం మన రాజ్యాంగంలో చేయబడే ఎలాంటి సవరణలనైనా ఏ న్యాయస్థానం ముందుకూడా సవాలు చేయరాదని పేర్కొంటు 368 అధికరణలో 4వ సెక్షన్‌ను చేర్చారు. 1980లో మినర్వా ఆయిల్ మిల్స్ కేసులో సుప్రీంకోర్టు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 368వ అధికరణలో చేర్చిన 4వ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించింది. న్యాయసమీక్ష అధికారాన్ని హరించి వేసే 4వ సెక్షన్ చెల్లదు అని పేర్కొంటూ న్యాయసమీక్షాధికారం రాజ్యాంగమౌలిక స్వరూపంలో అంతర్భాగమని పేర్కొన్నది. 1951లో శంకరీ ప్రసాద్ V/s. యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన వాగ్వివాదాల్లో సుప్రీంకోర్టు మొదటిసారిగా తన న్యాయసమీక్షాధికారాన్ని ఉపయోగించింది. గోలక్‌నాథ్ కేసు, కేశవానంద్ భారతికేసు, మినర్వామిల్స్‌కేసు, ఎస్.ఆర్ బొమ్మై కేసు మొదలైన వాటన్నింటిలో సుప్రీంకోర్టు తన న్యాయసమీక్షధికారాన్ని ఉపయోగించింది.

**మనదేశంలో న్యాయసమీక్షాధికారం కల్పించడానికి ప్రధాన కారణాలు**

రాజ్యాంగ అధికత్యను కాపాడుకోవడం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించటం, రాజ్యాంగ సంరక్షణ, ప్రాథమిక హక్కుల పరిరక్షణ,

*తరువాయి 47వ పేజీలో...*

**రాపెల్లి వెంకటేష్,** పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్
**మునికుంట్ల శ్రీనివాసు,** పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్. సెల్ : 9014646113

# భామాకలాపం - మధురభక్తి సంప్రదాయం

మహమ్మద్‌బిన్ తుగ్లక్ దక్షిణాపథంపై దండయాత్ర చేసిన తరువాత వరంగల్‌ను కైవసం చేసుకొని కాకతీయులను అణచివేయగా తరువాత కాలంలో పొరుగు రాజైన వీర నరసింహం తన రాజ్యాన్ని శ్రీకాకుళం చుట్టుపక్కల ప్రాంతానికి విస్తరింపచేసి ఆంధ్ర మహావిష్ణు దేవాలయాన్ని పునరుద్ధరింపచేశాడు. శ్రీకాకుళం ప్రాంతంలో మహావిష్ణు దేవాలయం ఉంది. కాబట్టి అక్కడ వైష్ణవ మత ప్రచారం చేయాలని నిశ్చయించుకొన్నాడు. దీనితో అంతకుముందున్న శైవమతం క్షీణించిపోయింది.

శ్రీకృష్ణుని భక్తుడైనన ఆనందతీర్థుడు వైష్ణవ మతాన్ని ఆ ప్రాంతమంతటా ప్రచారం చేశాడు. కళింగ రాజులందరు వైష్ణవ మతాచార పరాయణులై మత ప్రచారానికి దోహదం చేశారు. దాదాపు ఆ కాలంలోనే వెలసిన గీతగోవిందం లీలాశుకుని శ్రీకృష్ణ కర్ణామృతం లాంటివి అక్కడ స్థానికులను ప్రభావితం చేయడమే కాకుండా దేవదాసీలను, రాజనర్తకీమణులను కూడా అమితంగా ప్రభావితం చేశాయి. వారి నృత్యరీతులలోను ఆ నీలమేఘశ్యాముని పట్ల ఉండే భక్తి భావమే ప్రతిబింబితమైంది.

శ్రీకృష్ణ భక్తితత్వం అంతటా అలుముకున్న ఆ వాతావరణంలోనే సిద్ధప్ప జన్మించారు. అనాథ అయిన అతనిని ఆ గ్రామ ప్రజలంతా బ్రాహ్మణబాలునిగా గుర్తించి అతనికి ఉపనయనం గావించారు. అతనికి వివాహం జరిగినప్పటికీ ఆమె చిన్న చిన్న పిల్లగా ఉన్నపుడే తల్లిదండ్రుల ఇంటనే ఉండిపోయింది. అతని అభిరుచి, అభీష్టం, శ్రద్ధాసక్తులన్నీ నాట్యం మీదనే ఉండేవి. నాట్యమన్నా నాట్యం చేసేవారన్నా అతనికి ఒక అద్భుత ప్రపంచంగా కనిపించేది. సాంసారిక జీవితంపైన ఇష్టంలేని సిద్ధప్ప శ్రీకాకుళంలోని ఉడిపి మఠంలోనే ఉండేవాడు. అతని దృష్టి నాట్యంపైన కేంద్రీకృతమై నాట్యంపైన దానిలోని లయపైన దానివల్ల ఆధ్యాత్మికత పైన మధురానుభూతిని, బ్రహ్మానందాన్ని అనుభవిస్తూ రోజులు గడిపేవాడు. ఆ విధమైన అనుభూతికి లోనైన అతనికి స్వప్నంలో కృష్ణుడు నాట్యం చేస్తూ కనిపించగా కృష్ణా... కృష్ణా.... అని కలవరిస్తూ ఉలిక్కిపడిలేచాడు దీనికి మఠాధిపతి చలించిపోయి అతనిని ప్రధాన మఠానికి పంపాడు. అక్కడ 20 ఏళ్ళు గడిపిన అతడు అంకితభావం గల కళాకారునిగా, గొప్ప విద్వాంసునిగా, క్రమశిక్షణగల వ్యక్తిగా రూపొందాడు. అందంగా, ఆకర్షణీయంగా ఉండే అతనికి జీవితంలో నాట్యం ఒక భాగంగా ఏర్పడింది. గంధర్వగానం కూడా చేసే అతని శరీరంలోని ప్రతి కదలిక ఒక ముద్ర పట్టినట్లుగా కనపించేది. ఆ విధంగా యువ విద్వాంసునిగా భక్తి నాట్య కారునిగా రూపొంది శ్రీకాకుళం మఠానికి తిరిగి వచ్చాడు.

ఒకనాడు సిద్ధప్ప ఆహ్లాదకరమైన నులివెచ్చని సూర్యకాంతిలో నదిలో ఈదుతుండగా ఉరుములతో కూడిన వర్షం కురిసి నది మధ్యలో సుడులు తిరగసాగాడు. మృత్యు ముఖంలోకి వెళుతున్నట్లు గ్రహించిన అతడు కృష్ణుని ధ్యానించి తనను బతికించినట్లయితే ఈ ప్రాపంచిక బంధాలను త్యజించి శేష జీవితాన్ని సన్యాసిగానే బతుకుతానని ప్రార్థించాడు. నది నెమ్మదించగా సిద్ధప్ప నదిని దాటి ఆవల ఒడ్డుకు చేరి తన అత్తవారింటికి చేరుకొన్నాడు. ఇంట్లోని వారందరు అతనికి సాదర స్వాగతం పలికారు.

భార్యభర్తల ప్రథమ సమాగమంలో భార్య సిద్ధప్పను సన్యాసిగా గుర్తించింది. సిద్ధప్పకు కూడా తాను భగవంతునితో చేసిన వాగ్దానాన్ని గుర్తుకు తెచ్చుకున్నాడు. ఆ క్షణంలో అతని కళ్ళముందు శ్రీకృష్ణ సత్యభామల ప్రణయ కలహం మొదిలింది. అప్పటి నుంచి అతడు ప్రతి స్త్రీలోనూ సత్యభామనే చూడగలిగాడు. తన ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడు తనకే చెందాలని తన స్వాధీనంలోనే ఉండాలని భావించే సత్యభామ ప్రతి స్త్రీలోనూ కనిపిస్తుందనే సత్యాన్ని సిద్ధప్ప గ్రహించాడు. అందువల్ల సత్యభామ ఒక సత్యం, ఒక వాస్తవికత. ప్రతి భక్తుడు ప్రతి యోగి దేనినైతే తన ఉపాసన ద్వారా పొందాలనుకుంటాడో ఆ సత్యమే పరమాత్మ. ఈ సత్యమే సత్యాకృష్ణుల పరతత్వ ప్రబోధం. అప్పటి నుంచి సిద్ధేంద్రుడు సిద్ధేంద్రయోగిగా మారాడు.

ఆ విధంగా సిద్దేంద్రయోగే కూచిపూడి నృత్యానికి ఆద్యుడని చాలామంది అభిప్రాయం అయితే సిద్ధేంద్ర యోగికి ముందు నాట్యమే లేదా అని ఆలోచిస్తే ఉందనే దానికి కొన్ని ఆధారాలు లభిస్తాయి.

---

**డా. శ్రీమతి కె. రత్నశ్రీ,** అసిస్టెంట్ ప్రొఫెసర్, నృత్యశాఖ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్. సెల్ : 9346977657

క్రీస్తుకు పూర్వమే భరతుడు రాసిన నాట్యశాస్త్రంలో దాక్షిణాత్యులు బహు నృత్య గీత, వాద్య, భరతాభినయ ప్రియులని చెప్పడం జరిగింది. అదేవిధంగా క్రీస్తు శకం మూడవ శతాబ్దం నాటి నందికేశ్వరుని అభినయదర్పణం తెలుగులో రాయబడి ఉండటం వలనూ, నాగార్జున కొండలలో నాట్యభంగిమలలో మలచబడి ఉండటం వల్లనూ పదవ శతాబ్దానికి చెందిన గుణ విజయాదిత్యుని కాలంలో నృత్య విద్య, నట్టువరాంధ్రు ఉన్నారని చెప్పడం వల్లనూ, అప్పటి ఆంధ్ర దేవాలయాలలో నాట్య శిల్పాలు ఉండటం వల్లనూ అప్పటికే నాట్యం అభివృద్ధి చెందిన దశలో ఉందనేది మరో బలమై ఆధారం. అదే కూచిపూడిలో ఉందని, అదే కూచిపూడి నాట్యమని కూడా చెబుతారు. అందువల్ల పదమూడవ శతాబ్దానికి చెందిన సిద్ధేంద్రయోగికి ముందే కూచిపూడి నాట్యం ఉందనేది స్పష్టమవుతుంది.

అయితే సిద్ధేంద్రయోగి నృత్య నాటక కవితా పితామహుడుగా పిలువబడటం జరుగుతుంది. దీనికి కారణం భామాకలాప రచనే. సిద్ధేంద్రయోగి యోగినీ విలాసం కూడా రచించినప్పటికి భామా కలాపమే రచనాపరంగా ప్రదర్శనాపరంగా జగద్విఖ్యాతి చెందింది. సిద్ధేంద్రుని భామాకలాపానికి ముందు అన్నీ అనువాదాలే. కనుక భామా కలాపమే మొదటి స్వతంత్ర రచన అని చెప్పవచ్చు. దీనిలోని ప్రత్యేకత మార్గ కవిత్వ పద్ధతిలో దేశీయతను చొప్పించి సంగీత సాహిత్య పాత్ర చిత్రణ ప్రక్రియాపరంగా ఒక నూతన ఒరవడిని సంతరించుకుంది. అందుకే భామాకలాపాన్ని ఒక విశిష్ఠ రచనగా కావ్యగౌరవాన్ని ఆదరణనను పొందుతుంది. ఆనాటికి దేశదిమ్మరులైన కూచిపూడి భాగవతులు ఎక్కడనైనా భామాకలాపాన్నే ప్రదర్శించేవారు.

విశ్వనాథ సత్యనారాయణ సిద్ధేంద్రుని భామాకలాపం వడగట్టిన అలంకార శాస్త్రం అని పొగిడారు. ప్రొఫెసర్ యస్వీ జోగారావు భామాకలాపం శృంగార రసపేశల సుధాకలశం అని కితాబిచ్చినారు. భామాకలాపం ఒక శృంగార రసకావ్యం. నాట్యం, సంగీతం, తాళం, శాస్త్రాలు ఒకేసారి ప్రదర్శింపడే ఒక ప్రత్యేక పద్ధతి అని దీనిని రచించిన సిద్ధేంద్రయోగి అభిప్రాయం ఇది అందమైన పద విన్యాసంతో కూడిన తాళంతో కూడిన ఒక నాటకం. అందుకే కూచిపూడి వారి ప్రత్యేక జాబితాలో భామాకలాపం ముందు స్థానాన్ని సంపాదించుకుంది.

ఇంతకు ముందు చెప్పినట్లు సిద్ధేంద్రయోగి తాను పెరిగిన మఠం, తాను గడిపిన కాలంలో తనపై పడిన పరసరా లప్రభావం ఉడిపి మఠంలోని గురువుల ఆశీస్సుల కృష్ణుని అనుగ్రహం, నది మధ్యలో కృష్ణునికి తాను చేసిన వాగ్దానం ఇవన్నిటివల్ల అతనికి ఉన్న భక్తివల్ల కృష్ణుని పరంగానూ, అటు ప్రతి స్త్రీలోనూ సత్యభామనే దర్శించడం వల్ల సత్యభామ పరంగానూ అనువర్తింపచేసే భామాకలాపాన్ని రాయాలనే కోరికతో దాని రచనకుపూనుకొన్నాడు. అయితే ప్రతి యోగి తన ఉపాసన ద్వారా ఏ సత్యాన్నయితే పొందాలనుకుంటాడో ఆ సత్యమే పరమాత్మ అదే సత్యాకృష్ణుల పరతత్వ ప్రబోధం. ఈ ప్రభోదంతో వెలసిన భామాకలాపం పూర్తిగా భక్తిభావంతో నిండిపోయింది. భామాకలాపం అంటే జ్ఞాప్రదాయిన అని అర్థం. ఆ జ్ఞానం భగవంతునికి, భక్తికి సంబంధించిన జ్ఞానం. అందువల్లే భామాకలాపం అంతా మధురభక్తితో నిండిపోయింది. దీనిలో జీవాత్మ పరమాత్మ సంయోగమే నిర్ధిష్టమైంది. జీవాత్మ సత్యభామ అయితే పరమాత్మ శ్రీకృష్ణుడు జీవాత్మ పరమాత్మల ఐక్యానుసంధానం కావడమే భామాకలాపంలోని ఇతివృత్తం.

క్రీ. శ. 1672 – 87లో ఆంధ్రదేశంలోని కృష్ణా మండలం గోల్కొండ నవాబైన అబుల్ హసన్ తానీషా పాలన కిందకు వచ్చినది. 1685 లో తానీషా మచిలీపట్నంకు ప్రయాణం చేయుచు కూచిపూడిలో ఒక మజిలీ చేశాడు. కూచిపూడి భాగవతులు ఈ విషయమును తెలుసుకొని తానీషాను దర్శించి అతని సమక్షంలో సమాహారకళ్యాఖండ వడగట్టిన అలంకార భరత శాస్త్రం భావ, రాగ, తాళ నిలయం. శ్రీకృష్ణచిద్విలాసం. సిద్ధేంద్రయోగి విచిత్రమైన భామాకలాపాన్ని ప్రదర్శించారు. వీరి ప్రదర్శనకు ముగ్దుడైన తానీషా సుమారు ఆరు వందల ఎకరముల విస్తీర్ణముగల కూచిపూడి మగాణికి కూచిపూడి భాగవతులకు దాన, విక్రయ హక్కు భుక్తములతో వంశపారంపర్యంగా అనుభవించుటన్లు ఫర్మానా ఇచ్చినాడు. ఈ ఫర్మానా భాగవతుల యజ్ఞన్న నరసన్న సూరన్నల పేరుతో ఉన్నది. నాటి ప్రదర్శన వీరు ముగ్గురితో కూడిన మేళం ప్రదర్శించి యుండును. ఇది కూచిపూడి అగ్రహారోత్పత్తి ఉందంతం.

భామాకలాపంలో మధురభక్తి ఉంటే దీనికి మూలకథగా భావించే పారిజాతాపహరణంలో భక్తి శృంగారం నిండి ఉంది. అయితే పారిజాతాపహరణానికి భామాకలాపానికి పారిజాతాపహరణం కథకు, రచనోద్దేశానికి కొంత తేడా ఉంది. పారిజాతాపహరణం శృంగార రసాల విలాసాలు వెదజల్లితే భామాకలాపం మధురభక్తిని పండిస్తుంది. పారిజాతాపహరణం లౌకిక వాసనలతో నిండి ఉండి శ్రీకృష్ణదేవరాయలు తిరుమలాంబల పునస్సమాగమం దీని ముఖ్యోద్దేశం. అందువల్ల శ్రీకృష్ణ సత్యభామలే నాయికా నాయకులైనట్లు చెప్పినా శ్రీకృష్ణుడు శృంగార పురుషుడుగా దర్శనమిస్తాడు. సత్యభామ స్వాధీనపతికగా దర్శనమిస్తుంది. అలుక చెందిన అతివను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నమే పారిజాతాపహరణంలో కనిపిస్తుంది. కాని భామాకలాపంలో అలుక చెందిన పతిని వెదికి ప్రసన్నం చేసుకొనే ప్రయత్నం కనిపిస్తుంది. అందువల్ల ఈ రెండిలో అదే ప్రాథమికంగా కనిపించే తేడా, ఈ విధంగా కథ ఒకటిగా కనిపించినా రెండి మధ్య కొన్ని తేడాలు కనిపిస్తాయి.

భామాకలపాం అంటే సత్యభామ తన బాధను చెప్పుకొనేది కాబట్టి భామాకలాపం అయింది. సాహిత్యపరంగా చూస్తే భామాకలాపం సంస్కృతం ఆంధ్రపదాల మిళితంగా కనబడుతుంది. భామాకలాపం భావానికి రాగానికి తాళానికి ప్రసిద్ధమయింది. ఇవన్నీ మోక్ష సాధనకు అనువైన విధంగా తీర్చిదిద్దబడ్డాయి. ఇవి విన్నంత మాత్రాన భక్తిభావం ప్రజ్వరిల్లుతుంది. వీటిలో అడుగడుగునా సిద్ధేంద్రుని హృదయం ప్రతిబింబితమవుతుంది.

భామాకలాపం ముఖ్యంగా మూడు పాత్రలలో చిత్రీకరించబడింది. అవి శ్రీకృష్ణుడు సత్యభామ, మాధవి, శ్రీకృష్ణుడు సత్యభామ వాస్తవమైతే మాధవి పాత్ర సిద్ధేంద్రుని అపూర్వ సృష్టి. జీవాత్మ

పరమాత్మల అనుసంధానకర్త. ఈ అనుసంధానకర్తే కలాపాన్ని రక్తికట్టించేపాత్ర. శ్రీకృష్ణుడు సత్యభామలను కలిపే కార్యంలో అచాతుర్యంతో విజయం సాధించిన కర్త.

భామాకలాపంలోని ఘట్టాలను పట్టుగా చెప్పడం జరిగింది. అవి శకునాల పట్లు. మందులపట్టు, మూర్ఛపట్టు లాంటివి. ఈ ఘట్టాలలో దరువులు ద్విపదుల కందార్థాలు సీసార్థం, మత్తేభ విక్రీడితం లాంటివి. ఆయా సన్నివేశాల సందర్భాలలో మాధవిపాత్ర ప్రమేయంతో చర్చలలో జ్ఞానముపార్జనకు దోహదాలై ఉంటుంది. మందుల పట్టు ద్వారా ఆరోగ్య విజ్ఞానాన్ని తర్కం ద్వారా ఆదర్శ విజ్ఞానం ఆధ్యాత్మిక విజ్ఞానం, సొమ్ముల పట్టు ద్వారా కర్మ మార్గాన్ని చూపిస్తూ లేఖ ద్వారా ప్రవృత్తి నివృత్తి మార్గాలను తేటతెల్లం చేస్తుంది. అద్వైతం ద్వారా ఆలోచన అనుస్టంగా నిలిపి తుదకు మోక్షప్రాప్తికి బాటలు వేసిన పాత్రగా మాధవి పాత్ర దర్శనమిస్తుంది. ఈ విధంగా సిద్ధేంద్రయోగి మధురభక్తిని ప్రతిపాదించి, అద్వైతాన్ని అందించారు. ఈకార్యంలో మాధవిపాత్ర ద్వారా సిద్ధేంద్రయోగి ప్రయత్నం అద్వితీయం.

భామాకలాపంలో ముందు ప్రాతినిథ్యం వహించేది సత్యభామ జడ. ఈ జడ పైభాగంలో ఆదిశేషుడుంటే ఆ తరువాత సూర్యచంద్రులు. ఆ తరువాత వరుసగా 27 నక్షత్రాలు వాటికింద త్రిభువనాలను సూచించే మూడు బంతులు. వీటికి ఒక్కోదానికి మూడు చొప్పున తొమ్మిది బంతులు ఉంటాయి. ఇవి నవగ్రహాలను సూచిస్తాయి. మొత్తం పన్నెండు బంతులు పన్నెండు రాశులను సూచిస్తాయి. వీటన్నింటిని కలిపి సత్యభామ జడ విశ్వసంకేతార్థంగా నిలుస్తుంది. ఈ విధంగా సిద్ధేంద్రయోగి జడ కూడా విశ్వసంకేతాన్ని సూచిస్తూ ఆధ్యాత్మికతకు సంకేతంగా నిలుస్తుంది.

సత్యభామ ఆ తరువాత భామనే సత్యభామనే అంటూ సభా ప్రవేశం చేస్తుంది. సత్యభామ ప్రవేశమే తన స్వామి కనపడకపోవడం వల్ల అతనిని వెదుకుతూ వచ్చినట్లు కనబడుతుంది. స్వామికి భామకు ఎవరందగాలనే వివాదం చెలరేగి భామ తానే అంతగత్తెనంటే స్వామి కోపంతో తిరిగి వెళ్ళిపోతాడు. ఈ సందర్భంలో స్వామిని వెదకడానికి మాధవి సహాయాన్ని అర్థిస్తూ తన స్వామిని ఏ సవతి స్వాధీనం చేసుకుందోననే సందేహం వ్యక్తం చేస్తుంది. ఈ ఘట్టంలో వశీకరణ ఔషధాలు వాటి విరుగుడుకు సంబంధించిన ఔషధాలు రహస్యాలను సమయోచితంగా సిద్ధేంద్రయోగి ప్రస్తావించడం విశేషం.

స్వామిని వెదకమని మాధవికి తన ఏడువారాల నగలివ్వనున్నట్లు చెప్పినపుడు ఆమె ముక్కెరను కూడా ఇవ్వమని అడుగుతుంది. సత్యభామ ఇవ్వలేదనని చెప్పినా వినకుండా ముక్కెరనిస్తే గాని వెదకనని చెబుతుంది. సత్యహామ సహజంగా గర్వష్ఠి. అహంకారిణి, మాధవి ద్వారా సత్యభామ నగలను ఆర్థింపచేసి భామలోని లౌకిక వాసనలను తొలగింపచేయడమే దీనిలోని ఉద్దేశం. చివరికి ముక్కెరనైనా ఇచ్చి తన స్వామిని రప్పించుకోవాలని అనుకుంది. ఈ విధంగా మాధవిపాత్ర సత్యభామకు అంటే జీవాత్మాకు ఆధ్యాత్మిక గురువై సత్య ధర్మ ప్రతిపాదనకు ఆలంబనగా విద్యాయుక్తమైన వేదాంతాన్ని ఉపదేశించే పాత్ర బ్రహ్మతత్వాన్ని అనుభవానికి తెచ్చే పాత్ర.

**రచయితలకు సూచన**

యోజన పత్రికకు వ్యాసాలు పంపేవారికి ఒక సూచన. రచయితలు పంపిన వ్యాసాలు మాకు చేరాయో లేదో కనుక్కోవచ్చు కానీ, వాటి ప్రచురణకు సంబంధించి సంపాదకవర్గానిదే తుదినిర్ణయం. దీనిపై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు, ఫోన్ విచారణలు అంగీకరించబడవని గమనించగలరు.


– *సీనియర్ ఎడిటర్*

స్వామిని వెదకడానికి వెళ్ళేమాధవికి స్వామి రూపురేఖలు వర్ణిస్తూ శంఖం ధరించినవాడు. నెమలిపించం ధరించినవాడు అని వర్ణిస్తుంది. శంఖం ధరించినవాడని చెప్పినపుడు శైవ వైష్ణ సంప్రదాయాల మధ్య శివకేశుల మధ్య అభేదాన్ని సూచిస్తుంది. అదేవిధంగా నెమలి పించం ధరించినవాడు అని చెప్పినపుడు చెంచువాడు అని మాధవి ప్రశ్నిస్తే శ్రీ మహావిష్ణువు నృసింహావతారం ఎత్తినపుడు ఆ చెంచులక్ష్మిని వివాహమాడిన దృశ్యం కనబడుతుంది. ఈవర్ణనలోను భక్తిత్వమే గోచరిస్తుంది. అయితే జీవాత్మ సహజమైన లౌకిక వాసనలు మానవ సహజమైన అహంభావం తిరిగి సత్యభామలో ప్రవేశించి పరమాత్మతో మాట్లాడదు. కాని కోపం తగ్గిన తరువాత అహంభావమనే అజ్ఞానమనే మాయ తొలగిపోయి జ్ఞానదీపం వెలుగుతుంది. మాయ తొలగిపోగానే జీవాత్మ పరమాత్మల సఖ్యత సంయోగం ఏర్పడుతుంది.

భామాకలాపంలోని నాయకుడు ప్రసిద్ధుడు ఉదాత్తుడు. ఈ కలాపం ఏకాంకం ఉదాత్త వచనాన్వితం విప్రలంబ రసప్రాయం, లాస్యంగ బహుళము. దీనిలో కులాంగన సఖి ఎదుట తన భర్త శౌర్యం ధైర్యాది గుణాలను పొగడుతే విప్రలబ్దయై తన పతిని ఉపాలంబిస్తుంది.

భామాకలాపానికి నాయిక అయిన సత్యభామ ముక్కోపి ప్రఫౌఢ శ్రీకృష్ణుని తకు అనకూలునిగా మలచుకోవాలనే చేసే ప్రయత్నాలన్నీ అతనిపై ఉన్న అమితమైన ప్రేమను తెలియచేస్తాయి. సత్యభామ ప్రేమైకఉర్తి. ఆమె ప్రేమ నిరుపమానమైంది. భక్తికి తొలిమెట్టు ప్రేమ. నిస్వార్థమైన ప్రేమ ఒక యోగం. నిస్వార్థంతో కూడిన ప్రేమ ఒక మహాయోగం. ఆ యోగమే భామాకలాపంలో ప్రతిబింబిస్తుంది. అందువల్లే సత్యభామ రాగిణి రూపంలో కనిపించే ఒక యోగిని. సిద్ధేంద్రుని భామ భౌతిక వాసనలు తొలగిన ఒక స్వచ్ఛమైన దివ్యమైన రూపంగా అవతరించింది. ఇది పూర్తిగా సిద్ధేంద్రుని మానసిక సృష్టే. సత్యభామ సౌందర్యవతిననే అహంభావమనే అజ్ఞానం చేత కప్పబడి ఆ తరువాత ఆచ్ఛాదన తొలగిపోయి విరాగిణియై భక్తిలో తరించిపోయింది. ఈమె సవతియైన రుక్మిణి కేవలం భక్తురాలు మాత్రమే. కాని సిద్ధేంద్రుడు సృష్టించిన సత్యభామ ప్రేమతో కూడిన మధురభక్తితో కూడిన పవిత్రమైన పాత్ర. బామాకలాపం ప్రయోజనం పారమార్థికం. భామాకలాపం మధురభక్తి అనే పరమార్థంతోనే సృష్టించబడిన రచన. ఈ కృషిలో సిద్ధేంద్రయోగి పూర్తిగా కృతకృత్యుడైనాడని చెప్పవచ్చు. గొప్ప తపస్వి కళావేత్త అయిన సిద్ధేంద్రయోగి లాంటివారికే ఇది సాధ్యపడుతుంది. ■

# ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకు ఆధునిక సాంకేతికత



ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలదే పైచేయి. మానవాళి సాంకేతికతకు దగ్గరవుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రకృతి ముందు ఎవరూ అతీతులు కాదు. అలాంటి ప్రకృతి స్థితిగతులను సైతం సాంకేతిక వ్యవస్థ పసిగట్టగలుగుతోంది. ప్రకృతిలో వచ్చే పెను మార్పులు మంచా? చెడా అనే విషయాలను కూడా సాంకేతికత తెలియచేస్తోంది. ముందస్తు సూచనలు హెచ్చరికల ద్వారా ప్రజలకు సమాచార, సాంకేతిక వ్యవస్థ అప్రమత్తం చేస్తోంది. ఇటీవల కాలంలో సాంకేతికత అందిస్తున్న అద్భుత ఫలితాలు మానవాళికిఎంతగానో మేలు చేస్తున్నాయి. భవిష్యత్‌ను సైన్స్ & టెక్నాలజీయే శాసిస్తుందనేది ముమ్మాటికీ నిజం. ప్రకృతి సిద్ధంగా ఆవిర్భవించిన గ్రహాలతోపాటు ఆధునిక మానవుడు సృష్టించిన ఉపగ్రహాలు మానవ వ్యవస్థను నడిపిస్తున్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. మన కంటికి కనిపించని మూడో నేత్రం అంతరిక్షంలో ఉండటం వల్లే భూ మండలం మీద జీవకోటి మనుగడ సాగిస్తోంది. రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లే ఎన్నో అద్భుతాలను చూడగలుగుతున్నాం. అంతేకాదు భయంకరమైన ముప్పు నుంచి తప్పించుకోగలుగుతున్నాం. ఇది సాంకేతిక రంగం సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు. తాజాగా ఉత్తరాంధ్ర వెన్నులో వణుకు పుట్టించిన హుదూద్ తుఫాను గురించి ప్రముఖంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. అంతరిక్షంలోని ఉపగ్రహాలు అందించిన సమాచారం కారణంగా వందలాది ప్రాణాలు నిలిచాయి. ముందస్తు హెచ్చరికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడంతో ప్రాణ నష్టం పెద్దగా జరగలేదు. రాక్షస గాలుల కారణంగా పర్యావరణం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. పచ్చని చెట్లు నేలకొరిగిపోయాయి. పంటలకు తీరని నష్టం జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో కూడిన ఉత్తరాంధ్రను నట్టేట ముంచిన హుదూద్ అషామాషి తుఫాను కాదు. ఈ ప్రాంత ప్రజలు కనీవినీ ఎరుగని ప్రచండ గాలుల వేగం గంటకు సుమారుగా 299 కిలోమీటర్లు దాటిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఉత్తరాంధ్ర సహా తూర్పుగోదావరి, ఒడిషా ప్రజలకు భయం అంటే ఏంటో హుదూద్ చూపించింది.

భయంకరమైన తుఫాను ఉత్తరాంధ్రను తాకుతుందని నాలుగురోజుల ముందే మూడో నేత్రం కనిపెట్టింది. అందుకనే పెను ముప్పు నుంచి ప్రజలు బయటపడ్డారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వానికి సమయం దొరికింది. బంగాళాఖాతం ఉపరితలంపై ఏర్పడిన కల్లోలాన్ని అమెరికాలోని నాసా శాటిలైట్ 'ఆక్వా' ముందుగా గుర్తించింది. అక్టోబర్ 8న తీసిన ఫొటోలను భూమికి పంపించింది. తొమ్మిదవ తేదీ తెల్లవారు జామున ఆక్వా శాటిలైట్ తీసిన మరికొన్ని చిత్రాల్లో బంగాళాఖాతంలోని కల్లోల ప్రాంతం ఉదారంగులో ఉంది. మేఘాలపై అతి శీతలంగా ఉన్న ప్రాంతంలో ఉష్ణోగ్రత మైనస్ 63 డిగ్రీల ఫారిన్ హీట్ ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తాజా మార్పులను నాసా హుటాహుటిన అధ్యయనం చేసింది. మార్పుల ప్రభావం వల్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని నాసా హెచ్చరికలు జారీ చేసింది. ఆ హెచ్చరికలే వేలాది మంది ప్రాణాలను కాపాడాయి. ఆక్వా సహా టెర్రా శాటిలైట్ కూడా తన సేవలను అందించింది. భూ వాతావరణంలో ఉపరితలంపైవచ్చే నీటి మార్పులను గుర్తించేందుకు వీలుగా అమెరికా అంతరిక్ష కేంద్రం (నాసా) తొలిసారిగా 1999లో టెర్రా అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. వీటికి తోడుగా మూడేళ్ళ అనంతరం 2002లో ఆక్వా పేరుతో మరో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించింది. ఈ ఉపగ్రహాల్లో మోడరేట్ రిజల్యూషన్ ఇమెజింగ్ స్పెక్ట్రోరేడియో మీటరు (మోడిన్) అనే పరికరం

**నాగబోయిన నాగేశ్వరరావు,** సీనియర్ జర్నలిస్ట్. e-mail : naganaboina@gmail.com

ఉండటం వల్ల నీటి మీద మార్పులను పసిగట్టగలుగుతున్నాయి. టెర్రా ఉపగ్రహం భూమధ్య రేఖ మీద దక్షిణం నుంచి ఉత్తరానికి ఉదయం వేళల్లో ఆక్వా ఉత్తరం నుండి దక్షిణానికి మధ్యాహ్నం సమయంలో తిరుగుతాయి. ఈ రెండూ ఉపగ్రహాలు కేవలం రెండు రోజుల్లో భూమిని చుట్టేస్తుంటాయి. టెర్రా, ఆక్వా ఈ రెండింటిలో ఉన్న మోడిస్ పరికరాలు భూమి మీద ఒకే ప్రాంతాన్ని రెండు భిన్నమైన దిశల నుంచి వేర్వేరు సమయాల్లో ఫోటోలు తీస్తాయి. ఇలా భూమి, మేఘాలు, సముద్రాలు, వాతావరణంలో వచ్చే మార్పులను ఎప్పటికపుడు ఈ రెండు ఉపగ్రహాలు కనిపెడుతూనేఉంటాయి. అలాంటి ప్రక్రియలో భాగంగానే బంగాళాఖాతంలో ఏర్పడిన హుదూద్‌ను టెర్రా, ఆక్వా కనిపెట్టగలిగాయి.

అక్టోబర్ 11వ తేదీ అర్ధరాత్రి నుంచి 12వ తేదీ అర్ధరాత్రి వరకు ప్రకృతి సృష్టించిన విలయతాండవానికి ఉత్తరాంధ్ర చితికిపోయింది. ముఖ్యంగా విశాఖపట్నం తీవ్రంగా నష్టపోయింది. గంటలకు 299 కిలోమీటర్ల కన్నా వేగంగా వీచిన గాలులకు విశాఖ వణికిపోయింది. వందల ఏళ్ళకు పైగా వయసు కలిగిన వేలాది వృక్షాలు నేలకొరిగిపోయాయి. విద్యుత్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది. కమ్యూనికేషన్ రంగం మూగపోయింది. రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. నేవీ, ఎయిర్ ఫీల్డ్ ధ్వంసమయింది. పరిశ్రమల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లో జనజీవనం స్థంభించిపోయింది. హుదూద్ తీరం దాటే సమయంలో సృష్టించిన విలయతాండవానికి ఉత్తరాంధ్ర భీతిల్లిపోయింది. కేవలం విశాఖ నగరమే నాలుగురోజులపాటు అంధకారంలో ఉండిపోయిందంటే తుఫాను సృష్టించిన భీభత్సం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రకృతి విలయ తాండవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పాఠంగా తీసుకున్నాయి. నష్ట నివారణ చర్యలు తీసుకుంటూనే భవిష్యత్‌లో ఇలాంటి విపత్తుల నుంచి బయటపడేందుకు ఆలోచన చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్లే నష్టం పెద్దగా లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది ముమ్మాటికీ నిజం. అదే టెక్నాలజీని సహాయక చర్యలకు ప్రభుత్వం వినియోగించింది. సోషల్ మీడియా ద్వారా నష్టాన్ని అంచనా వేస్తోంది. పరిస్థితులను తెలుసుకోగలుగుతోంది. ప్రజల భాగస్వామ్యంతో గుగూల్, వాట్సప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ఫోటోలు తీసి పంపించేవిధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. సహాయక చర్యలను కూడా శాటిలైట్ సమాచారంతోనే అందించింది. టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు, త్వరితగతిన అందుతాయనేది మరోసారి స్పష్టమయింది. అయితే ప్రతి ఎదురు దెబ్బ మనకొక గుణపాఠం కావాలి. ఈ హుదూద్ అందించిన అప్రమత్తత గుజరాత్‌ను తాకనున్న నిలోఫర్, ఇలాగే భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాల నుండి మన ప్రజలను, ఆస్తులను కాపాడుకునే మార్గదర్శికావాలి. ■

*42వ పేజీ తరువాయి...*

## న్యాయసమీక్ష అధికారంపై ఒక పరిశీలన

ప్రభుత్వ సామాజిక వ్యవస్థ సంరక్షణ, భారత పౌరుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాల పరిరక్షణ మరియు ప్రభుత్వ అధికార దుర్వినియోగం నుండి ప్రజలను సంరక్షించడం కోసం న్యాయస్థానాలకు ఈ న్యాయ సమీక్షాధికారమనేది అవసరం.

**న్యాయశాఖకు న్యాయసమీక్షధికారాన్ని కల్పించే అంశాలు** : ప్రభుత్వ అధికారాల జాబితాలపై వచ్చే వివాదాలు పరిష్కరించడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలపై వచ్చే వివాదాలు పరిష్కరించటం, ప్రాథమిక హక్కులకు విరుద్ధమైన అంశాలను కొట్టివేయడం, కార్యనిర్వాహక శాఖ యొక్క పరిపాలన నిర్ణయం ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవు అని తీర్మానించడం, కేంద్ర ప్రభుత్వం యొక్క అధికారపరిధి మరియు విశిష్ఠ అధికారాలపై నిర్వచనం ఇవ్వడం, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సంరక్షించడం వంటి అంశాలు న్యాయసమీక్షధికారం గల అంశాలుగా చెప్పవచ్చును.

**న్యాయశాఖకు న్యాయసమీక్షధికారం లేని అంశాలు** : దేశపరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరు మీద నిర్వహించ బడుతుంది. ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకునే అవకాశం లేదు. అదే విధంగా పార్లమెంట్ సభ్యులకు కల్పించిన ప్రత్యేకమైన హక్కులు, విధులపై న్యాయస్థానాలకు ప్రశ్నించే అధికారం లేదు. పార్లమెంట్ సభా వ్యవహారాలపై న్యాయస్థానాలు విచారించరాదు. రాష్ట్రాల పరిపాలన గవర్నర్ పేరు మీదుగా నిర్వహించడాన్ని ప్రశ్నించే అధికారం కూడా న్యాయస్థానాలకు లేదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారి యొక్క జీతభత్యాల విషయంలోను మరియు 10వ షెడ్యూలులో పేర్కొన్న అదివాసి ప్రాంతాలలోని షెడ్యుల్డ్ జాతులు, షెడ్యుల్డ్ తెగల పరిపాలన నిమిత్తం మండలాల ఏర్పాటు విషయంలోను న్యాయస్థానాలు జోక్యం చేసుకునే వీలులేదు.

**న్యాయసమీక్షపై పరిమితుల పరిశీలన** : న్యాయసమీక్ష అధికారం పార్లమెంటుహోదా, అధికారాలను కుదించింది. న్యాయమూర్తులు చట్ట ప్రకారం అన్ని వివాదాలనూ కచ్చితంగా పరిష్కరించలేరు. అనేక సందర్భాలలో వారి నిర్ణయాలు రాజకీయ భావాలు, ఆదర్శాలతో ప్రభావితమౌతాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఘర్షణలకు న్యాయసమీక్ష అవకాశమిస్తుంది.

న్యాయసమీక్షపై కొన్ని విమర్శలున్నప్పటికీ భారతదేశంలో రాజ్యంగబద్ధమైన పాలనకొనసాగడానికి ఇది ఎంతగానో దోహదపడిందని చెప్పవచ్చు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టు న్యాయసమీక్ష అధికారాన్ని వినియోగిస్తుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగానికి నూతన అర్థాన్నివ్వడంలో న్యాయసమీక్ష దోహదపడుతుంది. అంతేకాకుండా పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, శాసననిర్మాణ కార్యనిర్వహక శాఖల మితిమీరిన జోక్యం నుంచి కాపాడడంలో న్యాయసమీక్ష కీలకపాత్ర వహిస్తుంది. ■

# పరుగులుతీస్తున్న అవ్యవస్థీకృత ఆర్థిక రంగం వ్యవస్థీకృత దిశగా వ్యూహరచన

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రామిక శక్తిలో ఇంచు మించుగా సగం మందికి అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థే ఆధారంగా నిలుస్తోంది. జీవనోపాధిని కల్పిస్తోంది. ఇందుకు మన దేశం మినహాయింపుకాదు. మన దేశంలో ఉన్న మొత్తం శ్రామికులలో 93 శాతం మంది అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోనే పని చేస్తున్నారు. మరో నిజం ఏమంటే, దేశ జాతీయ ఆదాయంలో 50 శాతం వరకు ఈ రంగం నుంచే సమకూరుతోంది. ఒకప్పుడు, ఆర్థిక వ్యవస్థ, కార్యకలాపాల వికేంద్రీకరణ, నూతన సాంకేతిక ఉపకరణాల ఆవిష్కరణల ప్రభావంతో సంప్రదాయ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ స్థానంలో వ్యవసాయేతర కార్యకలాపాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ పురుడు పోసుకుంటుందని అందరూ భావించారు. అలాగే, ఈ మార్పుతో భారీ స్థాయిలో ఉత్పాదక రంగం బలపడుతుందని, ఉత్పాదకత పెరుగుతుందని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నగా ఉన్నాయి. అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ అలాగే కొనసాగుతూ వచ్చింది. అంతే కాదు, వ్యవస్థీకృత రంగంలోకి అవ్యవస్థీకృత రంగం పాదం మోపింది. ప్రపంచీకరణ, దేశీయ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం తో పాటుగా వ్యస్థీకృత రంగంలోకి ప్రవేశించిన అవ్యవస్థీకరణ ఒక అంతర్భాగంగా మారిపోయింది.

అవ్యస్థీకృత ఆర్థిక రంగం దేశ ఆర్థిక వ్యవస్థను ఇంతగా పరిపుష్టం చేస్తున్నప్పటికీ, ఈ వ్యవస్థలో అనేక లోటుపాట్లు దాగున్నాయి. అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ కొనసాగాడనికి ఒకటి కాదు అనేక కారణాలున్నాయి. అందులో ప్రధాన మైనది సుపరిపాలన లేక పోవడం అలాగే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సంప్రదాయ పోకడలే కొనసాగడం మరో కారణం.జీవనోపాధి కోసం కుటుంబ ఆధారిత వ్యవసాయం పైనే ఆధార పడడం, వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక రంగాలు అదే విధంగా శ్రామికుల భౌగోళిక వికేంద్రీకరణ, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అల్ప ఉపాధి సామర్థ్యం, అసంఘటిత శ్రామికులలో అల్ప విద్య, నైపుణ్య ప్రమాణాలు వంటి అనేకానేక కారణాల వల్ల కూడా అవ్యవస్థీకృత ఆర్థిక, ఉపాధి రంగాలు అదే విధంగా కొనసాగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో శ్రామికులందరికీ గౌరవప్రదమైన ఉపాధి కలిపించాలనే లక్ష్యం నెరవేరాలంటే వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థను మరింత బలంగా నిర్మించుకోవడం ఒక్కటే మార్గం. ఇందుకోసంగా సమగ్ర వ్యూహ రచన చేయవలసిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో మనం ఇక్కడ మూడు కీలక అంశాలను చర్చించుకుందాం ... ఇందులో మొదటిది అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ నిర్వచనం ... రెండవది ఈ రంగంలో ఉపాధి స్వరూప, స్వభావాలు ఇక మూడవ అంశం ఆర్థిక వ్యస్థను మరింతగా వ్యవస్థీకరించేందుకు అనుసరిచవలసిన సమగ్ర, సంపూర్ణ వ్యూహం. ఇందుకు సంబంధించిన విధి విధానాలు. ఇక ఇప్పుడు ఈ మూడు అంశాలను ఒక దాని తర్వాత ఒకటిగా పరిశీలిద్దాం.

**అవ్యస్థీకృత ఆర్థిక వ్యవస్థ నిర్వచనం**

గత నాలుగు దశాబ్దాలుగా "వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ" అనే పదం వాడుకలో ఉంది. అయితే ఈ పదానికి ఇంతవరకు సరైన అర్థం లేదా నిర్వచనం ఏమిటన్నది అంతుచిక్కని ప్రశ్నగా, ఒక చర్చనీయ అంశంగానే మిగిలిపోయింది. ఇలా ఇంతవరకు అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థకు నిర్దిష్టమైన నిర్వచనం లేక పోవడం వల్ల ప్రపంచ లేదా ఒక దేశ అవ్యస్థీకృత ఆర్థిక వ్యవస్థ పరిమాణం ఎంత అనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది, ఒక్కొక్క దేశం ఒక్కొక్క

**అనూప్ కుమార్ సత్పతి,** అధ్యాపకులు, **కలైయరసన్.ఎ,** అధ్యాపకులు, వి.వి.గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్, నొయిడా.
e-mail : anoop.kumarsatpathy@gmail.com

విధంగా ఈ వ్యవస్థను కొలవడంతో దేశానికీ దేశానికీ మధ్య వ్యత్యాసాలు వ్యక్తమవుతూ వచ్చాయి. అయితే ఇటీవల కాలంలో ఈ వ్యవస్థ పరిమాణం విపరీతంగా పెరిగి పోవడం, అందుబాటులో ఉన్న నిర్వచనం లోపభూయిష్టంగా ఉండడం వలన, ఇందుకు సంబందించిన సమాచార, గణాంక సేకరణ విధానాలను సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందన్న విషయాన్ని గుర్తించారు. ఈ పరిణామాలు ఒక్క దేశ స్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఇందుకు సంబంధించిన విధి విధానాలను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని నొక్కి చెబుతున్నాయి. (సత్పతి ,2004)

అంతర్జాతీయ స్థాయిలో అవ్యవస్థీకృత ఆర్థిక వ్యస్థను నిర్వచించే తొలి ప్రయత్నం 1993లో జరిగిన 15వ అంతర్జాతీయ కార్మిక గణాధికారుల సదస్సు ( ఐసీఎలెస్), ఐక్య రాజ్య సమితి కార్మిక సంస్థ 1993లో జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో అవ్యవస్థీకృత ఆర్థిక వ్యస్థను నిర్వచించే తొలి ప్రయత్నం 1993 లో ఐక్య రాజ్య సమితి కార్మిక సంస్థ అధ్వర్యంలో జరిగిన 15వ అంతర్జాతీయ కార్మిక గణాధికారుల సదస్సు ( ఐసీఎలెస్) లో జరిగింది. అయితే, ఐసీఎల్ఎస్ ఉత్పతి సంస్థ స్వరూప, స్వభావాల ఆధారంగా అవ్యవస్థీకృత ఆర్థిక రంగాన్ని నిర్వచించింది. ఉత్పాదక సంస్థల సమూహంగా, అది కూడా ప్రాథమికంగా కుటుంబ ఉపాధి, ఆదాయం ప్రాతిపదికన సాగించే కుటుంబ పరిశ్రమలు, ఔత్సాహిక వ్యాపారాల సమూహంగా నిర్వచించింది. అయితే, 15 వ ఐసీఎల్ఎస్ నిర్వచనం ఉపాధి పొందేవారి (శ్రామికుల) స్వరూప, స్వభావాలను పరిగణనలోకి తీసుకోక పోవడం వలన ఈ నిర్వచనం సంకుచితంగా ఉందనే అభిప్రాయం ఏర్పడింది. అంటే, ఈ నిర్వచనం ఉత్పత్తి సంబంధాలనే గాని, ఉపాధికి సంబందించిన ఇతర కోణాలను పరిగణనలోకి తీసుకోలేదు. అయితే అంత మాత్రం చేత ఈ నిర్వచనానికి ఎలాంటి ప్రాధాన్యత లేదని కాదు. ప్రపంచీకరణ నేపథ్యంగా వివిధ దేశాల మధ్య ఏర్పడిన స్పర్ధలు, పోటీ తత్వం, సమాచార, సాంకేతిక విప్లవాల కారణంగా అవ్యవస్థీకరణ, వ్యవస్థీకరణల మధ్య గణనీయంగా పెరిగిన వివిధ ప్రామాణికాలను పరిగణలోకి తీసుకోవడం లో 15 వ ఐసీఎల్ఎస్ నిర్వచనం విఫలమైంది. ఈ నేపథ్యంలో 2003 లో జరిగిన 17 వ ఐసీఎల్ఎస్, “అవ్యస్థీకృత ఆర్థిక వ్యవస్థ” అనే పదాన్ని రూపొందించింది. ఇది అవ్యవస్థీకృత రంగం అనే పదం కంటే కొంత విస్తృత అర్థాన్ని ఇచ్చేదిగా ఉంది. కేవలం ఉత్పత్తి సంబంధాలను మాత్రమే కాకుండామ కార్మిక, శ్రామిక సంబంధాలను కూడా ఈ పద నిర్వచనంలో పొందు పరచడం జరిగింది (ఐ ఎల్ ఓ 2003). దీని ప్రకారం అవ్యస్థీకృత రంగంలోని అవ్యవస్థీకృత ఉపాధితో పాటుగా వ్యవస్థీకృత రంగంలోని అవ్యవస్థీకృత ఉద్యోగాలను, కుటుంబ పరిశ్రమల రంగంలోని ఉద్యోగాలను కూడా ఈ నిర్వచన పరిధిలోకి తీసుకు రావడం జరిగింది. ఆ విధంగా ఇప్పుడు ఈ నిర్వచనం పట్ల ఒక విధమైన ఏకాభిప్రాయం కుదిరింది.

ఇక మనదేశ విషయానికి వస్తే, ఈ అంతర్జాతీయ నిర్వచనానికి అనుగుణంగా, 1999/2000 సంవత్సరంలో, జాతీయ ప్రతిచయనసంస్థ (నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ ఎస్ ఎస్ ఓ) తొలిసారిగా అవ్యవస్థీకృత కార్మికుల సంఖ్యను నిర్ధారించేందుకు కార్మిక గణాంకాల సేకరణ ప్రక్రియలో కొన్ని అన్వేషణాత్మక ప్రశ్నలను పొందు పరిచింది. తదనంతరం, అవ్యవస్థీకృత రంగంలోని వ్యాపార సంస్థల కమిషన్ (ఎన్.సీ.ఈ.యు.ఎస్) అవ్యవస్థీకృత రంగం, అవ్యవస్థీకృత ఉపాధి రెంటినీ వేరు వేరుగా నిర్వచించింది (ఎన్.సీ.ఈ.యు.ఎస్ 2007). దీనిప్రకారం పది మంది కంటే తక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్న వ్యక్తులు లేదా కుటుంబాలు యాజమాన్య లేదా భాగస్వామ్య సంస్థగా చేస్తున్న ఉత్పత్తి లేదా సేవ వంటి ఆర్థిక కార్యకలాపాలను సాగిస్తూ అధికారిక గుర్తింపు పొందని ప్రైవేటు సంస్థలు అవ్యవస్థీకృత రంగం పరిధిలోకి వస్తాయి. ఇలాంటి సంస్థలలో పనిచేసే శ్రామికులను అవ్యవస్థీకృత ఉద్యోగులు లేదా కార్మికులుగా ఎన్.సీ.ఈ.యు.ఎస్ నిర్వచించింది. అయితే, ఈ సంస్థలలో పనిచేస్తున్న వారిలో ఎవరైనా రెగ్యులర్ ఉద్యోగులు ఉండి, వారు యాజమాన్యం సమకూర్చే సామజిక భద్రతా సదుపాయాలు పొందుచున్నచో వారు ఈ నిర్వచన పరిధిలో అవ్యవస్థీకృత శ్రామికులు కాదు. అలాగే, వ్యవస్థీకృత రంగంలో పనిచేస్తూ కూడా సామజిక భద్రతా ప్రయోజనాలు పొందని వారు అవ్యవస్థీకృత శ్రామికుల పరిధిలోకి వస్తారని ఈ నిర్వచనం స్పష్టం చేసింది. ఈ వ్యాసంలో, అవ్యవస్థీకృత రంగం, ఆర్థిక వ్యవస్థలలో పనిచేస్తున్న ఉద్యోగ, శ్రామికుల గణాంకాల అంచనాల సేకరణలో ఎన్.సీ.ఈ.యు.ఎస్ నిర్వచనాన్ని ఎన్.ఎస్.ఎస్.ఓ యూనిట్ స్థాయి శ్రామిక శక్తితో అనుసంధానం చేయడం జరిగింది.

మనం ఇంతకూ ముందు ద్వితీయ విభాగంలో చర్చించిన విధంగా అవ్యవస్థీకృత రంగంలో కనిపించే ఉపాధి కేవలం ఆర్థిక వ్యవస్థలో గల అవ్యవస్థీకృత ఉపాధిలో ఒక భాగం మాత్రమే. ఎందుకంటే, వ్యవస్థీకృత రంగంలోని అవ్యవస్థీకృత ఉపాధిని ఇది పరిగణనలోకి తీసుకోలేదు. అందుకే, ఇక్కడ మనం అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోని ఉపాధి పరిమాణ, పోకడలను పరిశీలిద్దాం. అంటే.. వ్యవస్థీకృత లేదా అవ్యవస్థీకృత రంగాల్లోని అవ్యవస్థీకృత ఉపాధిని ఎన్.ఎస్.ఎస్.ఓ శ్రామిక శక్తి సూచిక కు ఎన్.సీ.ఈ.యు.ఎస్. నిర్వచనం ఆధారంగా పరిశీలించే ప్రయత్నం చేద్దాం. 2011-12 కాలంలో అవ్యవస్థీకృత ఆర్థిక రంగంలో 438.8 మిలియన్ల మంది ఉపాధి పొందారు. ఇది అవ్యవస్థీకృత రంగంలో ఉపాధి పొందిన వారి సంఖ్య కంటే చాలా చాలా (66 మిలియన్లు) ఎక్కువ. దీని బట్టి చూస్తే 2011-12 సంవత్సరంలో 66 మిలియన్ల మంది వ్యవస్థీకృత రంగంలో అవ్యవస్థీకృత ఉపాధిని పొందారని అర్థమవుతుంది. 2004-05 నుండి 2011-12 మధ్యకాలంలో అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలో అవ్యవస్థీకృత ఉపాధి వాటాలో పెద్దగా తేడా లేదు. కానీ, సంఖ్య పరంగా చూస్తే

అలాంటి ఉపాధి ఎనిమిది శాతం మేర పెరిగింది. ఇక్కడ మరో ఆసక్తి కరమైన విషయం ఉంది. అదేమంటే, ఇదేకాలానికి అవ్యవస్థీకృత రంగంలో ఉపాధి పెరిగినా, మొత్తం ఉపాధిలో వ్యవస్థీకృత ఉపాధి వాటా యథాతథంగా ఉంది. 2004-05 లో వ్యవస్థీకృత ఉపాధి వాటా మొత్తం ఉపాధిలో కేవలం 6 శాతం మాత్రమే. ఇది 2011-122 నాటికీ స్వల్పంగా పెరిగి 7 శాతానికి చేరింది. మరో మాటలో చెప్పాలంటే వ్యవస్థీకృత రంగంలో పెరిగిన ఉద్యోగాలను వెన్నంటి అవ్యస్థీకృత ఉద్యోగాలు వచ్చాయి.

**నాణ్యతా లేమి-అల్పాదాయలు**

మన దేశంలో అల్ప నాణ్యతా ప్రమాణాలు గల ఉపాధి, అల్పాదాయాలు అనేవి, అవ్యవస్థీకృత రంగం ప్రధాన లక్షణాలు. ఆయవస్థీకృత రంగంలో పనిచేసే కార్మికులు నిరుద్యోగులు కాక పోయినా శ్రామిక మార్కెట్ క్షేత్రంలో వారు భాగస్వాములుగానే ఉంటారు. దీన్ని బట్టి చూస్తే, అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే వారు చేసే పని నాణ్యత లేదనే విషయం స్పష్టమవుతోంది. అలాగే, గత్యంతరం లేని పరిస్థితిలో తక్కువ జీతాలకు వారు పనిచేస్తున్నారన్న విషయం కూడా తేట తెల్లంగా తెలిసిపోతోంది. అందుకే వారు ఉద్యోగం లేదా ఉపాధి ఉన్నప్పటికీ ఉపాధి మార్కెట్లో నిలుస్తున్నారు. ఇక్కడ ఉపాధి స్థాయిని కొంచెం లోతుగా విశ్లేషించుకుంటే, మన దేశంలో అవ్యవస్థీకృత రంగం ప్రధానంగా స్వయం ఉపాధి రంగం అనే చెప్ప వచ్చును. అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న వారిలో 63 శాతం మంది స్వయం ఉపాధి రంగంలోనే ఉన్నారు. అయితే వీరిలో అత్యధిక సంఖ్యాకులు వీధి వ్యాపారులు, రిక్షా కార్మికులు, చిత్తు కాగితాలు ఏరుకునే వారు లేదా ఇసుక లాంటి పనులు చేసే 'పూట' ఖాతా దార్లే, అలాగే ప్రధానంగా మహిళలు వేర్వేరు రీతులలో చేసే ఆర్థిక కార్యకలాపాలు ఈ కోవలోకే వస్తాయి. ఇలా అల్ప ప్రమాణాలు గల అల్పాదాయ, ప్రమాదకర పనులు చేసే వారు పేదరికం బారిన పడి జీవిస్తున్నారు.

2011 -12 సంవత్సరంలో మొత్తం శ్రామిక శక్తిలో వేతనం పొందుతున్న (దినసరి, శాశ్వత) వారు 37 శాతం మంది మాత్రమే ఉన్నారు. స్వయం ఉపాధి పొందినవారు కూడా సజాతీ వర్గానికి చెందిన వారు కాదు. వేతన జీవుల్లో దినసరి ఉద్యోగులు వేరు. వీరికి,శాశ్వత ఉద్యోగులకు ఉండే ఉద్యోగ భద్రతా, వేతన భద్రతా, సామజిక భద్రతా లాంటివి ఏవీ ఉండవు. మరో వంక శాశ్వత ఉద్యోగులతో పోలిస్తే చాలా క్లిష్ట పరిస్థితులలో పనిచేయవలసి ఉంటుంది. వీరు అవ్యవస్థీకృత రంగ ఉద్యోగ కార్మికులలో 30 శాతం వరకు ఉంటారు. ఈ దినసరి వేతన జీవులు (క్యాజువల్ వర్కర్స్) అవ్యవస్థీకృత మార్కెట్‌లో ఒప్పంద, తాత్కాలిక, పార్ట్ టైం లేదా దినసరి వేతన జీవులుగా నిలుస్తారు. అవ్యవస్థీకృత రంగంలో పనిచేసే వారిలో వీరి పరిస్థితి మరింత దయనీయం. ఉద్యోగ భద్రత ఉండదు. విద్యా, నైపుణ్య శిక్షణ సదుపాయాలు అంతగా ఉండవు. అలాగే, జీత - భత్యాల కోసం బేరమాడే స్తోమత అసలే ఉండదు. ఇలా, క్యాజువల్ వర్కర్స్ గా పనిచేసే వారు జీతం లేకుండా ఇంటి పని చేసే వారిలా ప్రమాదకర దుర్భరస్థితిలో ఉంటుంది. .

అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలో తక్కువ జీతాలకు పనిచేసే వారి పరిస్థితిని గమనిస్తే, ఎన్.సీ.ఈ.యు.ఎస్. అంచనా ప్రకారం ఈ రంగంలో పనిచేసే వారిలో 79 శాతం మంది పేద,బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారు. (ఎన్.సీ.ఈ.యు.ఎస్. 2007).

**విద్యా - నైపుణ్య లేమి**

మన దేశంలో సాధారణంగా శ్రామిక మార్కెట్ క్షేత్రంలో మరీ ముఖ్యంగా అవ్యవస్థీకృత రంగ ఉపాధి మార్కెట్‌లో ఉన్న ప్రధాన వ్యవస్థాగత బలహీనతలలో విద్య, నైపుణ్య స్థాయిలు చాలా తక్కువగా ఉండడం ఒకటి. ఎన్.ఎస్.ఎస్.ఓ. 2011-12 లెక్కల ప్రకారం పనిచేసే వయో పరిమితిలో ఉన్నవారిలో 35 శాతం మంది అయితే నిరక్షరాస్యులు లేదా ప్రాథమిక స్థాయి దాటని అక్షరాస్యులు. అలాగే 97 శాతం మందికి ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేదు మరో 88 శాతం మందికి వృత్తి విద్య లేదా నైపుణ్య అభివృద్ధిలో కనీస పరిజ్ఞానం లేదు నిరక్షరాస్యుల్లో ప్రతి పది మందిలో తొమ్మిది మంది పేద, బలహీన వర్గాలకు చెందిన వారు, వీరంతా ప్రధానంగా అవ్యవస్థీకృత, అసంఘటిత కార్మికులు(ఎన్.సీ.ఈ.యు.ఎస్. 2007).

2011-12 సంవత్సరంలో ఇంచు మించుగా 86 శాతం మంది అవ్యవస్థీకృత కార్మికులు ఆరు అంతకంటే తక్కువ మంది ఉద్యోగులుగల చిన్న చిన్న సంస్థలలో పనిచేస్తున్నారు. మిగిలిన 14 శాతం మంది ఆరు కంటే ఎక్కువ పది కంటే తక్కువ మంది ఉద్యోగులు గల సంస్థలలో పనిచేస్తున్నారు. 2004 -05తో పోలిస్తే ఇందుకు సంబంధించి పెద్దగా మార్పేమీ రాలేదు. ఇందుకు విరుద్ధంగా వ్యవస్థీకృత రంగంలో 59 శాతం మంది కార్మికులు, లేదా ఉద్యోగులు 20 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులుగల సంస్థలలో పనిచేస్తున్నారు. మరో 26 శాతం మంది. 10 లేదా అంతకంటే ఎక్కువ 20 కంటే తక్కువ మంది ఉద్యోగులుగల సంస్థలలో పనిచేస్తున్నారు. చివరగా మొత్తంగా చూస్తే, సుమారు 61 శాతం మంది కార్మికులు ఆరు అంతకంటే తక్కువ మంది సిబ్బంది గల సంస్థలలో పనిచేస్తున్నారు. కేవలం 19 శాతం మంది మాత్రమే 20 లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది గల సంస్థలలో పనిచేస్తున్నారు. 2004-05 నుంచి 2011 - 12 గల మధ్య కాలంలో సూక్ష్మ, చిన్న సంస్థలు మధ్య తరగతి సంస్థలుగా అక్కడి నుంచి భారీ స్థాయికి రూపాంతరం చెందే ప్రక్రియ నత్త నడకన సాగింది. అంతే కాదు ఈ క్రమంలో మధ్య తరగతి సంస్థలు అదృశ్యమై పోయాయి. ■

# మీకు తెలుసా ?

## ఈ ఇన్సూరెన్స్ అకౌంట్




eIA అంటే ఎలక్ట్రానిక్ ఇన్సూరెన్స్ అకౌంట్. బీమాదారుల పట్టాలను భద్రపరచడానికి ఇది ఒక వినూత్నమైన పద్ధతి. ఈ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న వ్యక్తులకు, తమ బీమా చేసినంతమేర తమ ఆర్థిక ఆస్తులను ఏమాత్రం కోల్పోనవసరం లేదు. రిజిస్టర్ చేసుకున్న వ్యక్తులకు ఒక నెంబర్ కేటాయిస్తారు. IRDA- బీమా నియంత్రణ మండలి ఆమోదం పొందిన అన్ని కంపెనీల పాలసీలను దీనిలో నమోదు చేసుకోవచ్చు. ముందుగా నిర్ణీత దరఖాస్తులో తమ చిరునామా రుజువు, వ్యక్తిగత గుర్తింపు, పాన్ కార్డ్ కాపీ ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో నమోదు చేసుకోవాలి. ఇలాంటి ఎలక్ట్రానిక్ ఖాతాలను నిర్వహించడానికి IRDA, NSDL డాటా మేనేజ్‌మెంట్ లిమిటెడ్, సెంట్రల్ ఇన్సూరెన్స్ రిపసిటరి లిమిటెడ్, SHCIL ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కార్వి ఇన్సూరెన్స్ రెపసిటరీ లిమిటెడ్, మరియు CAMS రిపాసిటరి సర్వీసెస్ లిమిటెడ్ అనే ఐదు సంస్థలకు అనుమతిని ఇచ్చింది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న ఏడు రోజులలో ఖాతాను ప్రారంభిస్తారు.

ఖాతా ప్రారంభించిన తర్వాత ఈ ఖాతాను ఎలా నిర్వహించలో తెలిపే వివరాలను ఒక “కిట్”రూపంలో అందిస్తారు. పాలసీ బాండ్లు పోకుండా వీటిని ఎలెక్ట్రానిక్ రూపంలో జాగ్రత్త చేస్తారు. అంటే, పాలసీ పై రుణం తీసుకోవాలన్నా, పాలసీ పరిణితి మొత్తం పొందాలన్నా ఇక పై తంటాలుపడి పాలసీ డాక్యుమెంట్లను దశాబ్దాలపాటు జాగ్రత్త చేసుకునే అవసరం లేదు. ఏప్రాంతం నుండి అయినా ఖాతాలను నిర్వహించుకోవచ్చు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు సంవత్సరానికి ఒక సారి తాము జీవించే ఉన్నామని ఒక సర్టిఫికెట్ ఇచ్చి బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్నారు. అయితే ఈ విధానాన్ని మరింత సరళతరం చేస్తూ జీవన ధ్రువీకరణ పత్రాన్ని స్వయంగా వెళ్ళి బ్యాంకులో ఇచ్చే అవసరం లేకుండా, డిజిటల్ చేశారు. దీనిప్రకారం, వృద్ధులకు శ్రమ తగ్గిస్తూ, పెన్షన్ అందించే కేంద్రాలను ప్రస్తుతమున్న 40వేల నుండి ఒక లక్షకు పెంచారు. అంటే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు కూడా పెన్షన్ అందించవచ్చు. మరింత వివరంగా చెప్పాలంటే, వృద్ధులు ఇంటివద్దనుండే పెన్షన్ పొందవచ్చు. ఈ కరస్పాండెంట్ల ద్వారాను, మొబైల్ బ్యాంకింగ్ ద్వారానుకూడా పెన్షన్ పొందవచ్చు. ప్రస్తుతం దేశంలో ఒక కోటి కి పైగా పెన్షన్ పొందుతున్న కుటుంబాలు ఉన్నాయి. అందులో 50 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు, మిగిలిన వారు రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల వారు. అదనంగా రక్షణ శాఖ పెన్షనర్లు 25 వేలకు పైగా ఉన్నారు.

ఈ సర్టిఫికెట్ల జారీకి దేశంలోని వివిధ ప్రాంతాల లో బ్యాంకులకు, సంబంధిత ప్రభుత్వ కార్యాలయానికి అనుబంధంగా జీవన్ ప్రమాణ్ కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. అంటే కాదు, వ్యక్తులు నేరుగా అంతర్జాలంనుండి లేదా మొబైల్ నుండి కూడా పొందవచ్చు. సహాయానికి JPL<Pincode> అని 7738299899 కు SMS చేస్తే తమPincodeకు దగ్గరలోని కేంద్రాలు తెలుస్తాయి. లేదా 011-49754975 నెంబర్ కు ఫోన్ చేయవచ్చు, అంతర్జాలంలో helpdesk@csclive.in అనే సైట్ నుండి పొందవచ్చు.

*యోజన సంపాదకవర్గం*

Publishing date 6th December 2014, posted on 7-8 December, 2014
Yojana (Telugu) December, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14


# ప్రతి శిల ఒక చరిత్రకు చిహ్నం
# ప్రతి ప్రాంతం మన సంస్కృతికి సాక్ష్యం

## మన తెలంగాణం పర్యాటక రంగానికి మణిహారం

Telangana Tourism
It's all in it
తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ





శతాబ్దాల చరిత్రకు, విభిన్న కళలకు, 'గంగ-జమున తెహజీవ్'కు నిలువెత్తు సాక్ష్యం తెలంగాణ రాష్ట్రం. ఎన్నో చారిత్రక కోటలతో ఉట్టిపడే రాజసం, అనేక దేవాలయాలతో పారే భక్తిరసం, హస్తకళలు, నాట్యరూపాలు, బోనాలు, బతుకమ్మ లాంటి సాంప్రదాయ పండగలు... ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణలోని ప్రతి ప్రాంతం మీకో చక్కని కథ చెబుతుంది. మీకు మధురానుభూతులు మిగుల్చుతుంది. రండి, తెలంగాణ మీకు ఆహ్వానం పలుకుతుంది... సందర్శించండి, ఆస్వాదించండి.




తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నమోదు పత్రాన్ని అందచేస్తున్న ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కె.చంద్రశేఖర రావు గారు




### తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలు

▸ గోల్కొండ ▸ చార్మినార్ ▸ చౌమహల్లా & ఫలక్‌నుమా ప్యాలెస్‌లు ▸ నెహ్రూ జూలాజికల్ పార్క్ ▸ కుతుబ్ షాహీ సమాధులు ▸ సాలార్‌జంగ్ మ్యూజియం ▸ రామోజీ ఫిల్మ్‌సిటి ▸ వరంగల్ కోట ▸ రామప్ప దేవాలయం ▸ వేయి స్థంభాల గుడి ▸ మేడారం ▸ అనంతగిరి కొండలు ▸ చిలుకూరు బాలాజి దేవాలయం ▸ కీసరగుట్ట ▸ బాసర ▸ కుంతల జలపాతాలు ▸ ఎలగందల కోట ▸ కాళేశ్వర దేవాలయం ▸ కొండగట్టు ▸ మానేరు డ్యాం ▸ వేములవాడ ▸ భద్రాచలం ▸ కిన్నెరసాని ▸ పర్ణశాల ▸ ఆలంపూర్ దేవాలయాలు ▸ గద్వాల్ ▸ జూరాల జలాశయం ▸ మల్లెల తీర్థం ▸ పిల్లల మర్రి ▸ ఏడుపాయల ▸ మెదక్ చర్చి ▸ వర్గల్ దేవాలయం ▸ భువనగిరి ఖిల్లా ▸ యాదగిరిగుట్ట ▸ కొలన్‌పాక ▸ నాగార్జునసాగర్ ▸ పోచంపల్లి ఇంకా ఎన్నో..



తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థచే నూతనంగా ప్రారంభించబడిన ప్యాకేజ్ టూర్లు

హైదరాబాద్ బై నైట్ హెరిటేజ్ టూర్,
నిజాం ప్యాలెసెస్ టూర్, వరంగల్ హెరిటేజ్ టూర్



ఇతర వివరాలకు సందర్శించండి: www.telanganatourism.gov.in | టోల్-ఫ్రీ నెంబరు : 1800-42-545454


Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288